**8.** Boundaries for 0.05 cents in S.No.110.3/1 of Dosari Ramunaidu Valasa Village. **East :** Dry land of Marapu Appalanaidu, **West :** Dry land of Marapu Kurmi Naidu, **South:** Dry land of D. Rajanaidu, **North:** Dry land of D. Lakshmayya.
**9.** Boundaries for 0.40 cents in S.No.90 of Dosari Ramunaidu Valasa Village. **East:** Dry land of M. Para Naidu Bandagattu, **West :** Dry land of Marapu Appala Naidu, **South:** Dry land of Marapu Paranaidu, **North:** Dry land of Marapu Kurmi Naidu.
**10.** Boundaries for 0.20 cents in S.No.90 of Dosari Ramunaidu Valasa Village. **East :** Dry land of Marapu Kurmi Naidu, **West :** Dry land of Marapu Appala Naidu, **South:** Dry land of Marapu Narayanamma, **North:** Dry land of Marapu Appalanaidu.
**11.** Boundaries for 0.30 cents in S.No.90 of Dosari Ramunaidu Valasa Village. **East :** Dry land of M. Appalanaidu, **West :** Dry land of Marapu Pydi Naidu, **South:** Dry land of Marapu Kurmi Naidu, **North:** Dry land of Marapu Appalanaidu.
**12.** Boundaries for 0.30 cents in S.No.83 of Dosari Ramunaidu Valasa Village. **East :** Dry land of Marapu Kurmi Naidu, **West :** Dry land of Marapu Kurmi Naidu, **South:** Dry land of G. Sanyasi Naidu, **North:** Dry land of D. Ragayya.
**13.** Boundaries for 1.60 cents in S.No.83 of Dosari Ramunaidu Valasa Village. **East :** Dry land of Datti Ramu Naidu, **West :** Rahadari, **South:** Tank Bund, **North:** Dry land of Marapu Pydinaidu.
**14.** Boundaries for 0.30 cents in S.No.83 of Dosari Ramunaidu Valasa Village. **East :** Dry land of G. Sanyasi Naidu, **West :** Dry land of Marapu Ramakrishna, **South:** Dry land of G. Sanyasi Naidu, **North:** Dry land of G. Ramamurthy.
**15.** Boundaries for 0.20 cents in S.No.61 of Dosari Ramunaidu Valasa Village. **East :** Dry land of Megada Satyam etc, **West :** Dry land of Megada Satyam etc, **South:** Dry land of Megada Satyam etc, **North:** Dry land of Megada Satyam etc.
**16.** Boundaries for 0.70 cents in S.No.6/4 situated at Nemalam Village, Rajam Mandal. **East :** Dry land of M. Kurmi Naidu, **West :** Dry land of Guruja Guruvulu, **South:** Dry land of Guruja Guruvulu, **North:** Dry land of Guruja Peda Ramulu.
**17.** Boundaries for 0.60 cents in S.No.6/4 situated at Nemalam Village, Rajam Mandal. **East :** Dry land of Marapu Kurmi Naidu, **West :** Dry land of Guruja Peda Ramulu, **South:** Dry land of Guruja Peda Ramulu, **North:** Dry land of Marapu Kurmi Naidu.
**18.** Boundaries for 0.20 cents in S.No.6/4 situated at Nemalam Village, Rajam Mandal. **East :** Boundary of Raminaiduvalasa, **West :** Dry land of Guruja Peda Ramulu, **South:** Dry land of Guruja Peda Ramulu, **North:** Dry land of Marapu Kurmi Naidu.
**19.** Boundaries for 0.20 cents in S.No.6/4 situated at Nemalam Village, Rajam Mandal. **East :** Dry land of Marapu Para Naidu, **West :** Gedda, **South:** Dry land of Guruja China Ramulu, **North:** Dry land of Marapu Pydi Naidu.
**20.** Boundaries for 0.20 cents in S.No.6/4 situated at Nemalam Village, Rajam Mandal. **East :** Dry land of Marapu Kurmi Naidu, **West :** Dry land of Dodla Pydithalli, **South:** Dry land of Guruja Peda Ramulu, **North:** Dry land of Marapu Para Naidu.
The sale deed also covers a house situated at Ramanaiduvalasa Village, measuring four yards on East and West and 35 yards on North and South, **Bounded by: East :** G. Sadhu Appanna's Tiled House, **West :** Tatched House of A. Velisetty, **South :** Rasta, **North:** Rasta.

**SCHEDULE-G: Property covered under document No.2177/1997 mortgaged by the 10th defendant M. Sankara Rao: 1.** Boundaries for an extent of Ac.1.00 out of Ac.2.00 in S.No. 46 Dosari Ramunaiduvalasa, Rajam, Srikakulam District. **East :** Wet land of M. Param Naidu etc., **West:** Wet land of Smt. B. Paramma, **South:** Wet land of G. Chandri Naidu, **North:** Poonu Cheruvu (Tank).
**2.** Boundaries for an extent of Ac.1.00 out of Ac.2.00 in S.No. 88(P) Dosari Ramunaiduvalasa, Rajam, Srikakulam District. **East :** Wet land of M. Koormi Naidu, **West :** Wet land of Smt. B. Paramma, **South:** Wet land of M. Param Naidu, **North:** Kotta Cheruvu.
**3.** Boundaries for an extent of Ac.1.25 out of Ac.2.50 in S.No. 90(P) Dosari Ramunaiduvalasa, Rajam, Srikakulam District. **East :** Dry land of M. Koormi Naidu etc, **West :** Dry land of Smt. B. Paramma, **South:** Dry land of M. Krishna etc, **North:** Dry land of M. Koormi Naidu.
**4.** Boundaries for an extent of Ac.1.75 out of Ac.3.50 in S.No. 91 Dosari Ramunaiduvalasa, Rajam, Srikakulam District. **East :** Ramunaiduvalasa Grama Village, **West :** Dry land of Smt. B. Paramma, **South:** Cart Track, **North:** Ravimanugadabavalasa Village Boundary.
**5.** Boundaries for an extent of Ac.1.00 out of Ac.2.00 in S.No. 82 (P) Dosari Ramunaiduvalasa, Rajam, Srikakulam District. **East :** Dry land of D. Ramu Naidu etc, **West :** Dry land of M. Koormi Naidu, **South:** Cart Track, **North:** Dry land of M. Koormi Naidu.
**6.** Boundaries for an extent of Ac.1.25 out of Ac.2.50 in S.No. 56 Dosari Ramunaiduvalasa, Rajam, Srikakulam District. **East :** Wet land of G. Appayya, **West :** Wet land of M. Simhachalam, **South:** Wet land of G. Appalaswamy, **North:** Wet land of M. Appala Swamy and Wet land of S. Phakeer.
**7.** Boundaries for an extent of Ac.0.75 out of Ac.1.50 in S.No. 101(P) Dosari Ramunaiduvalasa, Rajam, Srikakulam District. **East :** Dry land of M. Appala Swamy etc, **West :** Dry land of M. Simhachalam etc, **South:** Dry land of D. Appala Naidu, **North:** Dry land of D. Ramu Naidu etc.,
**8.** Boundaries for an extent of Ac.1.00 out of Ac.2.00 in S.No. 83(P) Dosari Ramunaiduvalasa, Rajam, Srikakulam District. **East :** Dry land of G. Thaviti Naidu etc, **West :** Dry land of M. Simhachalam etc, **South:** Dry land of G. Appanna etc, **North:** Dry land of M. Koormi Naidu etc.,
**9.** Boundaries for an extent of Ac.1.00 out of Ac.2.00 in S.No. 89(2) Dosari Ramunaiduvalasa, Rajam, Srikakulam District. **East :** Kotha Cheruvu (Tank), **West :** Dry land of M. Simhachalam etc, **South:** Dry land of M. Koormi Naidu etc, **North:** Dry land of G. Appala Naidu etc.,

**SCHEDULE-H: Property covered under document No.979/1962, SRO, Rajam Voppangi Village, Srikakulam District mortgaged by CD-12 D. Dalinaidu and CD-13 B. Rammurthy Naidu: 1.** Boundaries for an extent of Ac.0.25 cents out of Ac.1.77 cents towards southern side in S.No. 114, Voppangi. **East :** Wet land of Ch. Dali Naidu, **West :** Wet land of Ch. Ramanna, **South:** Wet land of Allu Appalanaidu, **North:** Wet land of China Appanna.
**2.** Boundaries for an extent of Ac.0.05 cents out of Ac.1.77 cents in S.No. 114, Voppangi Village, Rajam Mandal. **East :** Wet land of Nalla Sangaiah, **West:** Not mentioned, **South:** Wet land of Ch. China Appanna, **North:** Wet land of Vendors.
**3.** Boundaries for an extent of Ac.0.20 cents out of Ac.0.41 cents in S.No.315, Voppangi Village, Rajam Mandal. **East :** Wet land of Kanumuru Naidu, **West:** Wet land of Saketha Krishna, **South:** Wet land of Kanumuru Naidu, **North:** Wet land of Chenchu Naidu.
**4.** Boundaries for an extent of Ac.0.30 cents in S.No.245/1, Voppangi Village, Rajam Mandal. **East :** Wet land of Gulllu Satyam, **West :** Wet land of B. Appanna, **South:** Wet land of Chenchu Ramu Naidu, **North:** Wet land of Chenchu Dali Naidu.
**5.** Boundaries for an extent of Ac.0.05 cents out of 10 cents in S.No.194/10, Voppangi Village, Rajam Mandal. **East :** Wet land of S. Gurayya, **West :** Wet land of Gadi Ramulu, **South:** Wet land of Chenchu Ramana, **North:** Batte.
**6.** Boundaries for an extent of Ac.0.05 cents out of 0.59 cents in S.No.130, Voppangi Village, Rajam Mandal. **East :** Wet land of Chenchu Naidu, **West:** Wet land of Chenchu Mandapunaidu, **South:** Wet land of Allu Appalanaidu, **North:** Wet land of Ch. Marapu Naidu.
**7.** Boundaries for an extent of Ac.0.25 cents in S.No.129, Voppangi Village, Rajam Mandal. **East :** Dry land of G. China Appala Naidu, **West :** Rasta Gorja, **South:** Puntha, **North:** Wet land of Ch. Appala Naidu.
**8.** Boundaries for an extent of Ac.0.50 cents out of 16.99 cents in S.No.120, Voppangi Village, Rajam Mandal. **East :** Rachamathram, **West :** Dry land of Allu Tatayya, **South:** Wet land of Ch. Appalanaidu, **North:** Wet land of G. Narayanappadu.
**9.** Boundaries for an extent of Ac.0.20 cents out of 2.52 cents in S.No.124, Voppangi Village, Rajam Mandal. **East :** Dry land of Gulla Satyam, **West :** Banjar land of Chentu Appalanaidu, **South:** Gedda, **North:** Dry land of Ch. Tavit Naidu.
**10.** Boundaries for an extent of Ac.0.10 cents out of 2.78 cents in S.No.168, Voppangi Village, Rajam Mandal. **East :** Dry land of Gulla Satyam, **West :** Dry land, **South:** Dry land of Gulla Purandaranaidu, **North:** Nort Mentioned.
A House site situated at Voppangi Village, Chentulurivari Street, Southern side having the **Measurements: East to West :** 5 muralu (or) 7.1/2 feet, **North to South:** 60 Muralu (or) 90 feet having the following **Boundaries: East :** Site of Chenchu Taviti Naidu, **West :** Site of Chenchu Marapu Naidu, **South:** Rasta, **North:** Tiled House of Chenchunaidu.

**SCHEDULE- I: Property covered under document No.1101/1956, SRO, Rajam, Srikakulam District mortgaged by CD-16 Dora Ramanna:**
**1.** Boundaries for an extent of Ac.0.14 cents in S.No.30/2, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Reddy Pedavani Naidu, **West :** Wet land of Kolli Sanyasappa Naidu, **South:** Wet land of Kolli Sanyasappa Naidu, **North:** Wet land of Satyam etc.,
**2.** Boundaries for an extent of Ac.0.13 cents in S.No.30/2, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Chinnamnaidu, **West :** Wet land of Kolli Sanyasappa Naidu, **South:** Wet land of Kolli Sanyasappa Naidu, **North:** Wet land of Reddy Peda Dali Naidu.
**3.** Boundaries for an extent of Ac.0.12 cents in S.No.30/1, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Gullapalli Tammanna and Appanna, **West:** Wet land of Reddy Peda Dali Naidu, **South:** Wet land of Annam Naidu, **North:** Wet lanf of Kolli Saynasappadu.
**4.** Boundaries for an extent of Ac.0.08 cents in S.No.30/1, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Kolli Chinnam Naidu, **West :** Wet land of Kolli Sanyasappa Naidu, **South:** Wet land of Chikati Appalaswamy, **North:** Dry land of Chinnam Naidu.
**5.** Boundaries for an extent of Ac.0.18 cents in S.No.30/7, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Kolli Sanganna, **West :** Wet land of Sitamma, **South:** Wet land of Appalaswamy, **North:** Wet land of Sitamma.
**6.** Boundaries for an extent of Ac.0.19 cents in S.No.30/9, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Lalithamma, **West :** Wet land of Dasari Appadu, **South:** Wet land of K. Sanyasappalanaidu, **North:** Wet land of S. Lalithamma.
**7.** Boundaries for an extent of Ac.0.13 cents in S.No.30/11, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Kolli Sanyasappalanaidu, **West:** Wet land of Reddy Peda Dali Naidu, **South:** Wet land of Ch. Appalanaidu, **North:** Wet land of S. Lalithamba.
**8.** Boundaries for an extent of Ac.0.17 cents in S.No.30/12, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Tank Bund of Jaggu Tank, **West:** Wet land of P. Sanyasamma, **South:** Wet land of S. Lalithamba, **North:** Wet land of Reddy Peda Dali Naidu.
**9.** Boundaries for an extent of Ac.0.17 cents in S.No.30/5 (in the its mentioned as 31.5 but whereas in the pattadar pass book it is mentioned as 30/5), Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of G. Annam Naidu, **West :** Wet land of T. Sangam Naidu, **South:** Wet land of G. Annam Naidu, **North:** Wet land of Reddy Ramu Naidu.
**10.** Boundaries for an extent of Ac.0.24 cents in S.No.32/B-2, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Kolli Chinnam Naidu, **West :** Wet land of Reddy Chinna Babu, **South:** Wet land of S. Peer Saheb, **North:** Wet land of E. Appanna.
**11.** Boundaries for an extent of Ac.0.27 cents in S.No.37/4, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Reddy Dali Naidu, **West :** Wet land of Ch. Narasa Rao, **South:** Wet land of K. Appalaswamy, **North:** Wet land of Reddy Penta Naidu.
**12.** Boundaries for an extent of Ac.0.13 cents in S.No.42/1, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Reddy Peda Dali Naidu, **West:** Wet land of G. Lakshmamma, **South:** Wet land of S. No.14/4, i.e., Item No.13 in Sale Deed, **North:** Wet land of Ch. Gangamma.
**13.** Boundaries for an extent of Ac.0.19 cents in S.No.14/4, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Reddy Peda Dali Naidu, **West :** Wet land of Banthapalli Appadu, **South:** Wet land of Gullipalli Appalanaidu, **North:** Wet land of Item No.12 of the Sale Deed.
**14.** Boundaries for an extent of Ac.0.66 cents in S.No.14/7, Arsabalaga Village, Rajam Mandal. **East :** Dry land of Peer Saheb, **West :** Rasta, **South:** Dry land of S. Gavarayya, **North:** Wet land of G. Jagga Raju and K. Appalaswamy.
**15.** Boundaries for an extent of Ac.0.38 cents in S.No.19/5, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Item No.11 of the Sale Deed, **West :** Wet land of B. Appadu, **South:** Wet land of C. Gangamma, **North:** Wet land of Ch. Narasimham.
**16.** Boundaries for an extent of Ac.0.06 cents in S.No.20/4 (in thesale deed it is mentioned as 20/4 but in the pattadhar pass book it is mentioned as 20/24 extent is same), Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of Reddy Dali Naidu, **West :** Wet land of D. Barika Chinnayya, **South:** Wet land of K. Sangam Naidu, **North:** Wet land of D. Barika Chinnayya.
**17.** Boundaries for an extent of Ac.0.14 cents in S.No.25/5, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of K. Chinnam Naidu, **West :** Wet land of D. Barika Chinnayya, **South:** Wet land of G. Thammannagari Appanna, **North:** Wet land of Reddy Dali Naidu.
**18.** Boundaries for an extent of Ac.0.04 cents in S.No.25/5, Arsabalaga Village, Rajam Mandal. **East :** Wet land of K. Sangam Naidu, **West :** Wet land of G. Appanna, **South:** Wet land of Chinnamnaidu, **North:** Wet land of K. Chinnam Naidu.
**DRY LAND: 1.** Boundaries for 0.74 cents in S.No.60/6, SRO Rajam, Arasabalaga Village. **East :** Dry land of Reddy Dali Naidu, **West :** Dry land of Kolli Venkataswamy, **South:** Rasta, **North:** Dry land of Reddy Dali Naidu.
**2.** Boundaries for 0.24 cents in S.No.61/13, SRO Rajam, Arasabalaga Village. **East :** Dry land of Reddy Dali Naidu, **West :** Rasta, **South:** Dry land of K. Sanyasappalanaidu, **North:** Dry land of K. Chinnam Naidu.
**3.** Boundaries for 0.22 cents in S.No.97/2, SRO Rajam, Arasabalaga Village. **East :** Dry land of G. Chinnam Naidu, **West :** Dry land of Reddy Appalanaidu, **South:** Dry land of K. Sangam Naidu, **North:** Dry land of G. Appanna.
**4.** Boundaries for 0.32 cents in S.No.97/6, SRO Rajam, Arasabalaga Village. **East :** Dosari Vari Tank, **West :** Dry land of Peda Dali Naidu, **South:** Dry land of Reddy Dali Naidu, **North:** Dry land of Kolli Chinnam Naidu.
**5.** Boundaries for 0.29 cents in S.No.97/8, SRO Rajam, Arasabalaga Village. **East :** Dry land of Seerapu Gavarayya, **West :** Dry land of K. Sanyasappalanaidu, **South:** Rasta, **North:** Dry land of Reddy Peda Dali Naidu.
**6.** Boundaries for an extent of Ac.0.36 cents in S.No.105/1, SRO Rajam, Arasabalaga Village. **East :** Dry land of Gullapalli Annam, **West :** Dry land of Kolli Sangam Naidu, **South:** Dry land of Reddy Peda Dali Naidu, **North:** Dry land of Gullapalli Lakshmamma.
**7.** Boundaries for an extent of Ac.0.12 cents in S.No.108/10, SRO Rajam, Arasabalaga Village. **East :** Dry land of Sk. Peer Saheb, **West :** Dry land of Sanyasi Naidu, **South:** Dry land of K. Seethanna, **North:** Dry land of B. Appady.
**8.** Boundaries for an extent of Ac.0.42 cents in S.No.94/11, SRO Rajam, Arasabalaga Village. **East :** Dry land of Seerapu Sreeramulu, **West :** Dry land of Bangaru Narasimham, **South:** Dry land of Sivapu Gurvisetty, **North:** Tank Bund of Choppavari Tank.

**SCHEDULE-J: Property covered under document No.1109/1978, SRO, Rajam, Madugabhatlavalasa Hamlet of Arasabalaga Village, Srikakulam District mortgaged by CD-17 Sri M. Tirupathi Naidu:**
**1.** Boundaries for an extent of Ac.0.50 cents in S.No.5-5. **East :** Rasta Gorja, **West :** Chappavani Cheruvu Gattu, **South:** Land of Gullipalli Annam Naidu, **North:** Chappavani Cheruvu Gattu.

**SCHEDULE-K: Property covered under document No.985/1986, 29/64, 1052/65 & 573/61 of SRO Rajam, Srikakulam District mortgaged by CD-18 Sri Boorada Appalanaidu: 1.** Boundaries for an extent of Ac.0.30 cents in S.No.140/A situated at Vommi Madhura, Narasimhapuram Village, Rajam Mandal. **East :** Channel Constructed by the vendor along the land, **West :** Burrada Appalaswamy, **South:** Tank bund of Gorlevani Tank, **North:** Wet land (Boundary not clear).
**2.** Boundaries for an extent of Ac.0.60 cents in S.No.18/1 situated at Vommi Village, Rajam Mandal. **East :** Dry land of B. Narasimhulu Naidu, **West :** Dry land of V. Appala Naidu, **South:** Rehadri Gorja, **North:** Dry land of Reddy Sangam Naidu.
**3.** Boundaries for an extent of Ac.1.25 cents out of Ac.8.00 in S.No.145 situated at Vommi Village, Rajam Mandal. **East :** Dry land of B. Narsu Naidu, **West :** Gedda, **South:** Dry land of M. Varahalu and B. Narasu Naidu, **North:** Dry land of B. Akku Naidu, Narsunaidu, Vajram Naidu, S. Narsunaidu.
**4.** Boundaries for an extent of Ac.0.60 cents out of Ac.8.00 in S.No.75/1 situated at Vommi Village, Rajam Mandal. **East :** Water Channel, **West :** Dry land of Majji Varahalu (Not Clear), **South:** Dry land of Majji Varahalu, **North:** Dry land of B. Lakshmi Naidu.

**SCHEDULE-L: Property covered under document No.2178/1997 of SRO Rajam, Srikakulam District, Dosari Ramunaiduvalasa Village, mortgaged by CD-20 Sri Bonthu Jagannadha Rao: 1.** Boundaries for an extent of Ac.1.00 cents out of Ac.2.00 cents in S.No.46 Dosari Ramunaiduvalasa Village. **East :** Wet land of M. Simhachalam and Param Naidu etc., **West :** Wet land of Smt. M. Param Naidu, **South:** Wet land of G. Chandri Naidu, **North:** Poonu Cheruvu (Tank).
**2.** Boundaries for an extent of Ac.1.00 cents out of Ac.2.00 cents in S.No.88 (P) Dosari Ramunaiduvalasa Village. **East :** Wet land of M. Simhachalam etc., **West :** Wet land of Smt. M. Param Naidu, **South:** Wet land of Sri M. Parama Naidu, **North:** Kotta Cheruvu.
**3.** Boundaries for an extent of Ac.1.25 cents out of Ac.2.50 cents in S.No.90 (P) Dosari Ramunaiduvalasa Village. **East :** Dry land of M. Koormi Naidu etc, **West :** Dry land of M. Simhachalam, **South:** Dry land of Sri M. Krishna etc, **North:** Dry land of M. Koormi Naidu.
**4.** Boundaries for an extent of Ac.1.75 cents out of Ac.3.50 cents in S.No.91 (P) Dosari Ramunaiduvalasa Village. **East :** Ramunaiduvalasa Grama Cheruvu, **West :** Dry land of M. Simhachalam etc, **South:** Cart Track, **North:** Ravimanugadabavalasa Village Boundary.
**5.** Boundaries for an extent of Ac.1.00 cents out of Ac.2.00 cents in S.No.82 (P) Dosari Ramunaiduvalasa Village. **East :** Dry land of Datti Ramamma & others, **West :** Dry land of M. Simhachalam etc, **South:** Cart Track, **North:** Dry land of Marrapu Kurmamma & others.
**6.** Boundaries for an extent of Ac.1.25 cents out of Ac.2.50 cents in S.No.56 Dosari Ramunaiduvalasa Village. **East :** Dry land of Gottapu Appayya & others, **West :** Dry land of M. Simhachalam etc, **South:** Dry land of Gullipalli Appala Swamy, **North:** Dry land of M. Appala Swamy & others.
**7.** Boundaries for an extent of Ac.0.75 cents out of Ac.1.50 cents in S.No.101 Dosari Ramunaiduvalasa Village. **East :** Dry land of M. Appala Swamy and others, **West :** Dry land of M. Simhachalam etc, **South:** Dry land Datti Appalamma & others, **North:** Dry land of Datti Ramamma & others.
**8.** Boundaries for an extent of Ac.1.00 cents out of Ac.2.00 cents in S.No.83 Dosari Ramunaiduvalasa Village. **East :** Dry land of Gulipalli Taviti Naidu & Others, **West :** Dry land of M. Simhachalam etc, **South:** Dry land of Gulipalli Appanna & others, **North:** Dry land of Marrapu Kurmi Naidu & others.
**9.** Boundaries for an extent of Ac.1.00 cents out of Ac.2.00 cents in S.No.89/2, Dosari Ramunaiduvalasa Village. **East :** Kotta Cheruvu, **West :** Dry land of M. Simhachalam etc, **South:** Dry land of Marrapu Kurmi Naidu & others, **North:** Dry land of Gunta Appala Naidu & others.

**(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 08th January, 2024)**

**(B.N.S.V.S.K. BANGARRAJU), RECOVERY OFFICER- II,**
**Debts Recovery Tribunal , Visakhapatnam**

24-01Pg7exHMNWJQE:Layout 1 1/1/02 7:04 AM Page 1



# అంగన్‌వాడీల సమ్మె విరమణ, విధులకు హాజరు

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** అంగన్‌వాడీ ఉద్యోగులు సమ్మె విరమించారు. మంగళవారం నుంచి వారు విధులకు హాజరవుతున్నారు.ప్రభుత్వం వారికి జూలైలో వేతనాలు పెంచుతామని స్పష్టమైె హామీని ఇచ్చింది.వారికి సంబంధించిన మిగిలిన 10 డిమాండ్లు వెంటనే అమలులోకి వస్తాయి. 40రోజులకుపైగా అంగన్‌వాడీలు సమ్మె నిర్వహిస్తున్నారు. వారిని ఆందోళన విరమించమని,వారి 11 డిమాండ్లలో 10కి అంగీకరిస్తామని,కనీస వేతన పెంపుకు కొంత గడువు కావాలని ప్రభుత్వం నాలుగు పర్యాయాలకుపైగా అంగన్‌వాడీ సంఘం నాయకులతో జరిపిన చర్చల్లో స్పష్టం చేసింది.అందుకు వారు అంగీకరించక ఆందోళన కొనసాగించారు.ఈ క్రమంలో అంగన్‌వాడీ సేవలను రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా పరిధిలోకి తెచ్చింది.దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు సమ్మె తీవ్రతరం చేసారు.సోమవారం వారు జగనన్నకు చెబుదాం పేరిట కోటి సంతకాలతో కూడిన పత్రాన్ని ఇచ్చేందుకు ఛలో విజయవాడ కార్యక్రమానికి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమాన్ని పోలీసులు భగ్నం చేసారు.అంతేకాకుండా తక్షణం విధులకు హాజరుకాని వారిని ఉద్యోగాల నుంచి తొలిగిస్తామని ప్రకటించింది.దాంతో వారు ఈ నెల24వ తేది రాష్ట్రబంద్‌కు పిలుపునిచ్చారు.ఈ క్రమంలో వారిని ప్రభుత్వం చర్చలకు పిలిచింది.అర్థరాత్రి దాటే వరకు చర్చలు కొనసాగాయి.ప్రభుత్వం వారికి ఆర్థిక పరిస్థితిని వారికి వివరించింది.విద్యామంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి అంగన్‌వాడీ సంఘాల ప్రతినిధులతో మాటాడారు.వారు తమ ముందు పెట్టిన 11 డిమాండ్లలో 10 ఇప్పటికి ఇప్పుడు అమలు చేస్తామని తెలిపారు.వేతనం పెంపు అంశాన్ని జూలైలో పరిష్కరిస్తామని తెలిపారు.సమ్మె కాలంలో వారికి రావాల్సిన పూర్తి జీతం ఇస్తామని,వారిపై నమోదైన కేసులు సీఎం జగన్‌తో చర్చించి ఎత్తివేస్తామని తెలిపారు.ఇందుకు తొలుత అంగన్‌వాడీ కార్యకర్తల సంఘాల నాయకులు అంగీకరించలేదు.అయితే ఆ కొద్ది సేపటికి జరిగిన మలి విడుత చర్చల్లో అంగన్‌వాడీ సంఘాల నాయకులు,ప్రభుత్వంతో తమ డిమాండ్లపై స్పష్టమైన లిఖిత పూర్వక హామీనివ్వాలని తెల్చిచెప్పారు.దాంతో వారు సమ్మె విరమణకు అంగీకరించారు.నేటి నుంచి వారు విధులకు హాజరవుతున్నారు.

## జౌకుల కొత్తపల్లి షిర్డీ ఆలయ చైర్మన్ కృష్ణారావు మృతి



**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త** అమడగూరు మండలం జౌకుల కొత్తపల్లి గ్రామ షిర్డీ సాయిబాబా ఆలయ కమిటీ చైర్మన్ కొ్రపాటి కృష్ణారావు ఈ నెల 15న మృతి చెందారు. ఈ విషయాన్ని ఎల్ఐసీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. 2003లో ఆలయ నిర్మాణానికి కుటుంబం తరపున భూమిని కేటాయించడంలో ముఖ్య భూమికతో పాటు, రాజస్థాన్ నుండి విగ్రహాన్ని తీసుకువచ్చి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. 2008 నుండి ప్రతీ గురువారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కృష్ణారావు ఆధ్వర్యంలో గ్రామం అన్ని విధాలుగా పురోగమించింది. 1980-90 మధ్య గ్రామానికి వీధి దీపాలు, స్కూలు అభివృద్ధి, రోడ్డు, బస్సు సౌకర్యం ఏర్పాటుకు విశేష కృషి చేశారు. ఎల్ఐసీలో ఎఓగా రిటైర్ అయ్యారు.

# మార్పులు,చేర్పులపై వైఎస్సార్సీ ఎమ్మెల్యేల్లో టెన్షన్



**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** సీఎం వైఎస్ జగన్ క్యాంపు కార్యాలయంలో ఏదో జరుగుతుంది,అదేంటీ .? వైకాంగ్రెస్ ఎంఎల్ఏల్లో అంతుచిక్కని అంశంపై టెన్షన్ తగ్గడం లేదు.సీఎం జగన్ అత్యంత విశ్వసనీయత కలిగిన ఒక జాతీయ సర్వే సంస్థతో పార్టీ ఎక్కడ బలీయంగా ఉందో,ఎక్కడ పార్టీ పూర్తి విజయావకాశాలు కలిగి వున్న అభ్యర్థులపై వ్యతిరేకత ఉందో అనే విషయంపై స్పష్టమైన నివేదిక ఉంది.దానిని అనుసరించి ఆయన అభ్యర్థులు మార్పులు చేర్పులు చేసారు.కొందరికి టిక్కెట్లు ఇవ్వలేదు.టిక్కెట్లు ఇవ్వని అభ్యర్థులు ఒక వేళ అసంతృప్తితో ఎదురు తిరిగినా, ప్రత్యర్ధి పార్టీల్లో చేరినా జరిగే పరిణామాలను గుర్తించిన తరువాత,తన వద్ద వచ్చిన సర్వేలను మరో పర్యాయం మరో విశ్వసనీయ సంస్థ ద్వారా సర్వే నిర్వహించారు.పైకి ఐప్యాక్ సర్వే నివేదికలకు ప్రాధాన్యతను ఇచ్చినట్లు కన్పించినా ఆయన తాను పిన్‌టుపిన్ పరిశీలనతో చేయించిన సర్వేలకు ప్రాధాన్యతను ఇచ్చారు.అభ్యర్థుల ఎంపిక విషయంలో ఆయన అందరు అనుకున్నట్లు సజ్జల రామకృష్ణారెడ్డి, విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ నివేదికల ఆధారంగానే అభ్యర్థులను కేటాయించ లేదంటున్నారు.వారి నివేదికలపైన ఆయన తుది నివేదిక సమాచారం తెప్పించుకున్న తరువాతనే ఆయన ఒక నిర్ణయం తీసుకుంటున్నారంటున్నారు.సోమవారం ఆయన క్యాంపు ఆఫీసుకు వచ్చిన వారిలో మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాద్, దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్, విశాఖ సౌతన ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ ఉన్నారు,తమ నియోజకవర్గంలోని సమస్యల గురించి వారు వచ్చినట్లు బయటకు చెబుతున్నారు.ఎన్టీఆర్ జిల్లాల్లో మైలవరం,నందిగామ,జగ్గయ్యపేట ప్రస్తుత అభ్యర్థులనే ఖరారు చేసారంటున్నారు.వసంత కృష్ణ ప్రసాద్ మైలవరంలో ఎన్నికల ప్రచార ఊపుతో ముందుకు సాగుతున్నారు.మచిలీపట్టణం పార్లమెంటు అభ్యర్థిగా అనుహ్యంగా ఆయన అభ్యర్ధిని రంగంలో దించనున్నారంటున్నారు.పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చే విషయంలో అత్యంత దీమాతో సీఎం జగన్ పావులు కదుపుతున్నారు.ఆయన ఉత్తరాంధ్ర నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రచారం మూడ్‌లోకి వెళ్ళిపోతారు.చెల్లెలు షర్మిల పీసీసీ అధ్యక్షురాలుగా చేస్తున్న విమర్శలపై ఆయన పార్టీ క్యాడరు దగ్గర స్పందించడం లేదు.నిజానికి ఇప్పటికి నియోజకవర్గాల సమన్వయకర్తల నియామకానికి సంబంధించి 5వ జాబితా ఇప్పటికే విడుదల కావాల్సివుంది.అయితే కొన్ని కీలకచేర్పులు ఉండే అవకాశం ఉన్నందున రెండు రోజులకు జాబితా వాయిదా వేసారంటున్నారు.ఇక వైకాంగ్రెస్ పార్టీలో టిక్కెట్లు దక్కని అయిదుగురు వరకు ఎంఎల్ఏలు టీడీపీ,జనసేనలను ఆశ్రయిస్తున్నారు.ఈ పరిస్థితిని సైతం సీఎం జగన్ ఖాతరు చేయడం లేదు.ఎక్కడిక్కడ ప్రత్యామ్నయం తరువాతనే తాను నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెల్చిచెబుతున్నారు. తనకు అత్యంత సన్నిహితంగా ఉండే ఎంపీ బాలశౌరి జనసేనలో చేరడానికి సిద్ధం కావడాన్ని ఆయన తొందరపాటు చర్యగా వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు.మంగళగిరి నియోజకవర్గ ఎంఎల్ఏ ఆళ్ల రామకృష్ణారెడ్డి కాంగ్రెస్‌లో చేరడంపై సీఎం జగన్ మౌనంగా ఉన్నారంటున్నారు.నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయ పార్టీకి,ఎంపీ పదవి రాజీనామా చేసిన అనంతర పరిస్థితులపైన సీఎం జగన్ ఒక అవగాహనతో ఉన్నారంటున్నారు.

## ఐపీఎస్ అధికారి కృపానంద త్రిపాఠికి ముందస్తు బెయిల్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** ఐపీఎస్ అధికారి కృపానంద త్రిపాఠికి ముందస్తు బెయిల్ లభించింది,ఆయనపై హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి పలువురిని మోసగించారనే అభియోగాలున్నాయి.ఆ మేరకు కేసు నమోదైంది.ఈ కేసులో ఆయన ముందస్తు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.ఈ కేసు ఉద్దేశపూర్వకంగా నమోదుచేసిందని హైకోర్టులో కృపానందం తరపున న్యాయవాదులు వాదించారు.ఆయనపై అభియోగాలకు స్పష్టమైన ఆధారాలున్నాయని ప్రభుత్వం న్యాయవాది హైకోర్టుకు వివరించారు.హోంగార్డు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆయన మధ్యవర్తుల ద్వారాను,నేరుగానే నేరానికి పాల్పడినట్లు పోలీసు శాఖ ఆయనపై కేసు నమోదు చేసింది.కేసును విచారించన మీదట హైకోర్టు కృపానందంకు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. నేరాభియోగాలపై ఇప్పటికే కృపానందంపై పోలీసు శాఖ విభాగపరమైన చర్యలు తీసుకుంది.

# యువత నేతాజీ స్ఫూర్తితో దేశం కోసం సాహసవంతులు కావాలి

## గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** భారత స్వాతంత్ర్య ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నిర్వహించిన పాత్ర ప్రశంసనీయమని ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌శ్లాఘించారు.దేశ దాస్య విముక్తి కోసం నేతాజీ అత్యంత సాహసోపేతమైన రీతిలో ఉద్యమించారన్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని సాయుధంతోనే ఎదుర్కోవాలని భావించారన్నారు.రాజ్‌భవన్‌లో జరిగిన నేతాజీ 127వ జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొన్నారు.నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత జాతికి నేతాజీ సుబాస్ చంద్రబోస్ చేసిన సేవలు మరువలేమన్నారు. ఇప్పటికి దేశంలోని అనేక మంది ప్రజల హృదయాల్లో నేతాజీ జీవించే ఉన్నారన్నారు. ముఖ్యంగా నేటి యువతకు నేతాజీ చరిత్ర ఆయన పడిన కష్టనష్టాలను ఎదుర్కోనేందుకు అవసరమైె ధైర్యాన్నిస్తోందన్నారు.అజాద్ హింద్ ఫౌజ్ ద్వారా ఆయన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ప్రతిఘటించారన్నారు. జర్మనీ,జపాను దేశాల సహకారంతో బ్రిటన్ ప్రతిఘటించారన్నారు.యువతలో నేతాజీ కొత్త ఉత్తేజాన్ని నిలిపారన్నారు.మహాత్మ గాంధీ పట్ల ఆయన అపార అభిమానం కలిగివున్నప్పటికి. జాతిపిత అనుసరిస్తున్న శాంతి మార్గం ద్వారా స్వాతంత్ర్యం రాదని అభిప్రాయపడ్డారన్నారు.నేతాజీ దేశ విముక్తం కోసం ప్రాణ త్యాగం చేసారన్నారు.మీరు నెత్తురు చిందించండి.నేను మీకు స్వాతంత్ర్యం ఇస్తానంటూ నేతాజీ యువతలో స్ఫూర్తిని నిలిపారన్నారు.

మహాత్మాగాంధీని జాతి పితామహుడు అని పిలిచిన మొదటి నేత నేతాజీనేనని గుర్తు చేసారు.వేలగట్టలేని ఆయన సేవలకు గుర్తుగా ఇండియా గేట్ వద్ద ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో నేతాజీ విగ్రహాన్ని కట్టడం అపూర్వమన్నారు.యువత నేతాజీ మాదిరిగా దేశం కోసం సాహసవంతులు కావాలన్నారు.

# 17 మంది ఎంపిలను గెలిపించే బాధ్యత మహిళా కాంగ్రెస్‌దే

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణలోని 17 ఎంపిలను గెలిపించేందుకు మహిళా కాంగ్రెస్ నాయకులు ప్రతి ఓటరును కలిసి దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకతను వివరించి వారి మనసులను గెలుచుకోవాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగిలి సునీతారావు అన్నారు. మంగళవారం తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు అధ్యక్షతన స్టేట్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తేనే సంక్షేమపథకాలు ఇంత గొప్పగా అమలవుతున్నాయని ఇక కేంద్రంలో కూడా కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని అన్నారు. ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రావాలంటే 17లోక్‌సభస్థానాల్లో కాంగ్రెస్ ఎంపిలను గెలిపించాలని ప్రజలకు వివరించాలని ఆమె సూచించారు.మహిళలకు నామినేటెడ్ పోస్టులు అత్యధిక వాటా ఇవ్వాలని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించామని ఆమెతెలిపారు. జిల్లా అధ్యక్షులు ,స్టేట్ ఆఫీస్‌బేరర్‌లు అందరి బయోడేటాను కూడా వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఇచ్చామని ఆమె తెలిపారు. జిల్లా, బ్లాక్‌కమిటి, డివిజన్ మండల్, పట్టణ, వార్డు కమిటిలు మొత్తం మంది ఈ రోజు హాజరైనవారు రేపటి నుంచి బూత్ లెవల్‌లో ఇంటింటికి వెళ్ళాలని ఎవరైనా ఓటు హక్కులేకపోతే వారికి ఓటు హక్కు కల్పించే బాధ్యత కూడా తీసుకోవాలని ఆమె కోరారు.ఈ సమావేశంలో నీలం పద్మ,సుజాత సదాలక్ష్మీ, దుర్గారాణి, మంజులపద్మ,సౌజన్యదేవి, ప్రసన్న ఉషశ్రీ, కవిత, జయమ్మ, ఆర్‌లక్ష్మీ, మాధవి, వసంత, సత్యప్రసన్న, ఎం లక్ష్మి జ్ఞానేశ్వరీ, విజయలక్ష్మీ, అనురాధ, పార్వతమ్మ, సరళ, రాజేశ్వరీ రాధా నగశిమణి, శ్రీదేవి, దుర్గా వసంతశోభ, శైలజ ఆధిత్య పావని, జరీన్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో జరిగే వేడుకల్లో రాష్ట్ర విద్యాశకటం

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించే కవాతులో ఆంధ్రప్రదేశ్‌కు స్థానం దక్కింది.విద్యారంగంలో చేపట్టిన సంస్కరణలకు అద్దం పట్టేలా ఈ శకటాన్ని తీర్చిదిద్దినట్లు రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో వివరణాత్మకంగా పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లో నాడు,నేడు,పాఠశాల విద్యలో అనుహ్య మార్పులు,విద్యార్థులు,అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా తీర్చిదిద్దడం అనే ఇతివృత్తంతో దీన్ని సిద్ధం చేసినట్లు విద్యాశాఖ ప్రకటనలో వివరించింది.శకటంపై ప్రధాన తరగతి గదుల్లో డిజిటల్ క్లాస్‌బోర్డులు,ల్యాప్‌ట్యాప్‌లు,ట్యాబ్‌లను విద్యార్థులు వినియోగించే తీరును బొమ్మలుగా రూపొందించారు.ఇక్కడ చదివిన పిల్లలు డాక్టర్లు,లాయర్లు,ఇంజినీర్లు,సాంకేతిక నిపుణులు ఇతర పట్టభద్రులుగా మారినట్లు రూపొందించారు. దీనికి తగినట్లు ఈ ఇతివృత్తంపై 55 సెకన్ల థీమ్‌సాంగ్‌ను రూపొందించారు.శకటం అతిధులు ముందుగా సాగేటట్లు ఈ పాట విన్పిస్తుంది.ఇక గణతంత్ర దినోత్సవం సందర్భంగా నృత్య విన్యాసాలు,ఇతరంశాల్లో ఈ పర్యాయం ఏపీ యువతీ,యువకులకు ప్రాధాన్యత లభించింది.వీరు ఇప్పటికే ఢిల్లీలో రిహర్సల్స్‌లో పాల్గొంటున్నారు. మార్చ్‌ఫాస్ట్ వంటి కార్యక్రమాల్లో మన వాళ్ళు పాల్గొంటున్నారు.

# టిడిపి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రాజీనామాకు స్పీకరు ఆమోదం

**విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీకి చెందిన ఎంఎల్ఏ గంటా శ్రీనివాసరావు రాజీనామాను ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకరు తమ్మినేని సీతారామ్ ఆమోదించారు.గతంలో తెలుగుదేశం నేత చంద్రబాబుతో గంటాకు కొన్ని అంశాల్లో విబేధాలు పొడసూపాయి,ఆయన వైకాంగ్రెస్‌లో చేరతారనే విస్తృత ప్రచారం జరిగింది.ఆ పరిణామాల నడుమ గంటా శ్రీనివాస రావు స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నిరసనగా తన అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేసారు.అప్పట్లో ఈ రాజీనామాకు ఆమోదం లభించక స్పీకరు పరిశీలనలో ఉంది.అనంతర పరిణామాల్లో గంటా శ్రీనివాసరావు వైకాంగ్రెస్‌లో చేరేందుకు చేసిన ప్రయత్నాలు సఫలీకృతం కాలేదు.దీనితోడు ఆయన వియ్యంకుడు మాజీ మంత్రి నారాయణపై సీఐడీ అవినీతి కేసులు నమోదు చేసింది.చంద్రబాబును స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్ట్ చేసిన సందర్భంలో గంటాను పోలీసులు విచారించి వదిలేసారు.ఈ క్రమంలో గంటా తిరిగి టీడీపీలో క్రియాశీలకమయ్యారు.

అసెంబ్లీ నుంచి శాసనమండలికి జరిగిన ఎన్నికల్లోను ఆయన పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో ఆయన రాజీనామాను స్పీకరు తమ్మినేని ఆమోదించినట్లు అసెంబ్లీ కార్యదర్శి ప్రకటించారు.గంటా శ్రీనివాస రావు రాజీనామాను ఆమోదించిన నేపథ్యంలో మంగళగిరి ఎమ్మెల్యే ఆర్కే రాజీనామాను ఆమోదించే అవకాశాలున్నాయంటున్నారు.

## నేతాజీకి ముఖ్యమంత్రి జగన్ ఘన నివాళి

విజయవాడ,జనవరి23,ప్రభాతవార్తప్రతినిధి: దేశం ప్రాణాలను అర్పించిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస అని ఏపీ సీఎం జగన్ అంజలి ఘటించారు.ట్విటరే వేదిక సీఎం జగన్ను స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఘనుడు నేతాజీ అన్నారు.అజాద్ హిందు పౌజ్ నిర్మాతగా బోస్ బ్రిటిష్ వారిని గడ.గడలాడించారన్నారు.స్వాతంత్ర్య కోసం బ్రిటిష్ వారిపై రొమ్ము విడుచుకుని పోరాడారన్నారు.ఆయన త్యాగాలను మరువలేమన్నారు,

సాయుధపోరాటంలో బ్రిటిష్ వారిని గడగడ లాడించిన ధైర్యశీలి నేతాజీ అన్నారు.ఆరంభంలో మహాత్మాగాంధీ బాటలో శాంతియుతంగానే బ్రిటిష్ వారితో పోరాడాన్నారు,

అయితే తరువాత సాయుధ పోరాటానికి దిగారన్నారు.

## నేటి నుంచి విధుల్లోకి టెక్స్‌టైల్ పార్క్ కార్మికులు

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 23, ప్రభాతవార్త:** టెక్స్‌టైల్ పార్క్‌లో పని చేస్తున్న కార్మికులు బుధవారం నుంచి విధుల్లోకి వెళ్లనున్నారు. మార్కెట్‌లో నెలకొన్న మాంద్యం, పేరుకు పోయిన ఉత్పత్తులతో పరిశ్రమను నడిపించే పరిస్థితి లేదని టెక్స్‌టైల్ పార్క్‌లో యజమానులు నిర్ణయించి మూసివేస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. ఆ తరువాత ప్రభుత్వం స్పందించి టెక్స్‌టైల్ పార్క్ పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్ ఆర్‌విఎం ఆర్డర్ ఇస్తామని ప్రకటించడంతో తిరిగి పార్క్‌లో పరి శ్రమలు నడిపించాలని యజమానులు ప్రయత్నించారు. కానీ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు కలిసి ఇకపై పరిశ్రమ బంద్ చేయమని స్పష్టమైన హామీ ఇస్తేనే విధులకు వస్తామని తెలుపడంతో ఇప్పటి వరకు పరిశ్రమలోని మగ్గాలు బంద్ అయ్యాయి. మంగళవారం కార్మిక సంఘాల నాయకులు, యజమానులకు జరిగిన చర్చలు సఫలం కావడంతో విదుల్లోకి చేరుతామని నాయకులు ప్రకటించారు. బుధవారం నుంచి కార్మికులు విధుల్లో చేరుతున్నారని కార్మిక సంఘం నాయకుడు మూషం రమేష్ తెలిపారు.

# ఎంపి శ్రీకృష్ణదేవరాయలు వైఎస్సార్సీకి గుడ్‌బై

**- నరసరావుపేట లోక్‌సభ సభ్యత్వానికి, పార్టీకి రాజీనామా**

**-15రోజులుగా పార్టీ పెద్దల తీరుతో అసంతృప్తి**

**-రాజీనామా బాటలో మరికొందరు పల్నాడు జిల్లా నేతలు?!**

**అమరావతి, జనవరి 23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అధికార వైకాపా ప్రభుత్వానికి మరో బిగ్‌షాక్ తగిలింది..పల్నాడుజిల్లా నరసరావుపేట పార్లమెంట్ నియోకవర్గ అధికార పార్టీ ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు తన లోక్‌సభ సభ్యత్వానికి, వైకాపా ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు.. ఈమేరకు మంగళవారం మీడియాతోమాట్లాడారు.. పల్నాడు వాసులు తనను ఎంతో ఆదరించారని, ఆయన పేర్కొన్నారు..గడచిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో తనను గెలిపించారని ఆయన గుర్తుచేశారు.. లోక్‌సభ సభ్యునిగా నరసరావుపేట నియోజకవర్గ అభివృద్ధికి తాను కృషిచేశానని చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే,, కొంతకాలంగా ఆయన పార్టీ పెద్దల తీరుతో ఒకింత అసంతృప్తిగా ఉన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు టిక్కెట్ రావటం కష్టమని ఆయన భావించారు. 15 రోజులుగా పార్టీలో అనిశ్చిత పరిస్థితి నెలకొందని పేర్కొనానరు.. తనకు టిక్కెట్ విషయంలో పార్టీశ్రేణుల్లో సందిగ్ధం ఏర్పడిందని చెబుతూ, ఈ పరిస్థితికి తెరదించాలనే ఉద్దేశనయంతో తాను పార్టీకి, ఎంపి సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు. కాగా నరసరావుపేట లోక్‌సభ స్థానానికి నూతన అభ్యర్థిని తీసుకు రావాలని పార్టీ అధిష్ఠానం భావించినట్టు తెలిసంది.. దీంతో కార్యకర్తలు ఒకింత అయోమయంలో పడ్డారు.. ఈ క్రమంతోనే పార్టీకి, ఎంపి సభ్యత్వానికి రాజీనామా చేశానని శ్రీకృష్ణదేవరాయులు ప్రకటించారు.. అయితే ఆయన ఏపార్టీలో చేరతారనే అంశంపై ఎక్కడా స్పష్టత ఇవ్వలేదు.



**ఇదేబాటలో మరికొందరు నేతలు?!**

నరసరావుపేట లోక్‌సభ సభ్యత్వానికి అధికార పార్టీ ఎంపి శ్రీకృష్ణదేవరాయలు రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన బాటలోనే మరికొంత మంది పల్నాడు జిల్లాకు చెందిన నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసిన తెదేపాలో చేరనున్నారనే టాక్ విన్పిస్తోంది. ముఖ్యంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, మాజీ ఎమ్మెల్యే వినుకొండ ప్రాంతానికి చెందిన వైకాపానేత మక్కెన మల్లికార్జునరావు కూడ పార్టీని వీడనున్నారని సమాచారం. అయితే వీటిపై పూర్తి క్లారిటీ రావాల్సి ఉంది.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

**వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలి**

**కార్పొరేషన్ ప్రతి విభాగ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలి: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:** ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభితో కలిసి, అధికారులతో నగర అభివృద్ధిపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నగరాన్ని సానిటేషన్, ప్లానింగ్, టౌన్ ప్లానింగ్ తదితర అన్ని విభాగాల్లో మోడల్‌గా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రస్తుతం నగర జనాభా 4 లక్షల 23 వేలకు చేరుకున్నట్లు, 69.50 ఎంఎల్డి తాగునీటి సరఫరా చేస్తున్నట్లు, వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరం వివిధ గ్రాంట్ల కింద రూ.113 కోట్ల 23 లక్షలతో 574 పనులు చేపటినట్లు, ఇందులో 488 పనులు పూర్తికాగా 19 పనులు పురోగతిలో, 67 పనులు ఇంకనూ ప్రారంభించలేదని ఆయన తెలిపారు. పూర్తి అయిన పనులకు ఇప్పటి వరకు రూ.24కోట్ల72లక్షలు చెల్లించినట్లు ఆయన అన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. 2023-24 సంవత్సరానికి రూ.3984.07 లక్షల పన్ను వసూలు డిమాండ్ ఉండగా, ఇప్పటివరకు రూ.1751 లోలు వసూలు అయినట్లు, పక్కా ప్రణాళికతో 100 శాతం వసూళ్ల చేయాలన్నారు. విలువైన ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణకు గురైన స్థలాలు, ఎస్ఎస్పి స్థలాలు ఎక్కడ ఎంత మేర ఉన్నాయి, నివేదిక సమర్పించాలని, ఆక్రమనలపై వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు.

రోడ్ల విస్తరణతో నగర సుందరీకరణ అవుతుందని, నగరంలో వచ్చే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏఏ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ ఆవశ్యకత ఉందో పరిశీలన చేసి, నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో సుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌కు మార్పులపై చర్చించారు. ఇల్లందు క్రాస్‌రోడ్, ముస్తఫానగర్ ప్రాంతాల్లో కమర్షియల్ కేటగిరీలుగా ఉండగా, రెసిడెన్షియల్ కేటగిరీలుగా, ప్రకాష్ నగర్ నుండి ధాంసలాపురం రోడ్, గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి, బొక్కలగడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో మున్నేరు నది నుండి 50 మీటర్ల బఫర్ జోన్‌లకు ఆలోచన చేయాలన్నారు. ప్రాజెక్టులకు ప్రణాళికలు చేసి, నివేదిక సమర్పించాలని, రాష్ట్ర, కేంద్రం నుండి నిధులు తెస్తానని, ప్రాజెక్టుల ద్వారా కల్పించే వినోదానికి ట్యాక్స్ వసూలు చేయాలని, ట్యాక్స్ ద్వారా అట్టి ప్రాజెక్టు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. సమీక్షలో ఖమ్మం ఆర్డిఓ జి.గణేష్, ట్రాన్స్‌కో ఎస్ఈ సురేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, మునిసిపల్ ఈఈ కృష్ణలాల్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**29 నుంచి ఫిబ్రవరి 15 వరకు**

## రాష్ట్రం నుంచి అయోధ్యకు ప్రత్యేక రైళ్లు

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్రం నుంచి ఆయోధ్యకు బీజేపీ ఆధ్వర్యం లో ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. అయో ధ్య రామ్‌లల్లా దర్శనార్థం రాష్ట్ర భక్తులకు బీజేపీ ఈ సౌకర్యం కల్పిస్తోంది. ఈ నెల 29నుంచి ప్రత్యేక రైళ్లను నడపను న్నారు. రాష్ట్రంలోని ఒక్కో నియోజకవర్గం నుంచి 200మంది చొప్పున అయోధ్య యాత్ర చేసి బాలరాముడిని దర్శనం చేసుకునేలా బీజేపీ ప్రణాళిక రూపొందించి ప్రత్యేక రైళ్లను నడుపుతోంది.

ఈ ప్రత్యేక రైళ్లలో 20 బోగీలను ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో రైతు లో 1400 మంది ప్రయాణీకులు ఒకేసారి ప్రయాణించేలా చర్యలు తీసుకుం టున్నారు. కాగా,అయోధ్యకు వెళ్లఇ తిరిగి వచ్చేందుకు 4 రోజుల సమయం పట్టనుంది. సికింద్రాబాద్, ఖాజీపేటలనుంచి ఈ ప్రత్యేక రైళ్లు బయల్దేరి వెళ్లనున్నాయి. ఇప్పటికే నియోజకవర్గాల వారీగా తేదీలను, ఎక్కాల్సిన స్టేషన్ల వివరాలను బీజేపీ ప్రకటించింది.

## నేతాజీ స్ఫూర్తితో యువత దేశాభివృద్ధికి తోడ్పాటు అందించాలి

**మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** నేతాజి సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో యువత దేశాభి వృద్ధికి తోడ్పాటు అందించాలని అర్‌అండ్‌బి సిని మాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం గాంధీభవల్‌లో స్వా తం త్ర సమరయోధుడు ఆజాద్ హింద్‌ఫౌజ్ వ్యవ స్థాకులు నేతాజి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి మంత్రి నివాళులు అర్పించారు.

# పౌర సరఫరాల కార్పొరేషన్ ఉద్యోగుల మెడికల్‌క్లెయిం రూ.5 లక్షలకు పెంపు

## న్యూఇండియా ఇన్సూరెన్స్ కంపెనీతో ఒప్పందం : కమిషనర్ డిఎస్ చౌహాన్

**హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** పౌరసరఫరాల సంస్థ శాశ్వత ప్రాతిపదికలో పని చేసే ఉద్యోగుల గ్రూప్ మెడికల్ క్లైం రూ.ఐదు లక్షలకు పెంచడం జరిగిందని పౌరసరఫరాల శాఖ కమిషనర్ డిఎస్ చౌహన్ వెల్లడించారు. మెడికల్ క్లైం చెల్లింపు కోసం బీమా కంపెనీలతో ఒప్పందం కుదుర్చుకోవడానికి టెండర్లు గతంలో పిలువగా న్యూ ఇండియా కంపెనీ తక్కువ ప్రీమియం కోట్ చేసింది. మెడికల్ క్లైం ధరలను నిర్ణయించడానికి జనరల్ మేనేజర్ (ప్రొక్యూర్ మెంట్),జనరల్ మేనేజ్‌మెంట్ (మార్కెటింగ్) జనరల్ మేనేజ్ మెంట్ (ఫైనాన్స్)డిప్యూటీ జనరల్ మేనేజ్‌మెంట్ (అడ్మిన్)తో ఒక కమిటి వేయడం జరిగిందని చౌహాన్ తెలిపారు. ఇందుకు సంబంధించి ప్రభుత్వ రంగ సంస్థల నుంచి సీల్డ్ కొటేషన్ ఆహ్వా నించారు. మంగళవారం పౌరసరఫరాల భవన్‌లో కమీషనర్ డిఎస్ చౌహాన్ సమక్షంలో కమిటి సభ్యులు ప్రభుత్వ రంగ సంస్థల ప్రతినిధుల ఆధ్వర్యంలో సీల్డ్ కొటేషన్‌లు తెరిచారు. న్యూఇండియా కంపెనీ అందరికంటే తక్కువ కొటేషన్ వేసింది. గతంలో మెడికల్ క్లైర్ రూ.3లక్షలు మాత్రమే ఉండేంది.

## ఎసిబి వలలో నర్కుడ పంచాయతీ కార్యదర్శి, బిల్ కలెక్టర్

**రూ. 45వేలు స్వాధీనం చేస్తున్న అధికారులు**

**శంషాబాద్, జనవరి 23, ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్కుడ గ్రామపంచాయతీ కార్యాలయంపై మంగళవారం ఎసీబి అధికారులు దాడి నిర్వహించారు. ఓ ఇంటి నిర్మాణానికి సంబంధించి నెంబర్ కేటాయించడానికి పెద్దఎత్తున డబ్బుల డిమాండ్ చేసినట్లు తెలిసింది. దీనితో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించి అవినీతి జలగలను పట్టించినట్లు తెలుస్తుంది. గ్రామ పంచాయతీ కార్యదర్శి లక్ష్మీ నరసింహయాదవ్, నర్కుడతోపాటు పెద్దతుప్రా గ్రామపంచాయతీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.నర్కుడ గ్రామపంచాయతీ పరిధిలో ఓ వ్యక్తి నూతన గృహ నిర్మాణాన్ని చేపట్టాడు.దీనితో పంచాయతీ అధికారులు అతని డబ్బుల కోసం వేధించసాగరు.

## 27న తగరపువలసలో జరుగు సి.ఎం సభను జయప్రదం చేయాలి



పీఎం పాలెం, జనవరి 23, ప్రభాతవార్త

జీవీఎంసీ 7వ వార్డు మధురవాడ, చంద్రంపాలెం దరి కృష్ణనగర్ కాలనీ ఉన్న ద్రోణంరాజు సత్యనారాయణ కళ్యాణ మండపంలో భీమిలి శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో సింహాచలం ట్రస్ట్ బోర్డు సభ్యులు పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు ఆధ్వర్యంలో 7వ వార్డు వైఎస్సార్సీపీ కార్యకర్తల జరిగింది. ఈ నెల 27న భీమిలి నియోజకవర్గం వర్గం తగరపువలసలో ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయుట కొరకు ఏర్పాటు చేసిన సమావేశం దిగ్విజయం చేయడానికి మనం అందరం సైనికులు వలె పని చేయాలని కార్యకర్తలను, కన్వీనర్లను గృహ సారదులను ఉద్దేశించి మాట్లాడారు. పిళ్ళా కృష్ణమూర్తి పాత్రుడు, కుడితి రామారావు, వంకాయల మారుతీ ప్రసాద్, పిళ్ళా సూరిబాబు, సి.హెచ్.రజని, జగుపిల్లి నరేష్, పి.వి.జి.అప్పారావు, అల్లాడ లింగేశ్వరావు, అల్లాడ ఎర్రిబాబు, మగ్గురి వెంకటరావు, పిళ్ళా అప్పన్న, పింద్రి అప్పన్న, పిళ్ళా వెంకటరమణ, టి.వరలక్ష్మి, వి.రామిరెడ్డి, పి.ఎల్లాజీ, బెల్లపు పాపారావు, పిళ్ళా సన్యాసిరావు, పిళ్ళా రమణ, పి.నాగభూషణం, పోతిన శేషు, పోతిన అచ్చియ్యపాత్రుడు, కప్పల శ్రీను, నాగోతి శాంతి, పీస ఉమా లక్ష్మి, దీన్ రాజు, తారక్, సరబత్ శ్రీను, వాసు, మంగా, ఎన్.చిన్నారావు, రమణమ్మ పి.కనకరావు తదితరులు పాల్గొన్నారు.

## రత్నగిరి నగర్ తదితర ప్రాంతాల్లో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పీఎం పాలెం, జనవరి 23, ప్రభాతవార్త

24న బుధవారం ఉదయం 9గం.ల నుండి సాయంత్రం 3గం.ల వరకు, 11కెవి రతన్ గిరినగర్, ఫీడర్, నిర్వహణ, చెట్ల నరికివేత పనిని చేపట్టాలని ప్రతిపాదించబడిందని కావున రత్నగిరి నగర్, లక్ష్మి నగర్ కిషోర్ లేఔట్, 80ఫీట్ రోడ్, పీఎఫ్ కాలనీ, చాణిక్య నగర్, చినముసిడివాడ. మెయిన్ రోడ్, అగ్రికల్చర్ కాలేజ్ ఏరియా, ఎన్ఎడి లేఔట్, సాయిసౌద నగర్, గొల్లవిల్లివానిపాలెం, పాపయ్య రాజు పాలెం, భవాని నగర్, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని పోలాకి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఆపరేషన్ జోన్-3, విశాఖపట్నం తెలిపారు.

## యువతకు స్ఫూర్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్

గాజువాక, జనవరి23,ప్రభాతవార్త



పాత గాజువాక చైతన్య,నారాయణ కాలేజి నుండి కొత్త గాజువాక కూడలి వరకు అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ నితిన్ ఆద్వర్యంలో మంగళవారం విద్యార్థి స్ఫూర్తి ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిధిగా బీజేపి కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. నరసింగరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు నేతాజీ సుభాస్ చంద్ర బోస్ నేటి యువతను ఆదర్శనీయులని అన్నారు. అప్పటి యువతని మీ రక్తాన్ని ధారపోయండి నేను భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకొని వస్తానని అన్నారని గుర్తు చేశారు. గొప్ప దేశ భక్తుడని గుర్తు చేసారు. ఆయన పుట్టిన రోజుని పరాక్రమ్ దివస్ ప్రధాని మోది ప్రభుత్వ అధికారికంగా ప్రకటించారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ నితిన్, పేర్ల సత్యారావు, రాకేష్, చిన్ననితిన్, వెంకటేష్, సిద్దు, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అన్నసమారాధన



గాజువాక, జనవరి 23,ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతం మల్కాపురం గుడివాడ అప్పన్న కాలనీ, దుర్గ నగర్ దరి శ్రీ శివ సాయి ఆలయంలో అన్నపూర్ణేశ్వరి సహిత కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ మొదటి వార్షికోత్సవం శుభ సందర్భంగా ఆలయంలో తెల్లవారి 5గంటలకి సుప్రభాత సేవ, 6గంటల నుండి పాలాభిషేకాలు, పంచామృత అభిషేకాలు, పూజలు మధ్యాహ్నం 12గంటల నుండి భక్తుల సహాయ సహకారాలతో మంగళవారం ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మజ్జి మాలినాయుడు, ఎంఎల్ నాయుడు అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగరాజు, రాము నాయుడు, మురళి, శేషగిరి రెడ్డి, పరశురాం, గంగాధర్, గణపతి, సూరిబాబు, శ్రీను, అప్పారావు, వాసు, సింగ్ మహిళా సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి సుభాష్ చంద్రబోస్

గాజువాక జనవరి 23,ప్రభాతవార్త



ఇండియన్ సివిల్ సర్వీసు పరీక్ష ఉత్తీర్ణులై, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించి, ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని ఏర్పరచి, భారత స్వతంత్ర సంగ్రామం లో కీలకపాత్ర వహించినవాడు సుభాష్ చంద్రబోస్ అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్.భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ యువతకు స్ఫూర్తి అని, ధైర్య సాహసాలకు పెట్టింది పేరని ఆమె అన్నారు. సమావేశంలో సీనియర్ ప్రోగ్రాం అధికారి వై.అనసూయదేవి మాట్లాడుతూ సుభాష్ చంద్రబోస్ నుండి మనమందరం దేశభక్తి, ధైర్యాన్ని, పట్టుదలను, త్యాగాన్ని అలవర్చుకోవాలని అన్నారు. అంతా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మేద్చల్ లో నిర్వహించిన జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొని ఆంధ్రప్రదేశ్ సంస్కృతిని వాలంటీర్ల ద్వారా ప్రదర్శించిన వై.అనసూయ దేవిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి ఘనంగా సత్కరించారు. సమావేశంలో జాతీయ సేవా పథకం విద్యార్థులు పాల్గొన్నారు.

## 67వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



గాజువాక, జనవరి 23,ప్రభాతవార్త

గాజువాక జీవీఎంసీ 67వ వార్డులో గణేష్ నగర్ రోడ్డులో మాజీ డిసి ఎంఎస్ చైర్మన్ 67వ వార్డు మహిళా అధ్యక్షురాలు పల్లా చిన్న తల్లి ఆధ్వర్యంలో పది లక్షలతో గణేష్ నగర్ సిసి రోడ్డు డ్రైనేజీ పలు అభివృద్ధి పనులకు గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి శంకుస్థాపన చేసారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నాగిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వంతోనే సమానంగా అభివృద్ధి అని అన్నారు. ఈ కార్యక్రమంలో 67వ వార్డు కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు,పల్లా పెంటారావు, నాయకులు అచ్చం నాయుడు, లక్ష్మి, కామ నాయుడు,సాహిద్, అమ్మాజీ, రామలక్ష్మి పాల్గొన్నారు.

## అంగన్వాడీల డిమాండ్లు పరిష్కారానికి ప్రభుత్వం అంగీకారం

### అంగన్వాడీలు సమ్మె విరమణ -నేటి నుంచి విధుల్లోకి అంగన్వాడీలు, హెల్పర్లు- రాష్ట్ర బంద్ ఉపసంహరణ

పాడేరు,జనవరి23, ప్రభాతవార్త



ప్రభుత్వం ముందు అంగన్వాడీ 11 డిమాండ్స్ పెట్టడంతో ఆ డిమాండ్లను పరిష్కరిస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా గత 42 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్వాడీ లందరూ కూడా ఈ రోజు నుండి సమ్మె విరమించుకొని విధుల్లో చేరుతున్నారని అంగన్వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. డిమాండ్ పరిష్కార నిమిత్తం అండగా నిలిచిన సిఐటియు రాష్ట్ర జిల్లా నాయకత్వానికి వారు ధన్యవాదాలు ఆమె తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎల్.సుందర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు డిమాండ్స్ ను వెంటనే పరిష్కారం చేయాలని, ప్రభుత్వం పరిష్కారం చేస్తుందని నమ్మకంతో సమ్మె విరమిస్తున్నామని అయితే పరిష్కారం చూడకుండా ప్రభుత్వం మొండిగా వ్యవహరించి ఇచ్చిన మాట మోసం చేసే మళ్లీ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా భారీ ఉద్యమం చేస్తామని సుందరరావు హెచ్చరించారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం గౌరవ మాపడంలో బుధవారం చేపట్టనున్న రాష్ట్ర బంద్ను ఉప సంహరించుకుంటున్నామని ఆయన తెలిపారు. అంగన్వాడీ, హెల్పర్స్ అందరూ కూడా విధుల్లోకి చేరుతున్నట్లు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయంలోకి చేరుకొని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారికి జాయినింగ్ లెటర్ ను మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు చిన్నారి, అంబిక, విజయ, లక్ష్మి, కుమారి, ఇంద్ర, సత్యవతి పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామిని దర్శించుకున్న వైకాపాశ్రేణులు...

నక్కపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



అత్యంత ప్రతిష్టాత్మంగా ప్రతి ఏడాది సంక్రాంతి వెళ్ళిన రెండో వారం పెద్దఉత్తన నిర్వహించే మండలంలోని ఉద్దండపురం అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం మంగళవారం వేలది మంది భక్తులు నడుమ ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే స్వామివారిని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు రాత్రంతా కోలాటాలు, తప్పెడు గుళ్ళు, బాణాసంచా ఉత్సవాలు కనువిందు చేసాయి ఉత్సవం కన్నుల వైభవంగా జరిగింది. మంగళవారం రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకోవడంతోపాటు పట్టణ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, జడ్పిటిసి గోసల కాసులమ్మ అయినంపూడి మణి రాజుతోపాటు పలువురు నాయకులు స్వామివారి దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ పొడగట్ల అబ్బాయి మాస్టర్ అన్ని ఏర్పాట్లు చేశారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉండటంవల్ల ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ఎస్సై ఏ.విభీషణరావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు.

## మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్ద పీట

### రూ. 34.06 కోట్లు మహిళా సంఘాల ఖాతాలకు జమ : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ వెల్లడి

పాడేరు, జనవరి 23, ప్రభాతవార్త



మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా ఉరవ కొండ నుండి నాలుగవ విడత ఆసరా జమ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుండి సోమవారం వీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 85167 మంది సభ్యులున్న 8664 స్వయం సహాయక సంఘాల పొదుపు ఖాతాలకు రూ.34.06 కోట్లు ఆసరా నగదును రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రెడ్డి జమ చేసారని చెప్పారు. మహిళా సంఘాల సభ్యులు ఆసరాను సక్రమంగా సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. అరకు నియోజకవర్గం పరిధిలో 2295 స్వయం సహాయక సంఘాలకు రూ.7. 67 కోట్లు, పాడేరు నియోజక వర్గంలో స్వయం సహాయక 1521 సంఘాలకు రూ.6.25 కోట్లు, రంపచోడవరం నియోజక వర్గంలో 4848 స్వయం సహాయ సంఘాలకు రూ.20.14 కోట్లు నగదు జమ చేయడం జరిగిందని చెప్పారు. పాడేరు శాసన సభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని పేద మహిళల ఆర్థిక పురోగతికి వై.ఎస్.ఆర్.ఆసరా దోహద పడుతుంద న్నారు. ఆసరాను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు. అసరా పథకం నమూనా చెక్కును లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. పి.డి. వి.మురళి, పలువురు వెలుగు సిబ్బంది, స్వయం సహాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన పిఓ



పాడేరు,జనవరి23, ప్రభాతవార్త

స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నిర్వహించ నున్న 75వ గణ తంత్ర దినోత్సవ ఏర్పాట్లను సమగ్ర గిరిజనాభి వృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ పరిశీలించారు. మంగళవారం తలారిసింగ్ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల మైదానాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేసారు. గణతంత్ర దినోత్సవ వేడుకలకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. వేధిక, స్టాల్స్, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని స్పష్టం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఇఇడివి ఆర్ఎం.రాజు, డి.డి.ఐ.కొండలరావు, ఎటిడబ్ల్యూ ఓఎల్.రజని, ప్రధానోపాధ్యాయులు ఆర్.జాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26 అడ్డాకుల తయారీ కేంద్రం ప్రారంభం

స్థానిక సాల్ట్ ఫ్యాక్టరీ భవనంలో ఏర్పాటు చేస్తున్న అడ్డాకుల తయారీ కేంద్రాన్ని ఈనెల 26న ప్రారంభిస్తున్నామని ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ అన్నారు. విడి వికె ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అడ్డాకుల తయారీ కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు. యంత్ర పరికరాలు ఏర్పాట్లును వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అడ్డాకులతో ప్లేట్లు, గ్లాసులు, సాసర్లు తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఎపిడి వి.మురళి, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 27న భీమిలిలో జరిగే సీఎం జగన్ శంఖారావం సభను విజయవంతం చేయండి

### వైసిపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డా.మత్స్యరాస వెంకటలక్ష్మి పిలుపు

పాడేరు,జనవరి23, ప్రభాతవార్త

ఈనెల 27న భీమిలిలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు ఆ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు డా.మత్స్యరాస వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు. పాడేరులోని ఆమె మంగళవారం మీడియాతో మాట్లాడారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా శ్రేణులను సన్నాహం చేసేందుకు సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల శంఖారావానికి తూర్పు ప్రాంతమైన మన ఉత్తరాంధ్రను ఎంపిక చేసుకోవడం సంతోషదాయకమన్నారు. ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో ఈ సమావేశం ఉండనుందని తెలిపారు. వార్డు మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు, నామినేటెడ్ పదవుల్లో ఉన్న చైర్మన్లు, డైరెక్టర్లు, జెసిఎస్ కన్వీనర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ ఈ సభకు తప్పనిసరిగా హాజరు కావాలని డా.వెంకటలక్ష్మి కోరారు.

## సీతం, తారామండల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం



మాధవధార, జనవరి 23, ప్రభాతవార్త

సత్య ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, తారామండల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య అవగాహన ఒప్పందం (ఎం.ఒ.యు) కుదిరింది. సీతం ప్రిన్సిపల్ డా.డి.వి.రామమూర్తి,తారామండల్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సహ వ్యవస్థాపకుడు మిస్టర్ ఎ.వినీల్ జడ్సన్ ఎం.ఒ.యుపై సంతకం చేశారు. ఈ అవగాహన ఒప్పందపు ముఖ్య ఉద్దేశం ఉపగ్రహాలు, కక్ష్య వాహనాల ఉప వ్యవస్థలకు సంబంధించిన భాగాల రూపకల్పన, విశ్లేషణ, అనుకరణలు, ధృవీకరణలు, అభివృద్ధి కోసం రెండు పార్టీలు అనుబంధం, సహకరించడం, పని చేసే నిబంధనలు, షరతులను ఏర్పాటు చేయడం, ఉత్పత్తులు, ఉప-అసెంబ్లీలు, మొదలైనవి సారూప్య వర్గాలలో, పైన పేర్కొన్న సేవలను భారతదేశం, సమీప దేశాలు లేదా మరేదైనా పరస్పరం అంగీకరించిన ఇతర ప్రాంతంలో మార్కెటింగ్ చేయడం. సత్య విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణరావు మాట్లాడుతూ క్యూబ్‌శాట్‌ల రూపకల్పన, అభివృద్ధికి సీతం విద్యార్థులు, ఫ్యాకల్టీకి ఇది దోహదపడుతుందన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వి.రామ మూర్తి ఈ ఎంవోయూ వల్ల 1,500 మంది విద్యార్థులు, అధ్యాపకులు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకు నేందుకు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల్లో స్వావలంబనను పెంపొందించుకునేందుకు వీలు కల్పిస్తుందని తెలిపారు. డాక్టర్ టి.డి.వి.ఎ నాయుడు, వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్), డా.వై.నరేంద్ర, డీన్ (ఆర్ అండ్ డి), సీతం, ప్రొఫెసర్ పి.మల్లికార్జునరావు, డిపార్ట్‌మెంట్ హెడ్, ఇ.ఇ.ఇ, ఆంధ్రా యూనివర్సిటీ, ఈ ఎంఓయూ మార్పిడిలో పాల్గొన్నారు. సీతం విజయనగరం స్పిరిట్ ఆఫ్ టెక్నాలజీని ప్రోత్సహించడానికి 2011 సంవత్సరంలో స్థాపించబడింది. భారతదేశం, గ్లోబల్ నీడ్స్ కోసం ప్రాముఖ్యమైన వివిధ ఫ్రంట్‌లైన్ రంగాలలో శాస్త్రీయ మానవశక్తికి శిక్షణ ఇచ్చే బాధ్యత అన్ని విభాగాలపై ఉంది. పారిశ్రామిక మరియు అనువర్తిత పరిశోధన ప్రాజెక్టులను చేపట్టడం ద్వారా సైన్స్ అండ్ టెక్నాలజీలో వేగంగా అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం, వృత్తిపరమైన నైపుణ్యానికి సీతం దోహదపడుతుంది. సీతం బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో మాస్టర్స్ ప్రోగ్రామ్‌తో పాటు ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్ మెయింటెనెన్స్, ఆటోమోటివ్ సర్వీసింగ్, మొబైల్ కమ్యూనికేషన్స్, రిఫ్రిజిరేషన్ ఎయిర్ కండిషనింగ్‌లో వృత్తి విద్యా కోర్సుల కార్యక్రమాలను ప్రారంభించింది. నాక్ అక్రిడిటేషన్, జె.న్.టి.యు.జి.వి నుండి శాశ్వత అనుబంధం, కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నుండి ఐ.ఐ.సి (ఇన్‌స్టిట్యూట్ ఇన్నోవేషన్ సెల్) వంటి అనేక గుర్తింపులతో, సీతం విద్య, పరిశోధన రంగంలో కొత్త శిఖరాలకు ఎదుగుతోంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ద్వారా మేక్ ఇన్ ఇండియా పిలుపును వింటూ సాంకేతిక పరిజ్ఞానాల్లోని ఔత్సాహిక పరిశోధకులు, ఇంజనీర్లు మరియు సాంకేతిక నిపుణుల బృందంచే తారామండల్ స్థాపించబడింది. మానవజాతి శ్రేయస్సును కాపాడేందుకు విస్తృత శ్రేణి తయారీదారులచే అవలంబించబడే సెన్సార్లు-కంట్రోలర్లు-యాక్చుయేషన్ సిస్టమ్‌ల చుట్టూ ఉన్న అత్యాధునిక క్లిష్టమైన అంతరిక్ష సాంకేతికతలను అభివృద్ధి చేయడంపై తారామండల్ దృష్టి సారించింది. సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ, తయారీ సౌలభ్యం పరంగా దేశంలోని పారిశ్రామిక గృహాలను బలోపేతం చేయడానికి అవసరమైన సాంకేతికతలను గుర్తించడానికి-రూపకల్పన-డిజైన్-అభివృద్ధి చేయడానికి తారామండల్ దాని పరిశోధన వనరులను దృష్టిలో ఉంచుతుందన్నారు.

## మునగపాక మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

మునగపాక, జనవరి 23, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన మునగపాక టీడీపీ పార్టీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసిశుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ, మండల పార్టీ అధ్యక్ష దొడ్డి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ముసలినాయుడు, నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇంచార్జిలు రాజశేఖర్, మొల్లేటి సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరాహ నర్సింగరావు, శరగడం యోగి నాగేశ్వరరావు, ఆడారి జనార్ధన్, కర్రి రామ నాగేశ్వరరావు, మొల్లి వెంకీ నాయుడు, దాడి శ్రీను, బొడ్డేడ రాము, ఆడారి అబ్బాయి నాయుడు, కాండ్రేగుల నూక అప్పారావు, బొడ్డేడ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు, లోకేష్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలి

అరకులోయ, జనవరి 23, ప్రభాతవార్త



అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మహిళా కళాశాలలో మంగళవారం జాతీయ సేవా పథకం, చరిత్ర విభాగం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్‌లు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కళాశాలలో నేతాజీ జయంతి సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి అధ్యాపకులు నివాళులు అర్పించారు. చరిత్ర అధ్యాపకురాలు వై.విజయలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో ఆజాద్ ఇందు ఫౌజ్ దళపతి సేనను స్థాపించి బ్రిటిష్ వారిని గడగడలాడించారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే పుష్పరాజు, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, ఎన్ఎస్ఎస్ పిఓలు పి.నాగబాబు, ఎం.అనిత కుమారి, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, ఎస్.రాజు, వి.కామేశ్వరరావు, ఎస్.అప్పారావు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీ కొట్టిన బైకిస్టుకు తీవ్రగాయాలు



నక్కపల్లి,జనవరి 23, ప్రభాతవార్త

ట్రాక్టర్‌ను బైక్ ఢీకొట్టిన ఘటనలో బైకిస్టు తీవ్రంగా గాయపడిన ఘటన మండలంలోని కొరుప్రోలు గ్రామంలో జరిగింది. మంగళవారం ఉదయం కొరుప్రోలు ఎన్టీఆర్ కూడలి మదుం వద్ద పొలాల్లో నుండి పీచు పరిశ్రమకు వెళ్ళేందుకు టర్న్ తీసుకుంటున్న ట్రాక్టర్‌ను, గుర్రాజుపేట గ్రామానికి చెందిన కొర్ని అప్పలరాజు(35) ఎదురుగా వచ్చి బలంగా ఢీ కొట్టినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ లో బైక్ చిక్కుకోగా, అప్పలరాజు తూలి రోడ్డుపై పడడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు వెంటనే ఆటోలో నక్కపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మండలస్థాయిలో వ్యాసరచన పోటీలకు విశేష స్పందన

నక్కపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఓటుహక్కు ప్రాధాన్యత అనే అంశంపై మండలస్థాయిలో వివిధ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన,వక్తృత్వం పోటీలను నిర్వహించారు. జిల్లా కలెక్టర్, రవి పట్టన్ శెట్టి, మండల రెవెన్యూ అధికారి అంబేద్కర్, మండల విద్యాశాఖాధికారి కె.నరేష్ ఆదేశాలమేరకు ఈ పోటీలను నిర్వహించారు. హెచ్.ఎమ్. రాణీలలిత పర్యవేక్షణలో వివిధ పాఠశాలల విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండలవిద్యాశాఖాధికారి కె.నరేష్ మాట్లాడుతూ ఈ పోటీలను నిర్వాహకులుగా తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటుహక్కు ప్రాధాన్యతను ప్రతీ పౌరుడు అవగాహన కలిగి ఉండాలని, దృఢమైన ప్రజాస్వామ్య వ్యవస్థను నెలకొల్పడానికి ఎటువంటి నాయకులను ఎన్నుకోవాలనే అంశంపై అవగాహన కల్పించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలకు ఊహించని రీతిలో విశేషమైన స్పందన లభించిందన్నారు. ముఖ్యంగా దేశానికి పనికివచ్చే నాయకుడుని ఎన్నుకోవడానికి ఓటుహక్కు ఒక వజ్రాయుధంగా ఉపయోగపడుతుందన్నారు. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్దదేశాలలో భారత్ ఒకటని, ఐదేళ్ళకు ఒకసారి ప్రభుత్వాన్ని శాసించే శక్తిమంతుడు ఓటరు అని,అంతటి విలువైనదికావడంతో ప్రతీపౌరుడూ ఓటు హక్కు వినియోగం తప్పనిసరి అని,భావించాలన్నారు. దీనిని సక్రమంగా వినియోగించుకున్నప్పుడే ప్రజాస్వామ్యం బాగుంటుందని అన్నారు. ఓటుహక్కు ప్రాధాన్యతపై విద్యార్థులు ఆయాగ్రామాలలో నిరక్షరాస్యులను చైతన్య వంతులుగా చేయవలసిన అవసరం ఉందని, దశ దిశ మార్చగలిగే శక్తి విద్యార్థులపై ఉందని పేర్కొన్నారు. ఈపోటీలలో వ్యాసరచనకు ప్రథమ ద్వితీయ స్థానాలలో పెదబోదుగల్లం హైస్కూలు విద్యార్థిని షేక్ సిరాజ్ నిషా, స్థానిక హైస్కూలు విద్యార్థి నరసింహాచార్యులు, వక్తృత్వం పోటీలలో స్థానిక హైస్కూలు విద్యార్థులు షర్మిళ, నరసింహాచార్యులు నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డి.టి. తాతాచారి, సీనియర్ అసిస్టెంట్ బంగారు పాప, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్.ఆచార్యులు, టి.వి.రమణ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యోగా తరగతులు

నక్కపల్లి, జనవరి23, ప్రభాతవార్త



స్థానిక మండలంలో పెదబోదుగల్లం హైస్కూలులో ప్రముఖ యోగా టీచర్ దవరశింగి రాంబాబు ఆధ్వర్యంలో యోగా తరగతులను నిర్వహించారు. పాఠశాల హెచ్.ఎం.చోడిశెట్టి సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ తరగతులను నేటినుండి పదిరోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. యోగా టీచర్ రాంబాబు, తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు విద్యార్థుల మానసిక స్థాయికి అను గుణంగా వివిధ ఆసనాలను సులభమైన పద్ధతిలో నేర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంనుండే పిల్లలు యోగాసనాలను నేర్చుకోవడంవలన చక్కటి ఆరోగ్యం కలుగుతుందన్నారు. తాడాసనం, గోముఖాసనం, పవనముక్తాసనం, భుజంగాసనంలతోపాటు ప్రాణాయామంపై శిక్షణ నిచ్చారు. పిల్లలనుండి మంచి స్పందన లభించిందన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.ఫల్గుణరావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర మహిళా నేత అనితమ్మను సత్కరించిన టిడిపి, జనసేన నాయకులు



నక్కపల్లి, జనవరి 23, ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బ్యూరో సభ్యురాలు మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత మండలంలోని ఉద్దండపురం గ్రామ పర్యటనలో భాగంగా టిడిపి జనసేన నాయకులు స్వాగతం పలికారు. మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో ఆమెను ఆంజనేయ స్వామి తీర్థం సందర్భంగా ఘనంగా సత్కరించారు. ముందుగా స్వామివారిని అనితమ్మ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఆమెని సత్కరించిన వారిలో జనసేన పార్టీ నాయకులు పేకేటి రాజారావు, మాజీ సర్పంచ్ పొడగట్ల వెంకటరమణ, దివానం పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరమణ గోవిందుతోపాటు వైబోయిన వెంకటరమణ, అయినంపూడి అప్పలరాజు, వెలగ శ్రీనివాసరావు, నానేపల్లి రాఘవులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు...

నక్కపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



పాయకరావుపేట నియోజకవర్గంలో టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పొలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత నాయకత్వంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని పెద్ద తీనార్లతోపాటు పలు గ్రామాల్లో పుట్టినరోజు వేడుకలను నిర్వహించగా ఉద్దండ పురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలని నారా లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. జిల్లా మండల పార్టీ నాయకులు గింజల లక్ష్మణరావు, వైబోయిన వెంకటరమణ, పొడగట్ల వెంకటరమణ, దివాణం, అయినంపూడి అప్పలరాజు, తుమ్మల శ్యాం కిషోర్, గింజల శ్రీనివాసరావు, నానేపల్లి రాఘవులు, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరమణ, గోవిందు ఉన్నారు.

## విద్యకు పెద్దపేట: వీసం నానాజీ



నక్కపల్లి, జనవరి 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యకు పెద్దపీట వేసింది ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని దేశంలో ఎక్కడా లేనివిధంగా విద్యాలయాలను కార్పొరేట్ విద్యాలయాల దీటుగా తీర్చిదిద్దారని మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ అన్నారు. నక్కపల్లి కేజీబీవీ హైస్కూల్లో ట్యాబ్‌లను ఆయన చేతుల మీదుగా మంగళవారం ప్రిన్సిపాల్ సలీం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు పలు ఉపాధ్యాయులు వార్డు సభ్యులు గొడుగుల బంగార్రాజు, అల్లాడ కొండబాబు ఉన్నారు.

## పోరాడి రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపించిన అంగన్వాడీలు



### సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్

వి.ఆర్.పురం, జనవరి 23, ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ, 43 రోజుల పాటు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేసిన పోరాటం రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపించిందని సిపిఎం జిల్లా కార్యాదర్శి బొప్పిన కిరణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించేందుకు చర్చల అనంతరం అంగీకరించిన విషయం విధితమే. దీంతో మంగళవారం మండల కేంద్రం రేఖపల్లిలో అంగన్వాడీలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం రంప చోడవరం జిల్లా కార్యాదర్శి బొప్పిన కిరణ్, సిఐటియు జిల్లా కార్యాదర్శి పల్లపు వెంకట్, సిఐటియు జిల్లా సహాయ కార్యాదర్శి పూనెం సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిద్రాహారాలు మాని, పండగలు పబ్బాలు వదులుకొని వీరోచిత పోరాటం చేశారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరించి, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి పాటు పడాలన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, పోరాడి ప్రభుత్వం మెడలు వంచిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మహిళలకు వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు సున్నం రంగమ్మ, జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, మండల కార్యదర్శి ముసురు రాజేశ్వరి, సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, ఆ పార్టీ మండల నాయకులు పంకు సత్తిబాబు, గుండెపూడి లక్ష్మణరావు, నాలారపు ప్రకాష్‌రావు, కమ్మచిచ్చు సత్యనారాయణ, చేరపు తాతబాబు రెడ్డి, పిఎన్ఎం కమిటీ నాయకులు సి.హెచ్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ పర్యటన జయప్రదం చేద్దాం



నక్కపల్లి, జనవరి 23, ప్రభాతవార్త

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఉత్తరాంధ్ర పర్యటన జయప్రదం చేద్దామని పిసిసి నాయకులు బూర్తి ఏసు మంగళవారం పిలుపునిచ్చారు. పిసిసి అధ్యక్షురాలుగా బాధ్యతలు చేపట్టిన అనంతరం 24న బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు అనకాపల్లి నూకాలమ్మ గుడి దగ్గర లక్ష్మీ గ్రాండ్ ఫంక్షన్ లో జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశానికి రానున్నారని, ఈ సమావేశాన్ని జిల్లా పార్టీ నాయకులు, ఆయా నియోజకవర్గాలకు చెందిన పార్టీ శ్రేణులు జయ ప్రదం చేయాలని కోరారు. ఉత్తరాంధ్రలో పర్యటనలో భాగంగా ఇక్కడికి వస్తున్నా రని అన్నారు. పార్టీ మండల నాయకులు గోవిందు, ప్రసాదల సత్యనారాయణ, బంగారి ఉన్నారు.

# అంబరాన్నంటిన 'అంగన్వాడీ'ల సంబరం..!

**విధుల్లో చేరిన వర్కర్లు,హెల్పర్లు-కేక్‌కట్‌చేసి,బాణాసంచా కాల్చి ఆనందం**

కొయ్యూరు, జనవరి23, ప్రభాతవార్త



అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్ల సంతోషానికి అవధుల్లేకుండా పోయింది. 42రోజులుగా వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్న తమపట్ల ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించిందంటూ, తమ పోరాటం ఫలించిందంటూ సంబరాలు చేసుకున్నారు. కేక్‌కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. బాణాసంచా కాల్చి హడావుడిచేసారు. తామంతా విధుల్లో చేరుతున్నట్లు స్థానిక ఐసిడిఎస్ కార్యాలయ అధికారులకు లేఖ అందించారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో అంగన్వాడీలు ఆనందంతో చేసిన డ్యాన్సులు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సిఐటియునేతలు వై.అప్పలనాయుడు, ఎస్.సూరిబాబు, అలాగే అంగనవాడి వర్కర్లు,హెల్పర్ల యూనియన్‌నేతలు జి.అచ్చియమ్మ, ముత్యాలమ్మ తదితరులు మాట్లాడుతూ-న్యాయమైన డిమాండ్లతో సిఐటియు నేతృత్వంలో తాము 42రోజులుగా చేస్తున్న పోరాటానికి ఫలితం లభించిందన్నారు. తమ ఆందోళనపట్ల సానుకూలంగా వ్యవహరించిన ప్రభుత్వపెద్దలకు, అలాగే ఉద్యమకాలంలో తమకు మద్దతు తెలిపిన వివిధ రాజకీయ, ప్రజాసంఘాల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. తమ డిమాండ్లు నెరవేర్చినందుకు తమకు ఆనందంగా ఉందని, ఈ ఉత్సాహం. ఉత్తేజంతో విధులను మరింత సక్రమంగా నిర్వర్తిస్తూ అంగన్వాడీ సేవలను లబ్ధిదారులకు సకాలంలో అందిస్తామని తెలిపారు. పలువురు అంగనవాడి వర్కర్లు, మినీఅంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.



# 'కృషి'ఉంటే రుషులవుతారు..మహాపురుషులవుతారు..!

**నిరుద్యోగయువతకు గ్రూప్2 మెటీరియల్‌పంపిణీలో వక్తలు**

కొయ్యూరు, జనవరి23, ప్రభాతవార్త



'కృషి ఉంటే మనుషులు రుషులవుతారని, మహా పురుషులవుతారని' ఓ మహాకవి చెప్పిన సత్యాన్ని గుర్తించి ప్రతీఒక్క నిరుద్యోగి నిరాశకు లోనవకుండా ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడంతోపాటు నిరంతర కృషిచేస్తే ఉన్నత ఉద్యోగాలను సాధించివచ్చునని ఎంపిపి బదుగు రమేష్, తహశీల్దార్ తిరుమలరావు, మంప ఎస్‌ఐ లోకేష్‌కుమార్, ఎఎస్ఒ చైతన్య అభివర్ణించారు. గతకొంతకాలంగా వివిధ రూపాల్లో సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్న మండలంలోని కొయ్యూరుకుచెందిన రెవెన్యూఅధికారి దుమంతి సత్యనారాయణ సమకూర్చిన గ్రూప్2 పరీక్షల మెటీరియల్‌ను కొయ్యూరు బాయ్స్2 గిరిజనసంక్షేమ బాలుర ఆశ్రమపాఠశాలలో మంగళవారం 35మంది నిరుద్యోగ యువతీయువతకు అందించారు. ఈ సందర్భంగా అతిధుల తరువాత సేవాతత్పరుడు దుమంతిసత్యనారాయణ మాట్లాడుతూ-గత13 సంవత్సరాలుగా గిరిజన ప్రాంతంలో తాను వివిధ సేవాకార్యక్రమాలు చేస్తున్నానని, అయితే తాత్కాళిక అవసరాలలు తీర్చడంకంటే నిరుద్యోగయువతకు ఏదోఒక సాయం అందిస్తే వారు జీవితంలో నిలదొక్కుకునే అవకాశముంటుందని భావించి, గ్రూప్2 పరీక్ష రాయనున్న గిరిజన నిరుద్యోగయువతకు స్టడీమెటీరియల్ అందించాలని భావించి, తన సన్నిహితులు గిరిజాగృతి అసోసియేషన్ అధ్యక్షులు మోరి సింహాచలంను సంప్రదించానని, అతని చొరవతో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డిఐజి గుడిసె బాలకృష్ణ సహృదయంతో తన తండ్రి క్రీ.శే.గుడిసె కృష్ణారావు జ్ఞాపకార్ధం గ్రూప్2 స్టడీమెటీరియల్ అందించారని వివరించారు.కాగా గ్రూప్2 ప్రిలిమినరీ పరీక్షలు ఉత్తీర్ణతపొందిన యువతకు, మెయిన్స్ ప్రిపేర్ అయ్యేందుకువీలుగా స్టడీమెటీరియల్ సమకూర్చుతానని హామీఇచ్చారు. నిరుద్యోటగ యువత నిరుత్సాహానికి, నిస్సహాయతకు, నిట్టూర్పులకు తావులేకుండా కృషి,పట్టుదలతో చదివి, గ్రూప్2 పరిక్షల్లో ఉత్తీర్ణులవ్వాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఈశ్వర్రావు, హెచ్‌డబ్ల్యుఒ దుమంతివేణు, తదితర ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాబోయేకాలానికి కాబోయే'నేత' లోకేష్'

**జన్మదినవేడుకల్లో జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్**

కొయ్యూరు, జనవరి23, ప్రభాతవార్త



రాబోయే కాలానికి కాబోయే నేత నారాలోకేష్ అంటూ టిడిపినేత, జిసిసిమాజీచైర్మన్ ఎంవివిప్రసాద్ అన్నారు. మంగళవారం మండలం లోని కొయ్యూరులో టిడిపి నేతలు, కార్యకర్తలు లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా కేట్‌కట్‌చేసిన ఎంవివిప్రసాద్ మాట్లాడుతూ-పాదయాత్రచేసి, ప్రజలకు హామీలిచ్చి యువతీయువకులకు నేనున్నాంటూ భరోసానిచ్చి లోకేష్ చరిత్ర సృష్టించారన్నారు. టిడిపిలో ఛరిష్మాగల నేతగా లోకేష్ అనతికాలంలో ఎదిగారన్నారు.కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, మేడిబోయినచిన్నా, మాకాడబూర్గులయ్య, మొట్టడం వీరయ్యదొర, అనిశెట్టినాగేశ్వర్రావు, వాసంరాము, ఉబ్బలరాజేష్, కూనిశెట్టి మల్లికార్జునరావు, కె.దేవుడమ్మ, సాలపురెడ్డి వరాలమ్మ, బచ్చులిబోడమ్మ తదితర కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్యంపై యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధకనబర్చాలి

జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త



విద్యార్థుల ఆరోగ్యంపై యాజమాన్యాలు ప్రత్యేక శ్రద్ధక ొనబర్చాలని ఎపిఎస్సీపిసిఆర్ సభ్యులు డా.గొండుసీతారాం పిలుపు నిచ్చారు. ఎంవిపి కాలనీలోని శాంతినికేతన్ పాఠశాల ఆవరణలో మంగళవారం విద్యార్థులకు పాఠశ్శాల జమాన్యం, ఐలాస్‌మెట్టరైన్‌బో చిన్న పిల్లల ఆసుపత్ర,రామ్‌నగర్ వాసన్ ఐకేర్ ఆసుపత్రి, కిడ్స్ డెంటల్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించిన ఉచిత వ్యై శిబిరాన్నిసీతార చేతుల మీదుగా ప్రారంభించారు. ఆరోగ్యకర ప్లిల నమసమాజాన్ని స్థాపించేందుక స్కూల్‌యాజమాన్యాలు పిల్లల వ్యాధుల నిపుణులైన వైద్యుల పర్యవేక్షణలో విద్యార్థులనుదృష్టిలో ఉంచుకుని వ్యయప్రయాసలతో కూడుకున్నఇటువంటి వైద్య శిబిరాలునిర్వహించడం హర్షణీయమన్నారు. పాఠశాలడైరెక్టర్లు కె.సాయిచంద్రిచవి. షణ్ముఖ రావులుమాట్లాడుతూ బాలల హక్కులు వారి సంక్షేమంపై తమ పాఠశాల నిరివరామ ప్రాధాన్యతనిస్తుందన్నారు.ఈ శిబిరంలో పిల్లల వైద్య రంగంలో నిష్ణాతులైన వైద్యఉ డాక్టర్ పివివి. లక్ష్మణసాయి,యూనిట్ ఇన్‌చార్జ కె.ప్రసద్, డాక్టర్.ఎన్.రాధికా గౌతమ్, కటి వ్యాధి నిపుణులు పాల్గొన్నారు.





రాములవారి ఉత్సవంలో శ్రీభరత్ అయోధ్యలో నూతన రామ మందిరంలో శ్రీరాములవారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా వైజాగ్ ప్రొఫైల్స్ వారు విశాఖ గ్రీన్ సిటీలోని శ్రీ వైభవ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంనందు ఏర్పాటు చేసిన రాములలవారి ఉత్సవంలో పాల్గొనడం జరిగింది. విశాఖపట్నం, ప్రభాతవార్త

# అయోధ్యలో బాలరాముని ప్రతిష్టకోసం ప్రత్యేక పూజలు

జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త

అయోధ్యలో బాలరాముని ప్రతిష్టా కార్యక్రమం సందర్భంగా విశాఖపట్నం వన్‌టౌన్‌లో గల కన్యకా పరమేశ్వరి ఆలయంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భాగంగా ఉదయం సీతారాముల ప్రత్యేక పూజా కార్యక్రమం, అష్టోత్తర కలశాభిషేకం, అర్చన, హారతి, హనుమాన్‌చాలీసా పారాయణం, శ్రీరామభజనవంటి కార్యక్రమాలు దేవాయ ఆస్థాన ప్రధాన పురోహితులు ఆర్‌బిటి కుమార్ శర్మ నేతృత్వంలో జరిపించారు. భక్తులందరికి మహా ప్రసాద వితరణ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. దేవాలయ సంఘం అధ్యక్షులు ఆలెశెట్టి దినకర్, కార్యదర్శి గ్రంధి రామకృష్ణారావు, కోశాధికారి నుగ్గు శివకుమార్ భక్తులు పాల్గొన్నారు. ఈప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణ కమిటీచైర్మన్ దుర్గాపోమేశ్వరరావు మాట్లాడుతూ అయోధ్యలో రామాలయనిర్మాణం అనేది భారతీయుల 500 సంవత్సరాల కల ఈ రోజు నెరవేరిందన్నారు.

# అద్వితీయమైన చక్కదనం, ఆవిష్కరణల కలయిక లెక్కో క్యాసినా

జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త



విశ్వాన్త ఇటాలియన్ మాడ్యులర్ కిచెన్స్అండ్ వార్డ్‌రోబ్స్ డిజైన్సు లెక్కో క్యాసినా బిజినెస్‌హెడ్ త్రిభల్ దేవాంగ మంగళవారం రామాటాకీస్ సమీపంలో గల కార్యాలయంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ మహోన్నత మైనన ఇటాలియన్-ప్రేరేపిత మాడ్యులర్ కిచెన్లు వార్డ్రోబ్ సంస్థ లెక్కో క్యాసినా విశాఖలో వైభవంగాప్రవేశించడానికి సిద్ధమవుతున్నందున మీ నివాస ప్రాంగణాలను ఆధారంగా మార్చడానికిసిద్ధంగా ఉండాలన్నారు. ఇది అద్వితీయమైన చక్కదనం,ఆవిష్కరణల కలయకను పరిచయం చేస్తుందన్నారు. తమ కంపెనీ లక్ష్మీస్‌రాయల్ ప్లాజాపక్కన ఉన్న సౌందర్య ఆకర్షణను సంపూర్ణంగా పూర్తిఏపి అసాధారణమైన డిజైను ప్రదర్శిస్తున్నామన్నారు.ప్రతి భారతీయ కుఉంబానికి అసాధారణమైన ఆనందాన్ని అందిస్తూ,దేశం అంతటా కార్యకలాపాలను నిర్వహించాలన్నదే మా ఆకాంక్ష అన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయాలు

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించే నిమిత్తం బుధవారం నాడు ఆశీలమెట్ట సెక్షన్ ఆఫీస్ పరిధిలో 22కెవి డైరీ ఫారం ఫీడర్, 33కేవి నక్కవానిపాలెం సిరిపురం ఫీడర్ విద్యుత్ మరమ్మత్తులు, చెట్టు కొమ్మలు, ట్రిమ్మింగ్ చేయు నిమిత్తం ఈక్రింది పేర్కొన్న ప్రాంతాలలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుంది. ఏ ఎస్ ఆర్ నగర్, వోల్వో ఆఫీస్ క్షత్రియ కళ్యాణ మండపం అల్లూరి సీతారామరాజు స్టాచ్యూ, రాకెట్ పార్క హిల్ వ్యూపార్క్, అభయాంజనేయ స్వామి టెంపుల్, బిజెపి పార్టీ ఆఫీస్, హెచ్చిఎఫ్సి బ్యాంక్ఎస్ఎఫ్ ఎస్ స్కూల్ సాయిబాబు టెంపుల్ ఎన్నారై హాస్పిటల్ వెనుక , టిపిటి కాలనీ ఎన్బిఎం లా కాలేజ్, వుడా కాంప్లెక్స్, ఆర్ అండ్ బి క్వార్టర్స్, సీతమ్మధార తదితర ప్రాంతాలు విద్యుత్ సరఫరాలలో అంతరాయలు వుంటాయని ఈఈ జోన్-1 విశాఖపట్నం, బి.సింహాచలం ఒక ప్రకటనలో తెలిపారు.

# 25న శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో మాన్యుసూక్త హోమం



విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

నగర మెయిన్ రోడ్డు నందు పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 25న ఉదయం 9గంటల నుంచి గురువార పౌర్ణమి సందర్భంగా మాన్యుసూక్త హోమం నిర్వహించబడును.ఈసందర్భంగా ఈపూజ రుసుము 516/-రూపాయలు సదరు హోమం ప్రతి నెల పౌర్ణమి తిథినాడు జరుగును అని, ఈ హోమం ఫలితం నరగోషా, శత్రుగోషా, ఋణబాధ, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగును అని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నధరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# మునగపాక మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు

మునగపాక, జనవరి 23, ప్రభాతవార్త



తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మండల కేంద్రమైన మునగపాక టీడీపీ కార్యాలయంలో మండల నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ మండల పార్టీ అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మునలినాయుడు, నియోజకవర్గం తెలుగు అధ్యక్షులు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇంచార్జిలు రాజశేఖర్ మొల్లేటి సత్యనారాయన అనకాపల్లి తెలుగు జిల్లా రైతు కార్యదర్శి మళ్ల వరాహ నర్సింగరావు ఆడారి జనార్ధన్ కర్రీ రాము నాగేశ్వరారవు, మొల్లి వెంకీనాయుడు, దాడి శ్రీను, బొడ్డేడ రాము, ఆడారి అబ్బాయినాయుడు, కాండ్రేగుల నూక అప్పారావు, బొడ్డేడ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు లోకేష్ అభిమానులు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రీన్‌బెల్ట్ ప్రాంతాన్ని పరిశీలించిన జివియంసి అధికారులు

**చెట్ల నరికిన వారిపై చర్యలు తప్పవు.. ఉద్యానవనం జివియంసి అధికారి చక్రవర్తి**

ఆరిలోవ, జనవరి 23, ప్రభాతవార్త



స్థానిక 12వ వార్డు నేతాజీనగర్ లలితాదేవి ఆలయం ఎదురుగా ఉన్న గ్రీన్ బెల్ట్‌లో కొందరు వారు స్వార్థం కోసం ఎన్నో సంవత్సరాలుగా ఉన్న పచ్చని చెట్లను నరికివేయడంతో మంగళవారం జివియంసి ఉద్యానవనం అధికారులు అక్కడకు చేరుకొని గ్రీన్ బెల్ట్ ప్రాంతాన్ని పరిశీలించారు. చెట్లను నరికిన వారి వివరాలను స్థానికులకు అడిగితెలుసుకున్నారు. మరిన్ని వివరాలు సేకరించి జోనల్ కమిషనర్‌తో పాటు టౌన్ ప్లానింగ్ ఏసీపీకు తెలియజేశామని, అదేవిధంగా చెట్ల నరికిన వారిపై అపరాధ రుసుము విధించనున్నట్లు తెలిపారు. స్థానికంగా ఉంటున్నట్టువంటి ఇద్దరు వ్యక్తులు కారణంగా గ్రీన్‌బెల్ట్‌లో చెట్లను నరికినట్లు సమాచారం.

# ఆంధ్రరాష్ట్రాభివృద్ధి వైఎస్ షర్మిలకు కనిపించలేదని అనడం హాస్యాస్పదం

జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి రాష్ట్రాన్ని పాలించిన ఈ నాలుగు సంవత్సరాల తొమ్మిది నెలల కాలంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి, వర్ధంతి వేడుకలకు మినహా ఏ రోజు ఆంధ్రప్రదేశ్‌లో అడగుపెట్టని మీరు ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి జరగలేదని ఎపి పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆడిన మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని రాష్ట్ర క్రిస్టియన్‌మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డా.జాన్‌వెస్లీ పేర్కొన్నారు. మంగళవారం లలితా నగర్‌లోని ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఓటుహక్కు లేని మీరు, ఇల్లుఏని మీరు ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మాట్లాడడం విడ్డూరంగాఉందన్నారు. ఆకలితో ఉన్నవాడికే రాజ్యాధికారంలో సింహభాగం అందించి ఘనత వైఎస్ జగన్మోహనరెడ్డికే దక్కుతుందన్నారు.ఆయన పరిపాలనకు ప్రాతం, మతం, కులం అడ్డుకాకూడదని విశ్వసీయత, నమ్మక, పారదర్శకత, నిజాయతీ, స్వచ్ఛమైన పాలనతో అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా రరెండు లక్షల 46 వేలకట్ల రూపాయలతో రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు సంక్షోన్నిఅందించడం మీ కంటికి కనిపించలేదా అని డా.జాన్‌వెస్లీ ప్రశ్నించారు.

# చిన్నారులకోసం ప్రోటీన్ ఆవశ్యకతను తెలిపిన స్నేహ

జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త

ఎదుగుతున్న చిన్నారుల కోసం ప్రోటీన్ యొక్క ఆవశ్యకతను నటి స్నేహా వెల్లడించారు. జైడస్ వెల్నెష లిమిటెడ్‌క చెదిన ప్రముఖ హెల్త్‌ఫుడ్ డ్రింక్ కాంప్లాన్, దక్షిణ భారత నటి స్నేహాతో తమ నూతన ప్రచారం 'ఐయమ్‌కంప్లాన్ బాయ్/గర్ల్‌ను ప్రారంభించింది. కొత్త కమ్యూనికేషన్‌లో స్నేహా ఎదుగుతున్న పిల్లల కోసం ప్రోటీన్ ఆవశ్యకత తెలియచేసారు.పిల్లల ఆరోగ్య ఆహర పానీయాలకంటే 63 శాతం ఎక్కువ ప్రోటీన్‌ను కిగ్గి కాంప్లాన్‌ను ఉత్తమ పరిష్కారంగా సిఫార్సు చేస్తున్నారు. సేవీహదక్షిణాధి ప్రాతాల్లో బ్రాండ్ యొక్క నూతన కథనాన్ని వివరించనునానరని కాంప్లాన్ కొత్తగా ప్రారంభించి ప్రచారం గురించి డస్ వెల్నెస్ సిఇఒ తరుణ్ అరోరా తెలిపారు. పిల్లల రోవారీప్రటీన్అ సరాలనుత్తీఆనికి రోజువరీఆహారంఎల్లప్పుడుు సరిపోదని స్నేహా తెలిపారు.కాంప్లాన్‌లో 34 ముఖ్యమైన పోషకాలతోపాటు పిల్లల ఆరోగ్య ఆహరపానీయల ఏ మినననగా 63 శాతం ఎక్కువ ప్రోటీన్ ఉందన్నారు.

# ప్రయాణీకులతో యోగక్షేమాల గురించి ఆరా తీసిన వైఎస్ షర్మిల

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత వైఎస్ షర్మిలారెడ్డి మొదటిసారిగా ప్రజల్లోకి వెళుతున్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా మంగళవారం శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్చాపురం చేరుకున్నారు. ఈసందర్భంగా ప్రజలతో మమేకమవుతూ బస్సు ప్రయాణం చేశారు. ప్రయాణికులతో ముచ్చటిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఇలా పలాస నుంచి ఇచ్చాపురం వరకు ఆమె బస్సు ప్రయాణం చేశారు. షర్మిలతో పాటే ఏఐసిసి ఏపీ ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్, మాజీ ఏసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రఘువీరారెడ్డి, తదితర కాంగ్రెస్ నాయకులు కూడా బస్సులో ప్రయాణించారు.

# బీజేపీ రాజకీయ లబ్ధి కోసమే అయోధ్య వేడుకలు

**-టీడీపీ అధినేత చంద్రబాబు గ్రౌండులో లేరు -ఏపీ ప్రజలంతా కాంగ్రెస్ వైపే చూస్తున్నారు-కాపులు కూడా కలిసి రావాలి, చిరంజీవికి అదే చెప్పాను-విశాఖలో మాజీ ఎంపీ చింతా మోహన్ వ్యాఖ్యలు**

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



అయోధ్యను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం సబబు కాదు అని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మాజీ మంత్రి చింతా మోహన్ పేర్కొన్నారు. ఆయన మంగళవారం డాబాగార్డెన్స్ లో గల విజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో పేదరికం, ధరల పెంపు, నిరుద్యోగం వంటి సమస్యలు విలయ తాండవం చేస్తున్న నేపధ్యంలో బదులు బీజేపీ అయోధ్య ను ఉపయోగించుకుని రాజకీయాలు చేస్తుందని మండి పడ్డారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు. బ్లాక్ మనీ నుంచి ప్రతి కుటుంబానికి 15లక్షలు ఇస్తామన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రను అస్సాంలో అడ్డుకోవడం దురదృష్టకరం రాష్ట్రంలో అంగన్ వాడి హెల్పర్లు పై దమన కాండ అమానుషమని ఏపీ రాజకీయాల్లో ఒక్కసారిగా పేను మార్పులు వచ్చాయి పేద ప్రజల్లో పరివర్తన కనిపిస్తుంది ప్రజలకు నవరత్నాలు కూడు గూడు ఇవ్వడం లేదు అని ఆక్షేపించారు. ఎస్సీ,ఎస్టీ కార్పొరేషన్ రుణాలు ఇవ్వడం లేదు అని విమర్శించారు. ఏపీలో అంటరానితనం ఇంకా మాసిపోలేదు రాష్ట్రంలో క్రైస్తవులు పరిస్థితి అధ్వానంగా తయారైంది అని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, జాతీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపడం సంతోషంగా ఉందనిఅన్నారు. కాపులు రిజర్వేషన్లు రాజ్యాధికారం కావాలి అంటే కాంగ్రెస్ వైపు రావాలి అని పిలువు ఇచ్చారు. మెగాస్టార్ చిరంజీవి కాంగ్రెస్‌లోనే ఉన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడ గ్రౌండ్‌లో లేరు అని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రేసులో మూడవ స్థానంలో ఉన్నారన్నారు. స్వంత చెల్లిని సర్దుబాటు చేసుకోలేక పోయారు అని ఎద్దేవా చేశారు. షర్మిల మీద సోషల్ మీడియాలో అవాస్తవాలు పట్ల అసహనం వ్యక్తం చేశారు. వచ్చే ఎనిన్కల్లో ఏపీలో 130అసెంబ్లీ స్థానాలు 20ఎంపి స్థానాలు గెలుస్తాం అని ధీమా వ్యక్తం చేశారు. షర్మిల రాకతో కాంగ్రెస్ బలం పెరిగిందన్నారు ప్రత్యేక హోదా ఫైలు మీద తొలిసంతకం మహిళలకు ఉచిత బస్, రూ. 500కే గ్యాస్ సిలిండర్ వంటి హామీలతో కాంగ్రెస్ మేనిఫెస్టో వుంటుంది అని స్పష్టం చేశారు మీడియా సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ లీడర్ న్యాయవాది గారా సూర్యారావు పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**-టీడీపీ నాయకులు బుద్ధ నాగజగదీష్**

అనకాపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగజగదీష్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా పేదలకు 500మందికి చీరల పంపిణీ కార్య క్రమానికి ముఖ్య అతిధులు గా అనకాపల్లి ఇంచార్జ్ పీలా గోవంద సత్యనారాయణ జనసేన అనకాపల్లి నియోజకవర్గం ఇన్చార్జి పరుచూరి భాస్కర్ రావు తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్ పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కె కె వి ఏ నారాయణరావు, పాల్గొన్న సమావేశానికి కారా ్యలయం కార్యదర్శి బొలిశెట్టి శ్రీనివాసరావు, అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య నాయకులు సమక్షంలో నాగ జగదీష్ 41కేజీల కేక్‌ను కట్టింగ్ చేసి లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నాయకులకు కేకును తినిపించి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం మాజీ శాసనసభ్యులు గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో ప్రజల అభిమానాన్ని పొందిన యువ నాయకుడని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి పరుచూరి భాస్కర్ రావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడుతూ అభివృద్ధిలో 20 ఏళ్ళు వెనక్కి పోయిందని అందకఏ జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ చంద్రబాబు కలయికతో ఈ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి పరిపాలనలో రాక్షస పరిపాలన సాగిందని ఈ రాక్షస పాలనకు చరమగీతం పాడటానికి అన్ని వర్గాల ప్రజలు ఏకమై ఈ నిరంకుసుడ్ని సాగనంపాలని అన్నారు. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగ జగదీష్‌రావు మాట్లాడుతూ తండ్రికి తగ్గ తనయుడిగా యువనాయకుడు రాష్ట్ర వ్యాప్తంగా యువగళం పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకున్నారని త్వరలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజా సంస్థలు పరిష్కరించడానికి యువ నాయకుడు నారా లోకేష్ ముందంటారని అన్నారు. ఈకార్యక్రమంలో మాదంశెట్టి నీలాబాబు కొట్ని బాలాజీ కోట్ని రామకృష్ణ దంతులూరి రాజాబాబు కాయల మురళి మల్ల కర్రీ మల్లేశ్వరరావు దొడ్డి జగదీష్ సాలాపు నాయుడు, గుడాల సత్యనారాయణ కాయల ప్రసన్న కోట్ని ఉమా బీశెట్టి హేమ శంకర్ల పద్మలత వేదుల సూర్యప్రభ కొణతాల రత్నకుమారి బొమ్మల దేవి పాల్గొన్నారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

RACPC-1, SBI పరిపాలన కార్యాలయం, బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

**ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం**

ఋణగ్రహీత పేరు : శ్రీకాంత్ వర్మ భూపతిరాజు

| రిజిస్ట్రేషన్ నెం. | కంపెనీ / ఫ్యూయల్ | మోడల్/కలర్ | కిలోమీటర్లు | కనీసపు ధర | ధరావత్తు |
|---|---|---|---|---|---|
| AP 31 EF 0137 | i20 SPORTZ CRDI BSIV DIESEL | 2017/P WHITE | 153068 | రూ. 4,00,000/- | రూ. 40,000/- |

ఇ-వేలం తేది మరియు సమయం : 08-02-2024 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 12.00 గం॥ల వరకు

బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం : 07-02-2024 సా॥ 04.00 గం॥లకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) కారును "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 5) తేది. 24-01-2024 నుండి 07-02-2024 వరకు బ్యాంక్ పనివేళలలో ప్లాట్ నెం.218, రోడ్డు నెం.5, శివ సాయి హైట్స్, గాజులరామారం, హైదరాబాద్ వద్ద తనిఖీ చేసుకోగలరు. వాహనము తనిఖీ కొరకు సంప్రదించవలసిన నెంబరు: 95532 04444, 96188 42233. 6) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ ఎమ్ఎస్‌టిసి లిమిటెడ్ యొక్క వెబ్‌పోర్టల్: https://www.mstcecommerce.com/auctionhome/ibapi, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 033-22901004ను సంప్రదించండి.

తేది : 23-01-2024, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, SBI, RACPC-1, విశాఖపట్నం



**YES BANK యస్ బ్యాంక్ లిమిటెడ్**

రిజిష్టర్డు ఆఫీస్ : యస్ బ్యాంక్ లిమిటెడ్, యస్ బ్యాంక్ హౌస్, ఆఫ్ వెస్టరన్ ఎక్స్‌ప్రెస్ హైవే, శాంతాక్రజ్ ఈస్ట్, ముంబాయి-400055.

**స్వాధీనతా ప్రకటన (రూల్ 8(1) క్రింద) (స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలంగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువుకోవలసిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ యస్ బ్యాంక్ లిమిటెడ్, అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నోటీసులో పేర్కొన్న దిగువ తెలిపిన బకాయిలను సదరు నోటీసులు అందిన తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీతలు/హామీదారులను కోరుతూ క్రింద తెలిపిన డిమాండ్ నోటీసులను జారీచేసినారు.

ఋణగ్రహీతలు/ హామీదారులు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ నోటీసుల ద్వారా ఋణగ్రహీతలకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్‌లో 9తో చదివే సదరు యాక్టులోని సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు.

సాధారణ ప్రజానీకానికి ముఖ్యముగా ఋణగ్రహీతలకు / హామీదారులకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తులతో ఎవ్వరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తులకు సంబంధించిన ఎట్టి లావాదేవీలైనను దిగువ తెలిపిన విధంగా యస్ బ్యాంక్ లిమిటెడ్, వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

శ్రీ శివలంక జోసెఫ్ (ఋణగ్రహీత) మరియు శ్రీమతి శివలంక ఎస్తేర్ రాణి (సహ-ఋణగ్రహీత)
ఋణ ఖాతా నెం.: Loan Account No.AFH004600638656 and restructured Loan Account No.AFH004600883083
13(2) సెక్షన్ క్రింద డిమాండ్ నోటీసు తేది : 25.09.2023
బకాయి మొత్తం : (రూ.): తేది.25.09.23 నాటికి రూ.32,29,740/- (అక్షరాలా ముప్పై రెండు లక్షల ఇరవై తొమ్మిది వేల ఏడు వందల నలభై రూపాయలు మాత్రమే)
స్వాధీనత తేది : 19.01.2024.
తనఖా ఉంచిన ఆస్తుల వివరములు : ఆంధ్రప్రదేశ్, పెందుర్తి జిల్లా రిజిస్ట్రేషన్, గ్రేటర్ విశాఖపట్నం పరిధిలోని చినముష్కిద్వాడ, వెంకటాద్రి నగర్ దగ్గర, సుజాత నగర్ నందు, సర్వే నెం.182/2లోని పట్టా నెం.586, వుడా అప్రూవ్ లేఅవుట్ ఎల్‌పి నెం.2/95, ప్లాట్ నెం.76లో 474 చ॥గ॥లలోని అవిభాజ్యపు వాటా భూమి 33.98 చ॥గ॥ లేదా 28.41 చ॥మీ॥ల విస్తీర్ణంలోని బిల్ట్ ఏరియా 950 చ॥అ॥ (కామన్ ఏరియా మరియు బాల్కనీతో కలుపుకుని) మరియు 60 చ॥అ॥ స్టిల్ట్ ఫ్లోర్‌లోని కార్ పార్కింగ్‌తో కూడిన విశ్వం రెసిడెన్సీలోని 4వ అంతస్తు, ఫ్లాట్ నెం.501 యావత్తు ఆస్తికకు హద్దులు ఫ్లాట్‌నకు హద్దులు: ఉత్తరం: ఓపెన్ స్పేస్, దక్షిణం: లిఫ్ట్ కారిడార్ మరియు ఫ్లాట్ నెం.502, తూర్పు: ఓపెన్ స్పేస్, పడమర: ఓపెన్ స్పేస్. మొత్తం భూమినకు హద్దులు : ఉత్తరం: 40 అ॥ రోడ్డు, దక్షిణం: శ్రీరామాలయం కాంపౌండ్ వాల్, తూర్పు: ప్లాటు నెం.78, 79 & 80, పడమర: ప్లాట్ నెం.75.

ఇందుమూలంగా తమరికి తెలియజేయునది ఏమనగా సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13(8) ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన అన్ని బకాయిలు, కాస్ట్స్, చార్జీలు మరియు వ్యయాలను కలుపుకొని సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా అయిన అన్నిరకాల ఖర్చులను కలుపుకొని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయిని ఒకవేళ బహిరంగ ప్రకటన/టెండర్/ ప్రయివేట్ ఒప్పందంకు సంబంధించిన నోటీసు ప్రకటన తేదీ కంటే ముందుగా ఒకవేళ బకాయిలను తిరిగి చెల్లించినట్టయితే సెక్యూర్డ్ ఆస్తిని ఎట్టి పరిస్థితుల్లో విక్రయించడం జరగదు లేదా బదిలీ చేయబడదు మరియు ఆ సెక్యూర్డ్ ఆస్తికి సంబంధించి బకాయిలను రాబట్టుకునే క్రమంలో ఎటువంటి తదుపరి చర్యలు తీసుకోబడవని తెలియజేయడమైనది.

తేది : 19.01.2024, స్థలం : విజయవాడ సం/-(అధీకృత అధికారి), YES బ్యాంక్ లిమిటెడ్

# విశిష్ట రైల్ పురస్కార్ అవార్డు గ్రహీతలతో డిఆర్ఎం సంభాషణ




జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త

డివిజనల్‌రైల్వే మేనేజర్ సౌరభ్‌ప్రసాద్ విశిష్ట్ రైల్ పురస్కార్-2023 వాల్తేరు డివిజన్ అవార్డుగ్రహీతలు, సమర్థత షీల్డ్స్, గ్రూప్ అవార్డుల విజేతలతో సంభాషించారు. డివిజనల్ కార్యాలయంలోని ఎడిఆర్ఎం (ఇన్‌ఫ్రా) సుధీర్‌కుమార్ గుప్తా సీనియర్ అధికారుల సమక్షంలో జరిగిన కార్యక్రమంలో వారందరినీ సత్కరించారు. ఈ సంవత్సరం భువనేశ్వర్‌లో జరిగిన రైల్వే వీక్ అవార్డు కార్యక్రమంలో డివిజన్‌లోని 26 మంది సిబ్బందికి విశిష్ట సేవా పురస్కారం లభించింది. డిఆర్ఎం అవార్డు గ్రహీతలతో వారిసాధన, నైపుణ్యాన్నపంచుకోవడం, ఉత్తమ అభ్యాసాలను కొనసాగించే ప్రయత్నాలు, కొత్త కార్యక్రమాలు, అవసరమైన మద్దతు, చేయాల్సిన మార్పులు మొదలైన వాటిపై అభిప్రాయాన్ని తీసుకోవడానికి వారితో సంభాషించింది. అవార్డు గ్రహీతలు తమ అనుభవాన్ని పంచుకున్నారు. భవిష్యత్‌లో కూడా అదే ఉత్సాహాన్ని కొనసాగించాలని వ్యక్తం చేసారు. డిఆర్ఎ వాల్తేరు సౌరభ్‌ప్రసాద్, కెకె లైన్‌లోని మణబార్-జరాతీ సెక్షన్‌లో మిగతా 8లో

# గంటా రాజీనామాకు స్పీకర్ ఆమోదం



విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో రాజ్యసభ ఎన్నికలు జరుగనున్న నేపధ్యంలో తెలుగుదేశం పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చేసిన రాజీనామాను ఆంధ్రప్రదేశ్ స్పీకర్ తమ్మినేని సీతారాం ఆమోదించారు. రెండేళ్ల క్రితం విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యమానికి మద్దతుగా తన ఎమ్మెల్యే పదవికి గంటా శ్రీనివాసరావు రాజీనామా చేయగా... తాజాగా గంటా తన ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లేకుండా పోగా...టిడిపి ఒక శాసనసభ్యుని ఓటును కోల్పోయింది.

# టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు






# జననేత సమావేశం ఏర్పాట్లను పరిశీలిస్తున్న ముత్తంశెట్టి

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈనెల 27వ తేదీ శనివారం నాడు భీమిలి నియోజకవర్గం సంగివలస లో నిర్వహించబోయే ఉత్తరాంధ్ర జిల్లా సమావేశంకి ఏర్పాట్లు ను పరిశీలిస్తున్న మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమావేశం ఏర్పాట్లు ఏ విధంగా నిర్వహించాలి రాకపోకలకు అంతరాయం కలగకుండా అతిధుల వాహనాలకు ఎలా స్థలం కేటాయించాలో సభా ప్రాంగనం ప్రజలకు మౌళిక సదుపాయాలు ఏర్పాట్లు ఎలా చేయాలి ఇలా పలు విషయాలపై ముత్_ంశెట్టి గత రోజుల్లో దిశ నిర్ధేశం చేయడం జరిగింది. భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ అయిన డి రమేష్ సమావేశ ప్రధాన సభా ప్రాంగణం మొదలుకొని ముఖ్యమంత్రి సభా ప్రాంగణంకి రావడానికి అనుకూల మార్గం తోపాటు ట్రాఫిక్ విధానాలు వాహనాలు నిలుపు ప్రాంతాలు ఇలా ప్రతీ ఒక్క విషయం పై ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి క్షుణంగా వివరించడం జరిగిది. అనంతరం ముత్తంశెట్టి శ్రీనివాసరావు వైసీపీశ్రేణులతో మాట్లాడుతూ ఇది అత్యంత ప్రాముఖ్యతతో కూడిన సమావేశం 175నియోజకవర్గాల్లో మొట్టమొదటి గా మన భీమిలికి ఆయన ఇచ్చిన ప్రాధాన్యతతో కూడిన గౌరవం కనుక మన మంతా బాధ్యతతో ప్రతీ విషయాన్ని సమైఖ్యతగ పని చేసి సమావేశం ని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.



# కొణతాల రామకృష్ణతో షర్మిల భేటి




## టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి

# నారా లోకేష్ జన్మదిన వేడుకలు

## లోకేష్ కోసం కర్రి సాయికృష్ణ 216 కొబ్బరి కాయలు మొక్కు



మునగపాక, జనవరి 23, ప్రభాతవార్త

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మాజీ ముఖ్యమంత్రి తనయుడు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మునగపాక ఆంజనేయ స్వామి ఆలయం లో నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. అలాగే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు. వచ్చే వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఆయనతో పాటు మనమంతా కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి నారా లోకేష్ అని రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో నారా లోకేష్ పేరిట మునగపాక ఆధ్వర్యంలో మునగపాక ఆంజనేయస్వామి ఆలయంలో ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి 216కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీరు ్చకున్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష దొడ్డి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ముసలి నాయుడ, నియోజకవర్గం తెలుగు అధ్యఓఉలు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇంచార్జిలు రాజశేఖర్ మొల్లేటి సత్యనారాయణ అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరామ నర్సి ంగరావు, ఆడారి జనార్ధన్, కర్రీ రామ నాగేశ్వరరావు, మొల్లి వెంకీ నాయుడు, ఆడారి అబ్బాయినాయుడు, కాండ్రేగుల నూక అప్పారావు, బొడ్డేడ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు లోకేష్ అభిమానులు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రిపబ్లిక్ డే ఉత్సవ్ పోస్టర్, టీజర్‌ను ఆవిష్కరించిన జీవీఎల్, విష్ణుకుమార్ రాజు

## జీవీఎల్ ఆధ్వర్యంలో 26, 27 రిపబ్లిక్ డే ఉత్సవ్

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

రిపబ్లిక్ డే ఉత్సవ్ పోస్టర్, టీజర్‌ను ఆవిష్కరించిన ఎంపీ జీవీఎల్ మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు బీజేసీ నాయకులు ఈనెల 26, 27 తేదీలలో రిపబ్లిక్ డే ఉత్సవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిన్న ఆయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట తో దేశం అంతా పులకించింది దేశాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ప్రధాని మోదీ ముందుకు వెళ్తున్నారు. ఈ ఏడాది 75వ రిపబ్లిక డే వేడుకలు జరుపుకొనున్నాం బీచ్‌రోడ్డు మాహత్_ర కార్యక్రమానికి వేదిక కానుంది. ఈ ఏడాది బీచ రోడ్‌లో రిపబ్లిక డే ఉత్సవ్‌ను ఘనంగా నిర్వహిస్తున్నాము. రిపబ్లిక్ డే ఉత్సవ్ లో భాగంగా బీచ్‌రోడ్డు లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము గణతంత్ర దినోత్సవం ఈనెల 26వ తేదీన ఉదయం బీచ్‌రోడ్డు లో ఫ్రీడమ్ కలర్స్ వాక్ నిర్వహించబోతున్నాము అని తెలిపారు. జాతీయ భావాన్ని నింపాలనే ఉద్దేశంతో ఫ్రీడమ్ కలర్ వాక్, మధ్యాహ్నం 3గంటలు నుంఇచ 6గంటలు వరకు దేశభక్తితో కూడుకున్న ఫాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహిస్తున్నాము 26, 27 తేదీలలో సాయంత్రం మిగతా 8లో



# విశాఖ జిల్లాలో 19,42,593 మంది ఓటర్లు



విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

తుది జాబితా విడుదల నాటికి జిల్లాలో 19,42,593మంది ఓటర్లు ఉన్నారని జిల్లా ఇంచార్జి కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు వెల్లడించారు ఓటరు జాబితాల ప్రత్యేక సవరణ ప్రక్రియ జనవరి 12వ తేదీన ముగిసిందని తెలిపారు. తుది ఓటరు జాబితా ప్రచురణ ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయం వీడియో సమావేశ మదిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో విడుదల చేశారు ప్రత్యేక సవరణ ప్రక్రియ అనంతరం తుది ఓటర్ల జాబితా విడుదల (2024జనవరి 22) నాటికి జిల్లాలో 1,941 పోలింగ కేంద్రాల పరిధిలో 9,60,010 మంది పురుషులు, 9,82,380 మంది మహిళలు 112 మంది థర్డ్ జెండర్ వెరసి 19లక్షల 42వేల 593 మంది ఉన్నట్లు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ వివరించారు. కాగా భీమిలి నియోజకవర్గంలో అత్యధికంగా 3,51,462మంది ఓటర్లు (పురుషులు 1,72,488 మంది మహిళలు 1,78,957 మంది థర్డ్ జెండర్ 17మంది) ఉండగా విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో అత్యల్పంగా 2,06,943 మంది ఓటర్లు (పురుషులు 1,02,089 మంది, మహిళలు 1,04, 844 మది థర్డ్ జెండర 10మంది) ఉన్నట్లు పేర్కొన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో 1,35,516 మంది పురుషులు 1,40,990 మంది మహిళలు 17మంది థర్డ్ జెండర్ ఓటర్లు వెరసి 2,76,523 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 1,03,334 మంది పురుషులు 1,06, 764 మంది మహిళలు 33మంది థర్డ్ జెండర్ వెరసి 2,10,131 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. విశాఖ ఉత్తర నియోజకవర్గం లో 1,35,664 మది పురుషులు 1,39,078 మంది మిగతా 8లో

9,60,101 మంది పురుష ఓటర్లు -9,82,380 నుంచి మహిళా ఓటర్లు -భీమిలి అత్యధికంగా 3,51,462 మంది, -విశాఖ పశ్చిమలో అత్యల్పంగా 2,06,943 మంది -తుది జాబితాను విడుదల చేసిన జిల్లా ఇంచార్జి కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్

# ఎంపీ ఎంవివి పాదయాత్రకు వాడవాడాలా హారతులు

## 17వ వార్డులో జనంలో జనం కోసం 25వ రోజుకు -తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ




# అచ్చుతాపురం నల్లమారమ్మతల్లి జాతర కార్యక్రమానికి హాజరైన పరుచూరి





విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గం కశింకోట మండలం అచ్చుతాపురం గ్రామంలో నల్లమారమ్మతల్లి జాతరలో అనకాపల్లి మండలం తగరంపూడి గ్రామంలో నూకాంభిక అమ్మవారి, అభయాంజనేయ స్వామి తీర్థ జాతర సందర్భంగా ఆ గ్రామాల ప్రజలు, జనసైనికులు ఆహ్వానం మేరకు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కరరావు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. అనంతరం జనసేన శ్రేణులు మరియు ఆలయ కమిటీ సభ్యులు భాస్కరరావుని సత్కరించుకున్నారు. ఘనంగా అమ్మవారి పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కశింకోట, అనకాపల్లి మండలని కమిటీల సభ్యులు జనసైనికులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాఖసిటీ, జనవరి 23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీఅధికారంలోకి రావటం ఖాయమని కష్టాకాలంలో పార్టీతో ఉన్నవారిని ఎప్పుడూ మరచిపోకూడదని నారాలోకేష్ చెప్పుతుంటారని గీతమ్‌కాలేజీ చైర్మన్, టీడీపీ పార్లమెంటరీ ఇన్‌చార్జీ భరత్ తెలిపారు. మంగళవారం టీడీపీ జాతీయ కార్యదర్శి నారాలోకేష్ జన్మదినం సందర్భంగా ఆయన ఎన్‌టీఆర్ పార్టీకార్యాలయంలో పార్టీ నాయకులతో కలసి పాల్గొన్నారు. ముందుగా పార్టీనాయకుల అందరితో కలసి కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈసందర్భంగా నారా లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలు చేసారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎప్పుడూ చూడని రాజకీయం తెచ్చారని వైసీపీ పార్టీ లాంటి రాజకీయం నుంచి కాపాడాలంటే పోరాడే ఒక యోధుడు కావాలి అని ఆ సమయంలో లోకేష్ పార్టీకి ఒక వెలుగులా కనిపించారని తెలిపారు. లోకేష్ రాయకీయ ప్రయాణంలో ఎంతో మంది ఎద్దేవాలు చేసారని ఆ విమర్శలను ఆయన పట్టించుకోకుండా ఎదుగుదలకు ప్రయత్నించారని తెలిపారు. అధికారంలో ఉన్నప్పుడు అందరూ వస్తారని అధికారం కోల్పోయిన తరువాత కార్యకర్తలు వారి భుజాలపై పెట్టుకొని మోస్తారని అటువంటి వారిని మరచిపోరని ఆయన తెలిపారు. లోకేష్ కు అంతా తెలుసునని ఆయన మౌనం వెనుక ఎంతో ఆలోచన ఉంటుందని ఆయన తెలిపారు. గత ఐదు సంత్సరాలలో టీడీపీ పార్టీనాయకులను ఎందో భయభ్రాంతులకు గురిచేసారు. బయటకు రాకండి వస్తే బాగోదు అని హెచ్చరించడం చేసారని అన్నారు. టీడీపీ పార్లమెంటరీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు జరుపుకోవడం అనేది ఒక పండగ వాతావరణం తలపిస్తూందని గత ఎన్నికలలో లోకేష్‌ను చిన్న చూపు చూసారని ఈ వైసీపీ ప్రభత్వం ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూంటారని తెలిపారు. ఇప్పుడు అందరికీ ధీటుగా సమాధానం చెప్పే స్థాయికి వచ్చాడంటే ఆయన రాజకీయాల్లో ఎన్నో విషయాలు నేర్చుకున్నారని చెప్పారు. టీడీపీ పార్టీ అంటే అన్న ఎన్‌టీఆర్ స్థాపించిన పార్టీ అని యువగళం పాదయాత్ర ద్వార లోకేష్ మూడు వేల కిలోమీటర్లు ప్రజా గళం గా మారిందని అన్నారు. రాబోయే రోజుల్లో చాలా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన సూర్తి యువత కు లోకేష్ ఆదర్శం అని అన్నారు. ఈ కార్య క్రమంలో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు, గణబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్లప్రసాద్ ,ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవిరావు. తెలుగుదేశం పార్టీ కార్యదర్శులు పుచ్చా విజయకుమార్, లోడగల కృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొణతాల రామకృష్ణతో షర్మిల భేటి

విశాఖసిటీ, జనవరి 23 ప్రభాతవార్త

మాజీమంత్రి కొణతల రామకృష్ణతో ఆంధ్రప్రదేశ్ పీసీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం భేటి అయ్యారు. మంగళవారం ఆయన నివాసంలో షర్మిల మర్యాద పూర్వకంగా కలిసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యటనలో భాగంగా వైస్ షర్మిల సోమవారం ఇచ్ఛాపురం చేరుకున్నారు అక్కడ సమావేశంలో పాల్గోని సాయంత్రం ఆమె విశాఖ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె కొణతలను కలసి రాష్ట్ర పరిస్థితులను చర్చించారు. గతంలో కాంగ్రెస్ హయాంలో జరిగినఅభివృద్ధి గుర్తు చేసుకున్నారు తిరిగి కాంగ్రెస్ పుంజుకుంటుందని షర్మిల కొణతలకు చెప్పడంతో తాను జనసేన పార్టీ లో చేరేందుకు ఇది వరకే నిర్ణయించుకున్నాట్లు ఆయన తెలిపారు.

## రిపబ్లిక్ డే ఉత్సవ్ పోస్టర్, టీజర్‌ను ఆవిష్కరించిన జీవీఎల్, విష్ణుకుమార్ రాజు

7వ పేజీ తరువాయి..

మ్యూజికల్ నైట్ ఏర్పాటు చేశామన్నారు. సెలబ్రిటీలు కళాకారులు మ్యూజికల్ నైట్‌లో పాల్గోని ప్రధర్శనలు ఇవ్వనున్నారు. విశాఖ వాసులకు అభివృద్ధి తో పాటు ఆనందనాన్ని పంచాలనే సంకల్పంతో ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నాము అని అందరూ పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. కాంగ్రెస్ ఆర్టీ నాయకులు వ్యాఖ్యలపై స్పందించి వారిని హైలెట్ చేయవలసిన అవసరం లేదు కాంగ్రెష్ పార్టీ రాహుల్ గాంధీ ఉత్తుత్తి వాగ్గానాలకు గత ఎన్నికలలో ఉత్తుత్తి ఓట్లే పడ్డాయి అని ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెష పార్టీ మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరు అని అన్నారు. ఏ పి రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీకి నూకలు చెల్లిపోయాయి అని అన్నారు. దేశానికే మోదీ నాయకత్వం అవసరం ఆంధ్రప్రదేశ్ లో బిజెపిని ఆదరిస్తారని మాకు నమ్మకం వుందన్నారు.

## విశాఖ జిల్లాలో 19,42,593 మంది ఓటర్లు

7వ పేజీ తరువాయి..

మహిళలు 18మంది థర్డ్ జెంబర్ వెరసి 2, 74, 760 మంది ఓటర్లు ఉన్నటుల పేర్కొన్నారు. గాజువాక నియోజకవర్గం లో 1,62,434 మంది పురుషులు 1,61,225 మంది మహిళలు 12మంది థర్డ్ జెండర వెరసి 3,23,671మంది ఓటర్లు ఉన్నట్లు వివరించారు. అలాగే పెందుర్తి నియోజకవర్గం లో 1,28,576 మంది పురుషులు 1,50,522 మంది మహిళలు 5మంది థర్ట జెండర్ వెరసి 2,99,103 మంది ఓటర్లు ఉన్నట్లు చెప్పారు. 2028అక్టోబర్ 27న విడుదలైన ముసాయిదా ప్రచురణ నాటికి జిల్లాలో 19,15,682 మంది ఓటర్లు ఉండగా అందులో 9,51,011 మంది పురుషులు 9,64,538మంది మహిళలు 133 మంది థర్డ జెండర ఓటర్లు ఉన్నట్లు జిల్లా ఇంచార్జి కలెక్టర్ వివరించారు ముసాయిదా జాబితా తదుపరి కొత్తగా 1,64,048మంది వ్యక్తులను ఓటర్ల జాబితాలో నమోదు చేయగా 1,37,137మంది మరణించిన డబల్ ఎంట్రీ వలసపోయిన వారిగా గుర్తించి జాబితా నుంచి తొలగించినట్లు స్పష్టం చేశారు ముసాయిదా జాబితా తదుపరి తుది జాబితా నాటికి 26,911మంది ఓటర్లు పెరిగినట్లు చెప్పారు. ఇందులో 9090మంది పురుషులు 17,842మంది మహిళలు 21 మంది థర్డ్ జెండర ఓటర్లు పెరిగినట్లు తెలిపారు. అలాగే తుది జాబితా ప్రచురణ నాటికి జిల్లాలో 3,636 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని ఇందులో 3,501మంది పురుషులు 135మంది మహిళా ఓటర్లు ఉన్నారని వివరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో తప్పులు లేని ఓటరు జాబితా తయారు చేసేందుకు శాయశక్తులా కృషి చేశామన్నారు. మృతి చెందిన ఓటర్లను తొలగించడం శాశ్వతంగా వలసలు వెళ్లిన వారిని గుర్తించడం యువతను ఓటరుగా నమోదు చేయడం జంక్ ఓటర్లను సరి చేయడం పది కంటే ఎక్కువ ఓట్లు ఉన్న ఇళ్లను విచారణ చేయడంలో ప్రత్యేక శ్రద్ధ వహించినట్లు చెప్పారు. బూత్ స్థాయి అధికారి నుంచి శతశాతం దృష్టి సారించారన్నారు. ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందజేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఎంవివి పాదయాత్రకు వాడవాడలా హారతులు

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

సంక్షేమం అభివృద్ధి ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డితోనే సాధ్యమని విశాఖ పార్లమెంట్ సభ్యులు తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు 25వ రోజు మంగళవారం స్థానిక జీవీఎంసీ 17వ వార్డు 101,102,103 వ సచివాలయం పరిధి ఆదర్శ నగర్, నేతాజీ నగర్, ఇందిరానగర్ ప్రాంతాలలో పాదయాత్ర వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజుతో కలిసి నిర్వహించామని ప్రతిగడపగడపకు వెళ్లి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నామన్నారు. ఎంపీ ఎంవివి సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి విజయాన్ని ఎవరు అడ్డు కోలేరని ధీమా వ్యక్తం చేశారు ఆదర్శ నాయమైన రాముడి లాంటి పాలనను అందించిన జగన్మోహన్‌రెడ్డికి ప్రజల ఆశీస్సులు మెండుగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ప్రజల శాశ్వత సమస్యలపరిష్కారం తూర్పు నియోజకవర్గంలో గత 25రోజుల నుండి చేస్తున్న పాదయాత్ర ద్వారా సత్వర పరిష్కారం చూపగలుగుతున్నామని తెలిపారు. వాడ వాడల ప్రతి గడపగడపకు వెళ్లిన కూడా పూలమాలలతో హారతులతో స్వాగతం ప్రజలు పలుకుతున్నారన్నారు. కావున వచ్చే ఎన్నికలలో మీ అందరి దీవెనలు మీ అందరి మద్దతు అందజేసి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉమ్మిడి దాస్ గిరిబాబు భాస్కర శేఖరావు, సాగారిక వెంకట్, శిరీష, షకీన్, వెంకటలక్ష్మి కారె శ్రీలక్ష్మి, పీలా ప్రేమ్ కిరణ్, మండల యూత్ కన్వీనర్ నమ్మి లవన్‌కుమార్, నందారి సుబ్రహ్మణ్యం నీలం రెడ్డి, పిల్లా సత్యవతి, వసుపల్లి లక్ష్మణ్ రంగాల శివ చిల్ల సీతారాం కండిపల్లి కుమార్, మద్ది లక్ష్మణ్ బర్ల మంగరాజు దలయ శాంతి పిడిపల్ల కుసుమ, గుడ్ల సత్యం మాధు మంగరాజు, నయినా రవి, చిరు వరహాలు దాసు కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట రైల్ పురస్కార్ అవార్డు గ్రహీతలతో డిఆర్ఎం సంభాషణ

7వ పేజీ తరువాయి..

సెప్టెంబర్-అక్టోబర్ 23 కొండచరియలు విరిగిపడిన సమయంలో వారి పునరుద్ధరణ ప్రయత్నా కోసం జనవరి-2024 ఈస్ట్‌కోస్ట్ రైల్వే ద్వారా అవార్డుపొందిన నిర్మాణ అండ్ డివిజనల్‌బృందాలను కూడా సత్కరించారు. అవార్డు గ్రహీతలు, బృంద సభ్యులందరికి అభినందనలు తెలిపిన డిఆర్ఎం, క్లిష్టతమైన సమయాల్లో డివిజన్ అభివృద్ధి పథంలో ఉండేలా సిబ్బంది కృషిని అభినందించారు. భారతీయ రైల్వేలో డివిజన్‌ను అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు స్ఫూర్తిని కొనసాగించాలని అన్నారు. వాల్తేరు డివిజన్ శ్రేష్ఠత, సహకారం, నిరంతర అభివృద్ధి యొక్క సంస్కృతిని పెంపొందిస్తుంది, ఇది మొత్తం భారతీయ రైల్వే ఒక ప్రమాణాన్ని నెలకొల్పుతుందని డిఆర్ఎం సౌరభ్ ప్రసాద్ అన్నారు.

## వినూత్నమైన పరిష్కారాలకి అమెజాన్ బిజినెస్ ప్రణాళిక

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

జీఎస్టీ సదుపాయం గల ఉత్పత్తులు వినూత్న ఫీచర్స్, ఆఫ్టర్ సేల్స్ కస్టమర్ సపోర్ట్ వంటి అతి పెద్ద ఎంపికతో భారతదేశం వ్యాప్తంగా లక్షలాది బిజినెస్ కస్టమర్స్ కొనుగోళ్లు అవసరాలను తీర్చడాన్ని అమెజాన్ బిజినెస్ కొనసాగించింది. ఈ రోజు అమెజాన్ బిజినెస్ అన్ని రకాల వ్యాపారాల కోసం ఏకైక వేదికగా మారి తమ సేకరణ అవసరాలను సరళం చేసింది. 2017లో ప్రారంభమైన అమెజాన్ బిజినెస్ కస్టమర్స్‌లో 150శాతం పెంపుదల కలిగింది. టయర్ 2,3, నగరాలు ఈ అభివృద్ధిలో అత్యధిక భాగం కలిగి ఉన్నాయి. ఈరోజు 65శాతం కొనుగోలు చేసే కస్టమర్లు 55శాతం మంది చిన్న పట్టణాలకు చెందిన వారు గత 6ఏళ్లలో బిజినెస్ కస్టమర్స్ కోసం ఆండ్రాయిడ్, ఐఓఎస్ బిజినెస్ ఎనేబుల్ యాప్ ద్వారా సేకరణను సరళం చేయడానికి ఖర్చులు తగ్గించడానికి అమెజాన్ బిజినెస్ ఎనోన ఫీచర్స్‌ను చేర్చింది.అర్హులైన బిజినెస్ కస్టమర్లకు వర్కింగ్ క్యాపిటల్ క్రెడిట్ కేటాయించడానికి అమెజాన్ పే లేటర్‌తో తమ సమర్థతను ప్రకటించడం ద్వారా 2023లో తమ 6వ వార్షికోత్సవాన్ని అమెజాన్ బిజినెస్ జరుపుకుంది.

## ఆరిలోవకు మహర్దశ

### రూ.11.49 కోట్లతో పలు అభివృద్ధి పనులు మేయర్ శంకుస్థాపన



ఆరిలోవ, జనవరి 23, ప్రభాతవార్త

నగరంలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే వైఎస్సార్ ప్రభుత్వం లక్ష్యమని నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి అన్నారు. ఈ మేరకు మంగళవారం జోన్ -2 పరిధిలోగల 11, 12 వార్డులో పెదగదిలి, సూర్యతేజనగర్‌లోని బిఆర్‌టిఎస్ రోడ్డులో సుమారు 11.49 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలు వైఎస్సార్ ప్రభుత్వం పెద్ద ఎత్తున చేపట్టి అమలు చేస్తుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో విశాఖ నగరం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ఉందన్నారు. పెదగదిలి బిఆర్‌టిఎస్ రోడ్డు జంక్షన్ వద్ద సుమారు 3.45 కోట్లతో బ్రిడ్జి నిర్మాణానికి, ఆరిలోవ అంబేద్కర్ విగ్రహం నుండి పెదగదిలి వరకు సుమారు 1.75 కోట్ల రూపాయలతో బీటీ రోడ్డు, సెంట్రల్ మీడియన్, వీధి దీపాలు నిర్మాణానికి, సూర్యతేజ నగర్ బ్రిడ్జి నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు 2.53 కోట్ల రూపాయలతో సెంటర్ మీడియన్, డ్రైనేజీ ఫుట్ పాత్‌లు, బిటి రోడ్డు, క్రాస్ కల్వర్టు, వీధి దీపాలు మొదలైనవి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సంబంధిత పనులు వెంటనే మొదలుపెట్టి నిర్ణీత సమయానికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రానున్న రోజుల్లో విశాఖ అభివృద్ధితో పాటు రెండవ జోన్ పరిధిలో ఆరిలోవ ప్రాంతాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని మేయర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి, పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్, కన్నెటీ సుబ్బారెడ్డి, సత్తిమందారెడ్డి, బోని శ్రీను, అల్లంపల్లి రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జన్నకొండ రోడ్డుని ప్రారంభించిన మంత్రి అమర్నాథ్

### కోటి 50లక్షలు ఎంపీ లార్డ్స్ నిధులతో అభివృద్ధి

అనకాపల్లి, జనవరి 23, ప్రభాతవార్త



చాలా కాలంగా అపరిష్కృతంగా ఉన్న బొజ్జన్న కొండ రోడ్డు అభివృద్ధి ఎట్టకేలకు కార్యరూపం దాల్చింది అనకాపల్లి సబ్బవరం రోడ్డు నుంచి బజ్జల కొండ వరకు సుమారు 11కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి ఎంపీ లార్డ్స్ నుంచి సుమారు కోటి యాభై లక్షల రూపాయలు నిధులను మంజూరు చేశారు. బోజ్జన్న కొండ సమీపంలో సుమారు ఏడు కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేశారు. బొజ్జన్న కొండ సమీపంలో సుమారు ఏడు కోట్ల రూపాయలు లైటింగ్ వెయిటంగ హాల్ పార్కింగ్ ఏర్పాటు చేశారు. అలాగే సుమారు 1.37కోట్ల రూపాయల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిరా ్మణాన్ని పూర్తి చేశారు. ఈ రోడ్డును రాష్ట్ర పరిశ్రమల వ్యయంతో సిమెంట్ రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేశారు. ఈ రోడ్డును రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ భీశెట్టి సత్యవతి తో కలిసి మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన బొజ్జన్న కొండకు వచ్చే పర్యాటకులు సౌకర్యం కోసం మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. దేశ విధేశాల నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తూ ఉంటారని వారిని ఆకర్శించేందుకు ఈ ప్రాంతాన్ని మరింత సుందరకరించాలని నిర్ణయించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. కాగా ఈ రోడ్డు మీదుగా భారీ వాహనాలు పెద్ద సంఖ్యలో ప్రయాణించడం వలన చాలాకాలంగా ఈ రోడ్డు పాడైపోయిందని ఇకమీదట అలా జరగకుండా భారీ వాహనాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అలాగే ఇది పూర్తిగా వ్యవసాయ ప్రాంతం అయినందువల్ల త్వరగా రోడ్డు పాడవకుండా సిమెంట్ రోడ్డు నిర్మించామని తెలిపారు. ఈరోడ్డు మీదుగా ప్రయాణిస్తే త్వరగా గమ్యం చేరుకోవడానికి అవకాశం ఉంటుందని ఈ రోడ్డు వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి వివరించారు.

## జాతీయ స్థాయి పోటీలో గీతం విద్యార్థులకు బహుమతి

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త



దేశంలోని మడ అడవుల సంరోనలో భాగంగా అపోలో టైర్స్ సంస్థ ఇటీవల జాతీయ స్థాయిలో నిర్వహించిన పర్యావరణ పోటీలలో గీతం విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచి బహుమతులు అందుకున్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పర్యావరణ శాస్త్రంలో బిఎస్సీ డిగ్రీ అభ్యసిస్తున్న విద్యార్థులు కె దేవిశ్రీకళ్యాణ్ రామాయణం దూలే ప్రతినభను కనబరిచి 11రాష్ట్రాల విద్యార్థులతో పోటీ పడి ద్వితీయ స్థానానిన కైవసం చేసుకున్నారని విద్యార్థులకు మార్గదర్శకం వహించిన గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పర్యావరణ శాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కె సురేష్ కుమార్ తెలిపారు. కాగా విజేతలుగా నిలిచిన విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కృష్ణ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వేదవతి పర్యావరణ శాస్త్ర విభాగం అధిపతి వి సరిత విద్యార్థులను అభినందించారు.

## భారతదేశంలో గెలాక్సీ ఎస్ 24సిరీస్ గొప్ప ఆరంభం

విశాఖపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ కంపెనీ శాంసంగ్, తాము ఇటీవల విడుదల చేసిన ప్రతిష్టిత్మక గెలాక్సీ ఎస్ 24 సిరీస్ రికార్డు స్థాయిలో ప్రీ బుకింగ్ లను పొందిందని ఇది అత్యంత విజయవంతమైన ఎస్ సిరీస్‌గా నిలిచిందని ప్రకటించింది. మూడు రోజుల క్రితం అంటే జనవరి 18న దేశంలో ప్రీ బుకింగ్‌లు ప్రారంభమైనప్పటి నుంచి ఇండియాలో 250,000 కంటే ఎక్కువ మంది కస్టమర్‌లు గెలాక్సీ ఎస్ 24 స్మార్ట్‌ఫోన్‌ను ఆర్డర్ చేశారు. గెలాక్సీ ఏఐ శక్తివంతమైన గెలాక్సీ ఎస్ 24 సిరీస్, మొబైల్ విప్లవం కొత్త శకానికి నాంది పలికింది కొత్త అవకావాలను తెరవడానికి ఏఐ శక్తిని వినియోగ దారులు చేతుల్లో ఉంచుతుంది గెలాక్సీ ఎస్ 24తో వినియోగదారులు కమ్యూనికేషన్ ఆవరోధాలను అధిగమించవచ్చు తమ దైనందిన జీవితాన్ని శక్తివంతం చేసే సృజనాత్మకతతో తమ ఉత్పాదకతను పెంచుకోవచ్చు గెలాక్సీ ఎస్ 24 సిరీస్ భారీ విజయం.

## మహిళలు ఆర్థిక పరిపుష్టికే అసరా పథకం

మాకవరపాలెం జనవరి 23 ప్రభాతవార్త



మహిళలు అర్ధికంగా పరిపుష్టి కావాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధ్యేయమని తామరం వైసిపి నాయకులు గొంతినహరిబాబు అన్నారు. ఈమేరకు మంగళవారం డ్వాక్రా మహిళలకు అసరా పథకం క్రింద నాల్గవ విడత సొమ్మును వారి ఖాతాలో జమచేసిన సందర్భంగా ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలభిషేకం చేసారు. ఈసందర్భంగా జరిగిన డ్వాక్రా సంఘాల సభ్యుల నుద్దేశించి హరిబాబు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో డ్వాక్రా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం రుణాలు తానే చెల్లిస్తానన్న మాట నిలుపుకున్న నాయకుడు జగన్మోహన్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాలనుఏ సమానంగా చూస్తూ నేరుగా సంక్షేమపథకాలు వారిఖాతోలో జమచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ప్రజలకు ఎంతో మేలు జరిగే పాలన సాగిస్తున్న అయనకు ప్రజలు రునం తీర్చుకోవాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో వైస్.ఎంపిపి రుత్తల లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతీ మహిళ అర్థికంగా అభివృద్ధి సాదించి కుటుంబానికి అండగా ప్రతీ స్త్రీ ఉంటుందంటే అది జగన్మోహన్‌రెడ్డి చలువే అన్న విషయం మరువ రాదన్నారు. కార్యక్రమంలో తామరం సర్పంచ్ గొంతిన చెల్లారత్నం తామరం డ్వాక్రా సంఘాలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.

## విధుల్లోకి చేరిన అంగన్వాడీలు : విజయోత్సవ సంబరాలు



రాజవొమ్మంగి, జనవరి 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండల ఐసిడియస్ ప్రాజెక్టు పరిధిలో గల 101 అంగన్‌వాడీ కేంద్రాలకు చెందిన 161 మంది వర్కర్లు, హెల్పర్లు మంగళవారం విధుల్లోకి చేరారు. గత 42 రోజులు పాటు తమ సమస్యలను పరిష్కరించాలంటూ మండల అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ అధ్యక్షురాలు చిన్ని కుమారి, కార్యదర్శి కలింకోట వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో దీక్షలు జరిగాయి. రాష్ట్రస్థాయి కమిటీ నేతలతో జరిగిన చర్చల్లో సమస్యలను పరిష్కరిస్తామంటూ మంత్రులు హామీలు ఇవ్వడంతో మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీతో ప్రాజెక్టు కార్యాలయానికి చేరుకుని విధుల్లో చేరుతున్నట్లు పత్రాలను సిడిపిఓ ఎల్ దేవమణికి అందించారు. సెక్టార్ల సూపర్ వైజర్లు అరుణలత, అమ్మిరాజు, అమ్మాజీ, నాగ జయలక్ష్మి, యుడిసి పత్రాలను తీసుకున్నారు. అనంతరం అల్లూరి జంక్షన్ వద్ద మానవహారం నిర్వహించిరంగులను జల్లు కుంటా వేడుకలను చేసుకున్నారు. భవిష్యత్తులో ఇదే స్ఫూర్తితో పోరాటాలను సాగించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పుట్టా రామరాజు, గిరిజన సంఘ నాయకులుకుంజం జగన్నాధం, కోండ్ల సూరిబాబు, డివైఎఫ్ నాయకులు తాటితూరి శ్రీనివాస్ అన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ నాయకులు చిన్ని కుమారి, కలింకోట వెంకటలక్ష్మి, ఎల్.సత్యవతి, రాజేశ్వరి, భవాని, రాధ, వీరలక్ష్మి, చిన్నమ్ములు, మంగ, రమణి, సుందరమ్మ, వర్కర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## దర్శన్ డెస్టినేషన్స్‌ను ప్రారంభించిన ఫ్లిప్‌కార్ట్ క్లియర్‌ట్రిప్

జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త

భారతదేశంలోఆధ్యాత్మిక పర్యాటక అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో ఫ్లిప్‌కర్ట్ కంపెనీ అయిన క్లియరర్‌ట్రిప్ 'దర్శన్ డెస్టినేషన్స్'ని ప్రారంభించినట్టు ప్రకటించింది. అయోధ్యలోఆలయం తరవడానికి ముందు అపూర్వమైన ప్రయాణ విజృంభణ , ఆలయ పట్టణానికి వెళ్లే ప్రముఖు, ప్రముఖుల సందడి నేపథ్యంలో అయోధ్యను సందర్శించడానికి సీనియర్ సిటిన్‌లకు 1008 కాంప్లిమెంటరీ విమాన టెక్కెట్లను అందించడం ద్వారా భక్తుక భగవంతుని ఆశీర్వాదం కోసం క్లియర్‌ట్రిప్ తన వంతు కృషిచేస్తుంది. ఈ ఆఫర్ ఫ్లిప్‌కార్ట్ ట్రావెల్ ప్లాట్‌ఫామ్‌లలో కూడా అందుబాటుఓ ఉంటుంఇ. దర్శన్ డెస్టినేషన్స్ కింద కొనసాగుతున్న ఇనిషీయేటివ్‌గా, క్లియర్‌ట్రిప్, ఫ్లిప్‌కార్ట్ ట్రావెల్ కూడా వివిధ మతపరమైన గమ్యస్థానాలకు విమానాలు, హోటళ్ళు, బస్సులోప్రత్యేక చార్జీలను ప్రారంభిస్తున్నాయని,అయోధ్య కోసం మొతతం పరిశోధనలలో 1500శాతం పెరుగుదలను గమనించిందని క్లియర్‌ట్రిప్ సిఇఒ అయ్యప్పన్ రాజగోపాల్ తెలిపారు.

## 55వ వార్డులో ఘనంగా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలు



జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాకార్యదర్శి నారాలోకేష్‌బాబు జన్మదినం సందర భంగా 55 వవార్డు టిడిపి కార్యాలయం వద్ద వార్డు సీనియర్ నాయకులు, రాష్ట్ర తెలుగు మహిళా అధికార ప్రతినిధి డా.ఈతలపాక సుజాత కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గంట్యాడ వీరుబాబు, కార్యదర్శి ఎం.దేవి,బి.శ్రీకాంత్, సిహెచ్.వీరమ్మ, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## డావిన్సీ రోబో మెషీన్‌తో చిన్నకోతతో సర్జరీ

జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త



మెడికవర్ హస్పిటల్స్‌లో మంగళవారం నగరంలోని మొట్టమొదటి రోబోటిక్ ఇనిస్టిట్యూట్‌లో అధునాతన ఫోర్త్‌జెన్-డావిన్సీ రోబో మెసీన్‌ను ప్రారంభించింది. శస్త్రచకిత్సా విధానాలను సమూలంగా మార్చేందుకు ఉద్దేశించిన ఈ అధునాతన యంత్రాన్ని స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామిజీ ప్రారంభించారు. అత్యధునిక మౌలిక సదుపాయాలు కలిగిన మెడికవర్ హాస్పిటల్ వైద్య సదుపాయాలకు తాజా జోడింపు ఇది. అతి చిన్నకోతతో సర్జరీ విజయవంతంగా చేసే అవకాశం ఈ రోబో సహాయంతో సర్జన్లకు కలుగుతుందన్నారు. రోగులకు సైతం అద్భుతమైన ప్రయోజనాలను ఇది తీసుకువస్తుంది. ఫోర్త్‌జెన్-డావిన్సీ రోబోసహాయంతో అతి సూక్ష్మ విభాగాలు, ఖాళీలలో కూడా శస్త్రచికిత్సలను ఖచ్చితంగా నిర్వహించవచ్చు.ఈ సందర భంగా స్వరూపానందేంద్రసరస్వతీ మెడికవర్‌ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బందిని అభినందించారు.మెడికవర్ ఆసుపత్రి తమ సామర్థ్యలను మెరుగుపరుచుకుంటు నాణ్యమైన ఆరోగ్యాన్ని మరింత అందుబాటులోకి తెచ్చేందుక, వేంగా వ్రిరిస్తున్న తీరును కొనియాడారు. మెడికవర్ చైర్మన్ అండ్ ఎండి డాక్టర్ అనిల్‌కృష్ణ మాట్లాడుతూ 'అతి తక్కువ కోతతో క్లిష్టమైన చికిత్సలన సమర్థవంతంగా చేయడంలో మెడికవర్ హాస్పిటల్స్ సాధిస్తున్న పురోగతిలో ఇది మరో మైలురాయి అన్నారు.ఈ కార్యక్రమంలో క్లినికల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎ.శరత్‌రెడ్డి మాట్లాడుతూ సూక్ష్మమైన, క్లిష్టమైన సర్జరీలు రోబోటిక్స్ ద్వారా గత నాలుగుసంవత్సరాలుగా ఆర్థోపెడిక్స విభాగంలో 2000కుపైగావిజయంతమైన సర్జరీస్ నిర్వహించామని, మిగిలిన విభాగాల్లో కూడా ఈ అధునాతన రోబో ద్వారా నిర్వహించవచ్చన్నారు.

## ఘనంగా నేతాజీ సుభాష్‌చంద్రబోష్ జయంతి వేడకలు



జగదాంబ, జనవరి 23, ప్రభాతవార్త

వన్‌టౌన్‌లో గల శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థలో మంగళవారం నేతాజీ సుభాష్‌చంద్రబోష్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వివేకానంద సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ సిఎంఎ జహీర్‌అహ్మద్ పాల్గని నేతాజీచిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిస్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీఉడు, స్వాతంత్ర సమరయోధుడు సాయుధ పోరాటం ద్వారానే బ్రిటిష్ వారిని మన దేశం నుండి తరిమికొట్టారన్నారు.అందరికి అమరవీరుల గాధలను తెలియచేయాలని, అందుకోసమే ఈ జయంతి, వర ్ధంతి వేడుకలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్ హిందువే కాదని ఆయన సోదరి స్పష్టం

### అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఏపీలో సెలవు ఇవ్వలేదు -ఉత్తరాంధ్ర అభివృద్ధిపై ముఖ్యమంత్రి శ్వేతపత్రం విడుదల చేయాలి : తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

విశాఖసిటీ, జనవరి 23 ప్రభాతవార్త



ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏం చేశారో ముందుగా శ్వేత పత్రం విడుదల చేసి ఆ తర్వాత బహిరంగ సభకు సిద్ధం కావాలని తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ డిమాండ్ చేసారు. 27న భీమిలీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం కోసం పోరాడిన స్వర్గీయ నందమూరి తారక రామారావుకు మంగళవారం ఉదయం కూర్మన్నపాలెం ఎన్‌టీఆర్ విగ్రహం దగ్గర పూలదండలతో తెలుగుశక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అసలు హిందువేకాదని ఆయన క్రిస్టియన్ అని స్వయంగా ఆయన సోదరి వైఎస్ షర్మిల స్పష్టం చేశారన్నారు. మరో వైపు వైఎస్ జగన్ తాను హిందువులనే అంటూ కొవ్వూరులో స్వరూపానంద సరస్వతి సమక్షంలో ప్రకటించారన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు అయోధ్యలో శ్రీరాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సెలవు ప్రకటిస్తే మన రాష్ట్రంలో కనీసం అరపూట కూడా సెలవు ఇవ్వని ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేసారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పర్యవేక్షణ కోసం వైఎస్ జగన్‌తన వైఖరి ఏమిటో స్పష్టం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టీల్ టిఎన్టీయుసి ప్రెసిడెంట్ గుమ్మడి నరేంద్ర కుమార్, 78 వ వార్డు మహిళా ప్రెసిండెంట్ మండవ జ్యోతి ,ఏ ఉమాశంకర్, ఏ.సునీత, మండవ రఘు ప్రసాద్, డాక్టర్ పప్పూర్ నికుంజ్, బొలినేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే అప్పల నరసింహరాజు జన్మదిన వేడుకలు



విశాఖసిటీ, జనవరి 23 ప్రభాతవార్త

టీడీపీ భీమిలీ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆర్ఎస్‌డిపి అప్పలనరసింహరాజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ భీమిలీ నియోజకవర్గం కేడర్ తోపాటు పార్టీ నాయకులు పశర్ల ప్రసాద్ పాల్గోని పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Vyakaranam Prabhakar Rao S/O Vyakaranam Lakshmi Narayana R/O 2-78/41, Nagalakshmi Apts., Vepagunta, Pendurthi, Vizag changing my name from Vyakaranam Prabhakar Rao to Vyakaranam Prabhakara Rao, S/O Vyakaranam Lakshmi Narayana henceforth being called as Vyakaranam Prabhakara Rao for all purposes.

(Ro.No.46096)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

### శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు -లోకేష్ కోసం కర్రి సాయికృష్ణ 216 కొబ్బరికాయల మొక్కు




మునగపాక జనవరి 23 ప్రభాతవార్త

మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనయుడు నారా లోకేష్ జన్మదినం సందర్భంగా తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆధ్వర్యంలో నారా లోకేష్ పేరిట మునగపాక ఆంజనేయ స్వామి ఆలయంలో నారా లోకేష్ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించి, 216 కొబ్బరి కాయలు కొట్టి మొక్కు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా కర్రి సాయికృష్ణ మాట్లాడుతూ నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. అలాగే కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారని ఆయన అన్నారు.వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ఆయనతో పాటు మనమంతా కలిసి పనిచేయాలని ఆయన అన్నారు.ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తి నారా లోకేష్ అని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్ష దొడ్డి శ్రీనివాసరావు, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి ముసలి నాయుడు, నియోజకవర్గ తెలుగు అధ్యక్షులు పెంటకోట విజయ్, క్లస్టర్ ఇంచార్జిలు రాజశేఖర్,మొల్లేటి సత్యనారాయణ, అనకాపల్లి జిల్లా తెలుగు రైతు కార్యదర్శి మళ్ల వరాహ నర్సింగరావు, శరగడం యోగి నాగేశ్వరరావు, ఆడారి జనార్దన్, కర్రి రామ నాగేశ్వరరావు, మొల్లి వెంకీ నాయుడు,ఆడారి అబ్బాయి నాయుడు, కాండ్రేగుల నూక అప్పారావు, బొడ్డేడ ప్రసాద్ తెలుగుదేశం పార్టీ నాయకులు, లోకేష్ అభిమానులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### తోటాడ హైస్కూలు 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ



మునగపాక, జనవరి 23, ప్రభాతవార్త

తోటాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బైజూస్ కంటెంట్ కలిగిన ట్యాబులను మంగళవారం అందజేశారు. ప్రధానోపాధ్యాయుడు బి.కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి మంగవేణి కోటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉన్నత చదువులు అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గొప్ప నిర్ణయాన్ని తీసుకున్నారని చెప్పారు. విద్యార్థులు ప్రపంచ స్థాయికి పోటీపడేలా ప్రాథమిక స్థాయి నుంచి వారిని సన్నద్ధం చేసేందుకు ఈ విధానం అమలు చేశారని తెలిపారు. ట్యాబ్‌ల వినియోగం వాటి అవసరాన్ని విద్యార్థులకు తెలియజేసి ఉన్నత లక్ష్యం దిశగా వారిని తీర్చిదిద్దాలని కోరారు.కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ సూరిశెట్టి భాస్కరరావు, ఎంపీటీసీ కాండ్రేగుల వెంకట లక్ష్మి,దొడ్డి బాలాజీ, కమిటీ సభ్యులు బొడ్డేటి శ్రీనివాస్, జగన్నాథరావు, సచివాలయ ఎడ్యుకేషన్ వెల్ఫేర్ కాండ్రేగుల వెంకటరెడ్డి, సీఆర్పీ మద్దాల గోవింద్,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ సర్పంచ్ టిడిపిలో చేరిక...

### పార్టీ కండువాతో ఆహ్వానించిన మాజీ మంత్రి అయ్యన్న



గొలుగొండ, జనవరి 23, ప్రభాతవార్త

మండలంలో అమ్మపేట గ్రామ సర్పంచ్ నిద్ర దేవుడు నాయుడు మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు సమక్షంలో టిడిపిలో చేరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన దేవుడు నాయుడు ఆ పార్టీతో విసుగు చెంది టిడిపిలో చేరారు. అమ్మపేట గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సమక్షంలో సర్పంచ్‌తో పాటు నీటి సంఘం డైరెక్టర్ నిద్ర వరహాల దొరతో పాటు మరో 120 మంది గ్రామం నుండి టిడిపిలో చేరారు. వీరందరికీ అయ్యన్న పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ గ్రామాన టిడిపిపై నమ్మకం పెంచుకుంటూ అధికార పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామంగా భావించాలన్నారు. తెలుగుదేశం పార్టీ రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో జెండా ఎగరవేయడం ఖాయమని ఈ సందర్భంగా అయ్యన్న అన్నారు. ప్రజల నమ్మకాన్ని అభివృద్ధిని ఆకాంక్షించే చంద్రబాబును మరల ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజల సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలతోనే ఉండే తనను మరలా గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, చోద్యం సర్పంచ్ ఆదపురెడ్డి గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ గొర్లి రవి, సీనియర్ నాయకులు గొర్లి సత్యనారాయణ, కొత్త ఎల్లవరం సర్పంచ్ కొల్లు రాంబాబు, మండల తెలుగు యువత అధ్యక్షుడు కర్రి నాయుడు, ఉపాధ్యక్షుడు గద్దం ఆనంద్‌తోపాటు ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## పైడితల్లి అమ్మవారిని దర్శించుకున్న పైలా



చోడవరం, జనవరి 23, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం, కొత్తపెంట గ్రామం, శ్రీశ్రీశ్రీ పైడితల్లి అమ్మవారిని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు దర్శించుకోవడం జరిగింది. ప్రసాద్ వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు బర్ల నాయుడు, రెడ్డి మంగునాయుడు, చిరికి గోవింద తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ



చోడవరం, జనవరి 23, ప్రభాతవార్త

కె కోటపాడు మండలం కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు ఇన్‌చార్జి పీవీజీ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చెయ్యడం జరిగింది. అనంతరం కె.కోటపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చెయ్యడం జరిగింది. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు రొంగలి మహేష్, కారదర్శి కన్నూరు నాగభూషణం, కె.కోటపాడు మాజీ సర్పంచ్ దోకల నరసింహామూర్తి, కె.కోటపాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఇంజారావు బ్రహ్మాజీ, భూపతి అప్పలరాజు,క్లస్టర్ ఇంచార్జిలు లెక్కల మల్లేశ్వరరావు, కన్నూరు సూర్యనారాయణ, మాజీ జడ్పీటీసీ కసిరెడ్డి అప్పలనాయుడు, పూడి నారాయణ మూర్తి, కింతాడ మాజీ సర్పంచిలు బత్తి రమణ, బండారు నరసింహనాయుడు, ఎ.కోడూరు సర్పంచ్ బొడ్డు అక్కునాయుడు, సింగన్నదొరపాలెం సర్పంచ్ వెలగల పైడంనాయుడు, వారాడ సంతపాలెం మాజీ సర్పంచ్ వివిఎస్ నాయుడు, జురెడ్డి రాము, కర్రి నాయుడు, లెక్కల అచ్చిబాబు, జామి రమనేశ్వరావు, రెడ్డి ప్రభాకర్, బోజంకి సూర్యనారాయణ, రొంగలి చిరంజీవి, తెలుగు యువత అధ్యక్షులు ఎర్ర రమేష్, జిల్లా తెలుగు యువత ఆర్గనైసింగ్ సెక్రటరీ పూడి శ్రీను, పైల గోపి, పెదగాడి శివ దేవరాపల్లి మండలం మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండారు రామారావు, చింతా సాంబమూర్తి, రాయపురెడ్డి ఈశ్వరరావు, వివిధ గ్రామాలనుండి తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమ్మె విజయవంతం కావడంతో సంబరాలు



ముంచంగిపుట్టు, జనవరి 23, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా, ముం చంగిపుట్టు మండలం, అంగన్వాడీ సమ్మె విజయవంతం కావడంతో సమ్మె శిబిరంలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ అధ్యక్షురాలు బి.సత్యవతి మాట్లాడుతూ మా సమస్య పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ గత 43 రోజులుగా నిరవధిక సమ్మెకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన సీఐటీయూ, ఆదివాసీ గిరిజన సంఘం, వివిధ ప్రజా సంఘాలు,సీపీఎం పార్టీతో పాటుగా వివిధ రాజకీయ పార్టీలకు, ప్రతి రోజు కవరేజీ ఇచ్చిన పత్రిక సోదరులకు, ప్రజలకు అందరికీ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. అల్లగే సిపిఎం జిల్లా కమిటి సభ్యులు లక్ష్మీపురం సర్పంచ్ కొర్ర త్రినాథ్, సీఐటీయూ మండల కార్యదర్శి కొర్ర శంకర్‌రావు మాట్లాడుతూ వైసీపీ అధినేత సీఎం జగన్ మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గత 43 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సందర్భంలో వైసిపి ప్రభుత్వం అది నుండే ఉద్యమని అణచాలని రకరకాలుగా బెదిరింపులకు దిగిన పోలీసులు అరెస్టులు, కేసులు పెట్టిన లెకచేయకుండా ఐక్యంగా పోరాటం చేసి విజయం సాధించిన అంగన్వాడి అమ్మలకు ఉద్యమ అభినందనలు తెలిపారు,మీ ఉద్యమం స్ఫూర్తి దాయకం అన్నారు. ప్రభుత్వం దిగిరాక తప్పలేదు,ఇది మీ అందరి ఐక్య విజయం అన్నారు. ఇందులో వైస్ఎంపిపి సత్యనారాయణ, సీపీఎం మండల కార్యదర్శి పి భీమరాజు,ఎంఎం శ్రీను, కె.నర్సయ్య మాట్లాడారు. జర్రెల ఉప సర్పంచ్ వి.గణపతి, అంగన్వాడీ నాయకులు ఎస్.ఈశ్వరమ్మ, మౌలమ్మ, సుజాత, భవాని, చిలకమ్మా, పద్మ లత, కాంతమ్మ, పార్వతి, కుమారి, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం



చోడవరం, జనవరి 23, ప్రభాతవార్త

దేవరాపల్లి మండలం, నాగయ్యపేట పంచాయితీ, సీతమ్మపేట గ్రామం, శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి తీర్థ మహోత్సవం కార్యక్రమంనకు మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు స్థానిక నాయకులతో కలిసి పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ నాయకులు, మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు కర్రి నాయుడు, కర్రి శ్రీను, వైస్ సర్పంచ్ జెక్కాన సింహాచలమ్మ,ఆదిరెడ్డి నాయుడు, కర్రి దేముళ్ళు, కిల్లి గోవిందా, పైలా యువసేన అధ్యక్షులు గర్రెడ్డి కొండలరావు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు జాయినింగ్ ఆర్డర్స్ తీసుకోకపోవడంతో ఆందోళన



చోడవరం, జనవరి 23, ప్రభాతవార్త

వి.మాడుగుల మండలంలో వి.మాడుగుల ప్రాజెక్టు వద్ద అంగనవాడీలు 42 రోజులు పోరాట సందర్భంగా సోమవారం ప్రభుత్వంతో జరిగిన చర్చల్లో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడంతో సమ్మె విరమించారు. ఈ సందర్భంగా మాడుగుల ప్రాజెక్టు పరిధిలో అంగనవాడి వర్కర్స్, వెల్ఫేర్స్ డ్యూటీలో జాయిన్ అయ్యేందుకు వ్యక్తిగతంగా లెటర్స్ ఇవ్వవలసి ఉండగా లెటర్స్ ఇచ్చేందుకు వెళ్లిన వర్కర్స్ నుండి లెటర్స్ సూపర్ వైజర్స్ తీసుకోవడం లేదు రాష్ట్రవ్యాప్తంగా జరిగిన పోరాటం సందర్భంగా అన్ని ప్రాజెక్టుల్లో సిడిపిఓ తీసుకోవడం జరిగింది. మాడుగుల ప్రాజెక్టు పరిధిలో వర్కర్స్ నుండి లెటర్స్ తీసుకోకపోవడంతో వర్కర్స్ అందరూ ఆందోళన చేశారు సిడిపిఓ జోక్యం చేసుకొని సూపర్‌వైజర్స్‌కు ఆదేశాలు ఇవ్వడంతో ఆందోళన చేస్తున్న వర్కర్స్ నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. సిఐటియు డివిజన్ కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు మాడుగుల మండల నాయకులు ఇరట నరసింహమూర్తి ప్రాజెక్ట్ అధ్యక్షురాలు జానకి కార్యదర్శి రామలక్ష్మి భాగ్యలక్ష్మి ఉమా వర్కర్స్ పాల్గొన్నారు.

## జుత్తాడ కళ్యాణమండపం నిర్మాణానికి 10 లక్షలు మంజూరు :ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం, జనవరి 23, ప్రభాతవార్త

చోడవరం మండలంలోని జుత్తాడ గ్రామంలో కమ్యూనిటీ హాలు నిర్మాణానికి పదిలక్షల రూపాయలు మంజూరు అయ్యాయని ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మంగళవారం తెలిపారు. గుంటూరుకు చెందిన రాజ్యసభ సభ్యుడు ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి ఎంపీ నిధులు నుండి మంజూరు చేశారని, ఈ నిధులతో గ్రామంలో బీసీ కాలనీలో కమ్యూనిటీ హాలు నిర్మిస్తారని చెప్పారు. ఈ మేరకు నిధులు విడుదల చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని ఆయన తెలిపారు. ఇప్పటివరకు కళ్యాణ మండపం లేకపోవడంతో గ్రామస్తులు ఏమైనా కార్యక్రమములు జరిగితే రోడ్డు మీదే చేసుకోవడం జరిగేదని ఇందువలన ఇబ్బంది పడేవారని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ పరిస్థితి పరిశీలించి ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని కళ్యాణమండపం మంజూరు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఈ నిధులు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా నిధులు విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకి సర్పంచ్ ప్రసాద్, వైఎస్సార్ సీపీ కార్యకర్తలు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## రానున్న అసెంబ్లీ ఎన్నికల బరిలో స్వతంత్ర అభ్యర్థిగా ఆడకట్ల వైకుంఠరావు పోటీ

### అరకు నియోజకవర్గం నుంచి పోటీ చేస్తా -నన్ను గెలిపిస్తే గిరిజన హక్కులు, చట్టాలు కాపాడుతా -గంగమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలనంతరం ప్రకటన -ప్రజా సమస్యలు తెలిసిన నన్ను గెలిపించండి -విలేకరుల సమావేశంలో ఆడకట్ల వైకుంఠరావు అలియాస్ అర్జున్ పోటీ

ముంచంగిపుట్టు, జనవరి 23, ప్రభాతవార్త



రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తానని అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచింగిపుట్టు మండలం, సుజనకోట పంచాయితీ, సుజనకోట గ్రామానికి చెందిన ఆడకట్ల వైకుంఠరావు అలియాస్ అర్జున్ ప్రకటించారు. ఈ సందర్భంగా మంగళవారం సుజనకోట గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి అమ్మ వారి ఆలయంలో కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ నా జన్మస్థలం పెదబయలు మండలం, వనభంగి పంచాయితీ కేంద్ర గ్రామంలో 1972 సంవత్సరంలో జన్మించానని, గత 20సం.గా ముంచింగిపుట్టు మండలం సుజనకోట పంచాయితీ కేంద్ర గ్రామంలో కుటుంబంతో జీవిస్తున్నానని చెప్పారు. గిరిజన ప్రాంతం నుండి ఎన్నికైన ఏ ఒక్క ఎమ్మెల్యేలు శాసనసభలో గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏనాడు గొంతెత్తి మాట్లాడిన దాఖలను లేవని, దీనిలో దృష్టిలో పెట్టుకుని ఒక విద్యవేత్తగా, గిరిజన ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను అవగాహన కలిగిన వ్యక్తిగా రానున్న 2024 ఎన్నికల్లో అరకు నియోజకవర్గానికి స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగాలని నిర్ణయించుకున్నానని ఆయన చెప్పుకొచ్చారు. అరకు నియోజకవర్గాన్ని కుట్రలు, కబ్జా రాజకీయాల బారి నుంచి కాపాడేందుకే తాను స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నట్లు తెలిపారు. అరకు నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు మంచి వైపే ఉంటారని, తాను స్వచ్ఛమైన రాజకీయాల కోసం పోరాటం చేస్తాన్నారు. నియోజకవర్గ ప్రజల కష్టాలను చూశానని, వారి సమస్యలను తీర్చడానికి బరిలో నిలవనున్నట్లు చెప్పారు. అందుకే రాజకీయ పార్టీలకు దూరంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానన్నారు. నియోజకవర్గ ప్రజలు తనకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని సంపూర్ణ విశ్వాసం ఉందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలుగా వీరసేవ కార్యక్రమాలు పాల్గొంటూ ప్రజలకు సుపరిచితుడుగా అందరితో మమేకమై మండలంలో తన సేవా పనులు చేస్తున్నానని ఆయన అన్నారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందితే కుల మతాలకతీతంగా పనిచేస్తానని, గిరిజన ప్రాంత ప్రజల గుండె కావాలంటే జీవో నెంబర్ 3,1/70 చట్టం అమలకు సాయశక్తుల తనవంతు కృషి చేస్తానని ఆయన చెప్పుకొచ్చారు.

## పాలన చేరువకే సచివాలయాల రూపకల్పన : ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్



గొలుగొండ, జనవరి 23, ప్రభాతవార్త

ప్రభుత్వ పాలన ప్రజల వద్దకే అందేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయాల రూపకల్పన చేసి నేడు అందుబాటులోకి తీసుకువచ్చారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్ అన్నారు. గుండుపాల పంచాయతీలో నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అందించాలనే సదుద్దేశంతో గ్రామ సచివాలయాలను రూపొందించారని తెలిపారు. పంచాయతీలో ప్రజలకు ఏ అవసరం ఉన్నా నేరుగా గ్రామములోనే తెలియజేసి అక్కడే పరిష్కారం చూపుతారని ఉన్నారు. ప్రజల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి పాటుపడుతున్నారని ఎన్నో సంక్షేమ పథకాలను ఏ సిఫార్సు లేకుండా అర్హత ఒకటే కొలమానంగా అందించిన ఘనత వైసిపి ప్రభుత్వందే అన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు మరొక్కసారి వైసీపీ ప్రభుత్వానికి మద్దతు తెలపాలని మీ ఓటు ద్వారా జగన్మోహన్ రెడ్డిని రెండవసారి ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. అన్ని వసతులు రూపకల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని త్వరలోనే గ్రామాలకు మహర్దశ పట్టణం ఉందన్నారు. అనంతరం నూతన కార్యాలయాన్ని పరిశీలించి స్థానిక సిబ్బందితో మాట్లాడారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సచివాలయాల కన్వీనర్ కొరుప్రోలు ఫణి శాంతా రాం, సర్పంచ్ జాగు లక్ష్మి, జాగు రామకృష్ణతోపాటు ముఖ్య నాయకులు, అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్లు తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేసుకోవాలి

మాధవధార, జనవరి 23, ప్రభాతవార్త



రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా ఉప రవాణా కమిషనర్ వారి కార్యాలయంలో డ్రైవర్లతో అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో 200 మంది డ్రైవర్లు పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆర్.మురళి ఐఏఎస్ ఎస్పి సిబిఐ విశాఖపట్నం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నిబంధనలను పాటించాలని అధిక ప్రమాదాలు, మరణాలు అధిక వేగంతో వాహనాలని నడపడం వలన, తక్కువ దూరమే అని రాంగ్ రూట్లో వాహనాలను నడపడం ద్వారా ప్రమాదాలు గురై ప్రాణాలను కోల్పోతున్నారని ఆయన తెలిపారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, ఇతర శాఖలో రహదారి భద్రతకు సంబంధించిన తగు చర్యలను తీసుకున్న ప్రజలు కూడా రవాణా శాఖ పోలీస్ శాఖఖకు సహకరించి రహదారి భద్రత నిబంధనలను పాటించాలని ఆయన కోరారు. పోలీను, రవాణాశాఖలు ఎన్‌ఫోర్స్‌మెంట్ చేసి రహదారి నిబంధనలను పాటించని వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. డ్రైవర్లకు వాహనాలను నడిపేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. గుడ్ సమారిటన్ గైడెన్స్ పాటించాలని సూచించారు. డిటిసి రాజరత్నం మాట్లాడుతూ ఎన్ఏడి పై ఓవర్‌పై ద్విచక్ర వాహనాలు నడపకూడదని అలాగే ప్రతి ఒక్కరు కూడా హెల్మెట్ ధరించాలని సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలను నడపకూడదని రహదారి భద్రత నిబంధనలను తప్పనీసరిగా పాటించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా శంకర్ ఫౌండేషన్ వారి నేతృత్వంలో డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది వారికి ప్రతేక ధన్యవాదాలు తెలియజేశారు. డిటిసి రాజరత్నం ఆర్టీఓలు ఆర్సిహెచ్ శ్రీనివాస్, ఐ.వేణుగోపాలరావు, మోటార్ వాహన తనిఖీదారులు గణేష్ రెడి, రాఖీ మునిషా, ఏవో ఐ.రఘుబాబు పాల్గొన్నారు.

## పోరాడి రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపించిన అంగన్వాడీలు

### సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పిన కిరణ్



వి.ఆర్.పురం, జనవరి 23, ప్రభాతవార్త

తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 43 రోజుల పాటు అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేసిన పోరాటం రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపించిందని సిపిఎం జిల్లా కార్యాదర్శి బొప్పిన కిరణ్ పేర్కొన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన కోర్కెలను పరిష్కరించెందుకు చర్చల అనంతరం అంగీకరించిన విషయం విధితమే. దీంతో మంగళవారం మండల కేంద్రం రేఖపల్లిలో అంగన్వాడీలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యాదర్శి బొప్పిన కిరణ్, సిఐటియు జిల్లా కార్యాదర్శి పల్లపు వెంకట్, సిఐటియు జిల్లా సహాయ కార్యాదర్శి పూనెం సత్యనారాయణలు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీ వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిద్రాహారాలు మాని, పండగలు పబ్బాలు వదులుకొని వీరోచిత పోరాటం చేశారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అసంఘటిత రంగ కార్మికుల పట్ల చిత్త శుద్ధితో వ్యవహరించి, వారి న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి పాటు పడాలన్నారు. సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గమని, పోరాడి ప్రభుత్వం మెడలు వంచిన అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మహిళలకు వారు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా నాయకులు సున్నం రంగమ్మ, జిల్లా కమిటీ సభ్యులు నాగమణి, మండల కార్యదర్శి ముసురు రాజేశ్వరి, సిపిఎం మండల కార్యదర్శి సోయం చినబాబు, ఆ పార్టీ మండల నాయకులు పంకు సత్తిబాబు, గుండెపూడి లక్ష్మణరావు, నాలారపు ప్రకాష్ రావు, కమ్మచిచ్చు సత్యనారాయణ, చేరపు తాతబాబు రెడ్డి, పిఎన్ఎం కమిటీ నాయకులు సి.హెచ్.సుబ్బారావు పాల్గొన్నారు.

## వైసిపి వెంటే అమ్మపేట ప్రజలు



గొలుగొండ, జనవరి 23, ప్రభాతవార్త

అమ్మపేట గ్రామంలో వైసీపీ నుండి టిడిపిలోకి ఎవరు చేరలేదని వైసీపీకి చెందిన వారంతా తమ పార్టీలోనే ఉన్నారని స్థానిక వైసిపి నాయకులు ఈగల పెదబాబులు రమణ అన్నారు. మంగళవారం వైసీపీకి చెందిన గ్రామ సర్పంచ్ నిద్ర దేవుడు నాయుడు టిడిపి తీర్థం పుచ్చుకోవడంపై గ్రామ వైసిపి నాయకులు స్పందించారు. విలేకరుల సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షుడితోపాటు ఉప సర్పంచ్ వార్డు మెంబర్లు మాట్లాడుతూ అమ్మపేట సర్పంచ్ నిద్ర దేవుడు నాయుడు మొదటి నుంచి టిడిపికి అనుకూల వ్యక్తి సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి నాయకుల మద్దతుతోనే గెలిచాడని అన్నారు. ఎన్నికల అనంతరం అధికారంలో వైసిపి ఉందని తమకు పార్టీకి వచ్చాడని ఆరోపించారు. తమ పార్టీలో ఉంటూ టిడిపి నాయకులుకు అనుకూలం గా ఉంటూ వైసీపీ నాయకులకు వ్యతిరేకంగా పనిచేస్తూ వచ్చాడని అన్నారు. దీంతో అతనిని పార్టీ పక్కన పెట్టిందని వీరు తెలిపారు. పార్టీ పట్టించుకోకపోవడంతో ఆయన టిడిపికి వెళ్లడని అన్నారు. పంచాయతీ తమ పార్టీ నుంచి గెలిచిన ఆరుగురు వార్డు మెంబర్లు, ఓటర్లు ఇప్పటికీ వైసీపీ వైపే ఉన్నారని వారు స్పష్టం చేశారు.

## దగ్గరుండి 30 అడుగుల రోడ్డు పనులను పర్యవేక్షిస్తున ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, జనవరి 23, ప్రభాతవార్త

30 అడుగుల రోడ్డుకు ఇరు ప్రక్కల పచ్చదనం శోభిల్లే రీతిలో మొక్కలు నాటే కార్యక్రమంపై సోషల్ ఫారెస్ట్ అధికారులతో ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చర్చించారు. మంగళవారం సీసీ రోడ్డు శంకుస్థాపన అనంతరం నర్సీపట్నంలో ఇప్పటికే మెయిన్ రోడ్డు విస్తరణ పనులు మరింత వేగవంతంగా జరుగుతున్నాయా లేదా అని తెలుసుకున్నారు. డివైడర్‌కి సంబంధిం చి 90శాతం పనులు పూర్తయ్యాయి. మరొక పది రోజుల్లో రోడ్డుపై అడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించేందుకు అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. 30 అడుగుల రోడ్డు పనులు శరవేగంగా జరిగేం దుకు వీలుగా ఆయన దగ్గరుండి పనులను పర్యవేక్షిస్తున్నారు. ప్రస్తుతం మున్సిపాల్టీలోని అన్ని వార్డుల్లో రూ.30లక్షల అదనంగా వచ్చిన నిధులతో సిసి రోడ్లకు శంకుస్థాపన, పనులు పూర్తి అవ్వడాన్ని ప్రజలు గమనిస్తున్నారు. ఈ నేపథ్యంలో మెయిన్ రోడ్‌లోని పనులు వేగంగాను, 30 అడుగులు రోడ్డు పనులు శరవేగంగా జరిగేందుకు ఎమ్మెల్యే సాయి శక్తుల కృషి చేస్తున్నారు. దగ్గరుండి ప్రతిరోజు పనులను పర్యవేక్షించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ కార్యక్రమాలు కూడా ఆయన హాజరవు తున్నారు. పట్టణంలో మెయిన్ రోడ్డు ట్రాఫిక్ తగ్గేందుకు విలువ 30 అడుగుల రోడ్డు అతి త్వరలోనే అందుబాటులోకి రానుంది. ప్రజలు ఇప్పటికే ఎమ్మెల్యేకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## లోకేష్ నాయకత్వం యువతకు అవసరం

### ఘనంగా యువ నేత లోకేష్ జన్మదిన వేడుకలు : మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



అరకులోయ, జనవరి 23, ప్రభాతవార్త

రాష్ట్రంలో యువకులకు నారా లోకేష్ నాయకత్వం ఎంతో అవసరమని తెలుగుదేశం పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. మంగళవారం అరకులోయ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా తెలుగు శ్రేణులతో కలిసి శ్రావణ్ కుమార్ కేక్ కట్ చేసి నారా లోకేష్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ తాతయ్య స్వర్గీయ నందమూరి తారక రామారావు, తండ్రి అడుగుజాడల్లో యువ నాయకుడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకున్నారన్నారు. తెలుగు ప్రజల ఆదరణ ఆశీస్సులతో నారా లోకేష్ చేపట్టిన యువకుల చైతన్యం కోసం యువగళం పాదయాత్ర చేపట్టి చైతన్యం కలిగించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ ప్రగతి పట్టాలపై ఎక్కించి దగాపడ్డ ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ ప్రజానీకానికి నేనున్నాని ధైర్యం నింపిన గొప్ప యువనేత లోకేష్ అని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అండిభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, మాజీ వైస్ ఎంపీపీ పొద్దు అమ్మన్న, అరకు పార్లమెంట్ మహిళ ప్రధాన కార్యదర్శి ఎల్‌బి కళావతి, అరకు అసెంబ్లీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి దన్నయిక రమేష్, టీడీపీ యువ నాయకులు మురళి, స్వామి, కామేష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ విగ్రహా శంకుస్థాపన, భూమి పూజ

### ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు -వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వంతల రాజేశ్వరి



ఎటపాక, జనవరి 23, ప్రభాతవార్త

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఎటపాక మండలంలోని పురుషోత్తపట్నం గ్రామంలో పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, టీడీపీ నియోజకవర్గ ఇంఛార్జి వంతల రాజేశ్వరి, టీడీపీ రాష్ట్ర తెలుగు రైతు మాజీ అధ్యక్షులు తాళ్లూరి పంచాక్షరయ్య, తెలంగాణ టిఎన్.టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు చేతుల మీదుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహ శంకుస్థాపన, భూమిపూజ చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు పార్టీ జెండాను ఆవిష్కరించి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా కేకు కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాబోవు సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకుని రాబోయే సార్వత్రిక ఎన్నికలలో తెదేపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. నారా లోకేష్ ను ఆదర్శంగా తీసుకొని ప్రతి కార్యకర్త సైనికునిలా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలన్నారు. యువగళం పాదయాత్రతో ప్రజల మన్ననలు పొందిన గొప్ప యువ నాయకుడు లోకేష్ అన్నారు. ఆయన నాయకత్వాన్ని స్ఫూర్తిగా తీసుకొని అన్ని వర్గాల ప్రజలు, యువకులు రాజకీయాల్లో రాణించాలన్నారు. అనంతరం వైసిపి నుండి టిడిపిలోకి నలుగురు వార్డు మెంబర్లు, ముఖ్య నాయకులు జాయిన్ కాగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

## కార్మిక సంక్షేమమే ఐఎన్టియుసీ ప్రధాన లక్ష్యం

గాజువాక జనవరి23, ప్రభాతవార్త



కార్మిక సంక్షేమం, సంస్థ పరిరక్షణకు ఇంటుక్ విశేష కృషి చేస్తుంది అని యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్ అన్నారు. మంగళవారం ప్లాంట్ ఇన్స్రుమెంటేషన్ విభాగ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటుక్ అధికారంలోకి ఉన్న సమయంలోనే కార్మిక సంక్షేమ జరిగిందని, అదే విధంగా కార్మికులకు ఆర్థిక పరమైన ప్రయోజనాలు కలిపించమని పేర్కొన్నారు. సీఐటీయూ, ఏఐటీయూసీ కార్మికులను ముంచాయని ఆరోపించారు. ఈ సందర్భంగా విభాగ నూతన కమిటీని ఎన్నుకున్నారు. హెచ్ఓడి బిష్ణు రామ్, జిఎం శేషగిరిరావుకు నూతన కమిటీని పరిచయం చేశారు. వై.వి.రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కారు రమణ, గంట్యాడ గురుమూర్తి, గంట్యాడ పైడిరాజు, ఎస్ఏ నాయుడు, మొలి ఈశ్వరరావు, మల్లేశ్వరరావు పిఎస్పీ, వై నాగేశ్వరరావు, నూతన కమిటీ సభ్యులు కన్వీనర్ టిఎల్ ఎన్ రాజు, ఎంఆర్. నాగేశ్వరరావు అధ్యక్షులు, వి.రంగారావు కార్యదర్శి, కోరబిల్లి అప్పారావు ఆర్గనైజర్ సెక్రెటరీ, కే.కాంతారావు కోశాధికారి, 25 కమిటీసభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో జెఎల్‌ఎం మృతి

నెల్లిమర్ల, జనవరి 23 ప్రభాతవార్త



మండలంలోని గుషిణి గ్రామంలో జూనియర్ లైన్‌మేన్‌గా పని చేస్తున్న రెడ్డి కోటారావు విధి నిర్వహణలో విద్యుత్ షాక్‌తో అదే గ్రామంలో మంగళవారం మృతి చెందాడు. విధి నిర్వహణలో భాగంగా కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌కు విద్యుత్ సరఫరా కలిపేందుకు స్తంభం ఎక్కి పని చేస్తుండగా 11కె.వి వైర్లు తగలడం వల్ల విద్యుత్‌షాక్‌కు గురై కిందపడి అక్కడికక్కడే మృతి చెందాడు. విద్యుత్‌శాఖ ఏఈ ఇచ్చిన ఫిర్యాదు మేరకు నెల్లిమర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు కోటారావు జిల్లాలోని జామి గ్రామానికి చెందిన వాడు. అవివాహితుడు. కోటరావు మృతి పట్ల గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సచివాలయం ఉద్యోగులు సంతాపం ప్రకటించారు.

## ఘనంగా నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు

నెల్లిమర్ల, జనవరి 23 ప్రభాతవార్త



నెల్లిమర్ల మండలం కొత్తపేటలో తెలుగుదేశంపార్టీ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రోతు బంగార్రాజు, కార్యక్రమానికి హాజరైన బొబ్బిలి నియోజకవర్గ నాయకుడు బేబినాయన భారీ కేకును కట్ చేసి వేడుకలు జరుపుకొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు వారసుడు, కుమారుడు నారా లోకేష్ తండ్రి అడుగు జాడల్లో నడుస్తూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలుగుదేశం విజయానికి లోకేష్ కీలక పాత్ర పోషించగల సమర్థుడని అన్నారు. అలాగే రామతీర్థం రామస్వామి వారి దేవస్థానంలో లోకేష్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజ కార ్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవిశేఖర్, మండల కమిటీ అధ్యక్షుడు కడగల ఆనందకుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి, రాష్ట్ర కార్యదర్శి పతివాడ తమ్మినాయుడు, జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, పార్టీ నాయకులు పతివాడ అప్పలనాయుడు, పతివాడ అప్పలనారాయణ, విక్రమ్ జగన్నాథరావు, పార్టీ నాయకులు అట్టాడ శ్రీధర్, పసుపులేటి గోపి, అవనాపు సత్యనారాయణ, బొంతు వెంకటరమణ, గురాన చక్రధర్, మహిళా నారయకురాలు చిల్ల పద్మ, చీకటి సుహాసిని, బొంతు ఉమ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉద్యమ స్ఫూర్తి చారిత్రాత్మకం

గజపతినగరం, జనవరి 23 ప్రభాతవార్త



గత 43 రోజుల పాటు తమ డిమాండ్ల పరిష్కారం కోసం పోరాడే ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుని సమ్మె విరమించిన అంగన్వాడీలు గజపతినగరంలో మంగళవారం బారీ కేకును కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా గౌరవాధ్యక్షురాలు వి.లక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీల పోరాట పటిమ స్ఫూర్తిదాయకమైనదని అన్నారు. ప్రభుత్వం ఎన్ని బెదిరింపులు చేసిన లొంగకుండా విజయవంతంగా ఉద్యమాన్ని కొనసాగించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం దిగువచ్చి తమ సమస్యల పరష్కారానికి హామీ ఇవ్వడం వల్లే సమ్మెను విరమించడం జరిగిందని ఆమె అన్నారు. ప్రభుత్వాలు మొండిగా వ్యవహరించడం ప్రజాస్వామ్యానికి తూట్లు పోడవడం వంటివని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు నాగమణి, సన్యాసమ్మ, నర్సమ్మ, దమయంతి, వాణి, రమణమ్మ, రాములమ్మ, పద్మ, సుజాత, వ్యవసాయ కార్మిక సంఘ నాయకుడు జి.శ్రీనివాస్, రైతు సంఘం నాయకుడు రాకోటి రాములు, ఐద్వా సహాయ కార్యదర్శి ఆర్.హరికృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గజపతినగరం, జనవరి 23 ప్రభాతవార్త



వైసిపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న జగనన్న ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ గార తవుడు అన్నారు. మండలంలోని కెంగువ గ్రామంలో ఆరోగ్య సురక్ష -2 కింద మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని తవుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయడంతో పాటు ఉచితంగా మందులు కూడా పంపినీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు బెల్లాన త్రినాధరావు, సర్పంచ్ కొండల సూరప్పడు, లెంక గణేష్, ఎంపిటిసి కొండల సునీత, ఉప సర్పంచ్ రామకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆసరాతో అక్కచెల్లమ్మల జీవితాల్లో వెలుగు

గరివిడి, జనవరి 23 ప్రభాతవార్త



స్వయం సహాయక సంఘాల అక్క చెల్లమ్మల జీవితాల్లో వెలుగు కిరణాలు ప్రజ్వరిల్లింపజేయడమే వైకాపా సర్కార్ ధ్యేయమని గరివిడి మండల వైకాపా నాయకులు అన్నారు. మహిళల మోముల్లో దరహాసం కోసం తపించే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని వారు పేర్కొన్నారు. మహిళా పక్షపాతిగా నిలిచే జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని, అండగా నిలవాలని వారు మహిళా మూర్తులను కోరారు. మండల కేంద్రంలో గల వైఎస్సార్ క్రాంతి పదం మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం వైఎస్సార్ ఆసరా నాలుగో విడత నిధులు సీఎం విడుదల చేసిన ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన ప్రజాప్రతినిధులు, వైకాపా నాయకులు అనంతరం మాట్లాడుతూ మహిళాభ్యున్నతికి పాటు పడే జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేసే బాధ్యత మహిళలదేనని జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీనివాసరావు, ఎంపిపి ప్రతినిధి, మాజీ ఎఎంసి చైర్మన్ మీసాల విశ్వేశ్వరరావు, గరివిడి మండల వైకాపా అధ్యక్షుడు కొణిశి కృష్ణంనాయుడు, పి.కుమార్, పొన్నాడ కుమార్, బమ్మిడి కార్తీక్‌లు అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ గొర్లె బాస్కరరావు, వైఎస్సార్ క్రాంతి పదం ఎపిఎం లోపింటి పద్మ తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

గరివిడి, జనవరి 23 ప్రభాతవార్త



టీడీపీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు మంగవారం చీపురుపల్లిలో ఘనంగా జరిగాయి. జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో కేకుని నాగార్జున కట్ చేసి లోకేష్‌కి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం శ్రేణులు పెద్ద సంఖ్యలో పాలొగని ఆనందోత్సహాలతో శుభాకాంక్షలు తెలిపారు. కేకు మిఠాయిలు పంచిప ఎట్టుకుని నాయకులు కార్యకర్తలు ఆనందం పొందారు. ఈ సందర్భంఆ నాగార్జున మాట్డాతూ రాష్ట్రానికి లోకేష్ లాంటి యువ నాయకులు అవసరమన్నారు. సుదీర్ఘ పాదయాత్ర సమయంలో అన్ని వర్గాల ప్రజలతో ఆయన మమేకమయ్యారని, వారి కష్టాలను కళ్లారా చూసి చలించిపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజపకవర్గ టీడీపీ నారయకులు పైలబలరాం, రౌతు కామునాయుడు, వెన్నె సన్యాసినాయుడు, తిరుమలరాజు కిరణ్‌కుమార్‌రాజు దన్నాన రామచంద్రుడు, చనమల మహేశ్వరరావు, తాడ్డే సన్యాసినాయుడు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో నైపుణ్యతను వెలికి తీయాలి



బొబ్బిలి, జనవరి 23 ప్రభాతవార్త

విద్యార్థులలో గల విజ్ఞానాన్ని వెలికి తీయడానికి, విద్యార్థుల ఉజ్వల భవితకు ఊతములైన, మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల నందు విద్యార్థుల నాలెడ్జ్‌ను పరీక్షించడానికి జాతీయ స్థాయిలో ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాలెడ్జ్ అప్టిట్యూడ్ టెస్ట్ జాతీయ స్థాయి పోటీ పరీక్షలో చిరస్మరణీయమైన విజయాలను తన శాశ్వత చిరునామాగా మార్చుకున్న స్థానిక బొబ్బిలి శ్రీ చైతన్య విద్యార్థులు 26 మంది క్యాష్ బహుమతిని, 75 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్‌ఉ 189 మంది విద్యార్థులు మెరిట్ సర్టిఫికేట్‌ను సాధించడమే కాకుండా మ్యాథ్స్ అప్టిట్యూడ్ టెస్ట్ విభాగానికి చెందిన 13 విద్యార్థులు 20 వేల రూపాయలు నగదు బహుమతిని, ఫిజిక్స్ అప్టిట్యూడ్ టెస్ట్ విభాగనందుం ఆరుగురు విద్యార్థులు ఏడు వేల రూపాయలు నగదు అందుకున్నారు. ఇంతటి అద్భుత విజయాన్ని సాధించిన విద్యార్థులను, బొబ్బిలి శ్రీ చైతన్య బ్రాంచ్‌ను, ఏజీఎం సురేష్, ఆర్.ఐ శ్రీనివాస్, కోఆర్డినేటర్ బాలరాజును ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు.

## హనుమాన్ దేవాలయం అభివృద్ధికి కృషి

గుర్ల, జనవరి 23 ప్రభాతవార్త



మండలంలో రెడ్డిపేట (అంజనాద్రిపురం) గ్రామంలో ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంను అభివృద్ధికి కృషి చేస్తానని గ్రామ యువకుడు కర్రోతు శరత్‌కుమార్ తెలిపారు. అయోధ్యలో బాల రామయ్య ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామంలో ఉన్న ఆంజనేయ కోవెలలో శ్రీరామ నామంతో గ్రామస్తులతో కలిసి దీపాల అలంకరణతో రామ నామ మంత్రోచ్చారణతో పూజలు నిర్వహణలో శరత్ పాల్గొన్నారు. అంతేకాకుండా గ్రామస్తులు చూడటానికి ఎల్ఈడి తెలర తన సొంత ఖరుచలతో ఏర్పాటు చేశారు. రాత్రి కోవెలలో భజన కార్యక్రమం ఏర్పాటు చేసి రామయ్యపై తనకున్న భక్తి చాటుకున్నారు. హనుమాన్ దేవాలయంకు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ తిరుమలరావు

రామభద్రపురం, జనవరి 23 ప్రభాతవార్త



మండలంలోని ఆరికతోట గ్రామంలో గల పోలింగ్ కేంద్రాలను పరిసరాలను పరిశీలించి పోలీస్ అధికారులు గ్రామస్తులతో సమావేశమై తగు సూచనలు చేశారు. రానున్న ఎన్నికల్లో అందుకు ఏకమై ఎవరి ఓటు వారు సక్రమంగా వినియోగించుకోవాలని ప్రభుత్వ నియమ నిబంధనలను అతిక్రమించరాదన్నారు.

## యువతిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

గరుగుబిల్లి, జనవరి 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని వల్లరిగుడబ గ్రామానికి చెందిన ఎం.లక్ష్మి ఈ నెల 18వ తేదీన ఇంటి నుంచి అలిగి వెళ్ళిపోయింది. ఈ మేరకు లక్ష్మి తల్లి సరస్వతి ఈ నెల 20వ తేదీన గురుగుబిల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో స్థానిక హెడ్ కానిస్టేబుల్ ఎస్.ఈశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. స్థానికుల కుటుంభ సభ్యుల సమాచారం మేరకు విశాఖపట్నంలో లక్ష్మి ఉన్నట్లు గుర్తించి సిబ్బంది సహాయంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకురావడం జరిగిందని హెచ్.సి ఈశ్వరరావు తెలిపారు. పెళ్లయిన లక్ష్మి భర్తతో స్వల్ప మనస్పర్థలు కారణంగా ఎవరికి సమాచారం ఇవ్వకుండా వెళ్ళి పోయిందని పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం స్థానిక సచివాలయ మహిళా పోలీసు గొర్లె భవాని సమక్షంలో లక్ష్మిని తల్లి సరస్వతికి అప్పగించడం జరిగిందని పేర్కొన్నారు.

## జనసైనికులు వైసిపిలో చేరిక

విజయనగరం అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త

నగరంలోని గాజులరేగ ప్రాంతానికి చెందిన యాభై మంది జనసైనికులు డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ పార్టీ కండువాలను వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.ఎస్‌జగన్మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రజా సంక్షేమ పాలనకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరడం ఆహ్వానించదగ్గ పరిణామమని మనస్ఫూర్తిగా స్వాగతం పలుకుతున్నామన్నారు. ఎన్నికలు ఉన్నా లేక ప్రజా సేవ చేయడం తమ అభిమతమని పేర్కొన్నారు. 2019 ఎన్నికల అనంతరం తాను గెలిచిన తరువాత నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశామన్నారు. గాజులరేగ ప్రాంతంలో రహదారులు, ఆసుపత్రి, వాటర్‌ట్యాంకు నిర్మాణంతోపాటు పైపులైన్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేనపార్టీ కలిసి పోటీ చేస్తున్నాయని అయితే ఆ నాయకులు ఎవరో బంగ్లా నేతలకు తెలియదన్న విషయాన్ని గుర్తు చేశారు. స్థానిక నాయకత్వం ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని అదే వైసిపి సిద్ధాంతమన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు ఆశపు వేణు, సీనియర్ కార్పొరేటర్ కేదారిశెట్టి సీతారామ్మూర్తి, గాజులరేగ కార్పొరేటర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అంబరాన్నితాకిన పోలమాంబ సంబరాలు

బొబ్బిలి;మక్కువ ,జనవరి23ప్రభాతవార్త:



అంగరంగవైభవంగా శంబరపోలమాంబ యాత్ర.పార్వతీపురం జిల్లా, మక్కువ మండలం శంబరగ్రామంలో ప్రతీ యాడాది శంబర పోలమాంబ యాత్ర జరపుకోవడం ఆయనవాయితీ మంగళవారం గిరిజనలు కులదైవంగా భావించే పోలమాంబ యాత్ర 3శతాబ్ధాలుగా ఇక్కడ అమ్మవారి జాతర జరుపుకోవడం విశేషం.ఈ జాతరకు లక్షల సంఖ్యలలో ఆంద్రానుంచే కాదు,తెలంగాణ, ఒస్సా, క్షతీస్‌ఘడ్ తదితర ప్రాంతాలనుంచి భక్తులు వస్తారు. ఈఏడాదికూడా అన్నిప్రాంతాలనుంచి భక్తులు వచ్చి తమ మొక్కులు చెల్లించికొన్నారు.మంగలవారం మద్యాహన్నం 3గంటలకు ప్రారంభమయ్యేసిరిమానోత్సవంకు జిల్లా ఎస్పీవిక్రాంత్‌పాటిల్ పరివేక్షణలోసుమారు650మంది పోలీసులు పటిష్ట బందోబస్తు నడమం అమ్మవారి రదారోహన చేయడం జరిగింది.దేవదాయి శాఖ ఇఒ వివి సూర్యనారయణ, భక్తులకు ఏవిధమైన అసౌకర్యాం కలుగకుండా ఏర్పాటు చేపట్టారు. సిరిమాను 3గంటలకు పూజారి పేకాపు జగదీశ్వరరావు అధిరోహించారు. అనంతరం గ్రామంలో ఆనవాయితీ ప్రకాం గ్రామంలో ప్రధాన వీధులుగుండా రథం జయ జయధ్వణులు మద్య అంబరాన్నితాకిన సంబం భక్తులు కనువిందు చేసింది. సాలూరు. పాలకొండ, విజయనగరం ఆర్‌డీసి డిపోలనుంచి 170 బస్సులు నడుచున్నారు. నిఘానీడలో సంభరాలు ఎస్పీ స్వయ పరివేక్షణలోడ్రోనులు.సీసీ కెమారులు,ఎప్పటికప్పుడు క్రైం టీంలు ,షీ టీంలలోతోపాటు మఫ్టీలో మహిళా ,పురుష పోలీసులు పరివేక్షణ చేసారు.ఏవిధమైనవిద్యుత్ సమస్యరాకుండా విద్యుత్‌వాఖ తగు చర్యలుతీసుకొన్నారు.జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార యాత్రా స్థలం వద్దనుంచే పరివేక్షణ చేస్తున్నారు. అమ్మవారిని ధర్శించుకొన్న ప్రముఖులు రాష్ట్రఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర, బొబ్బిలి ఎమ్మెల్యే శంబంగి వెంకటచినఅప్పలనాయుడు, అతని సోదరులు వేణుగోపాలనాయుడు,మక్కువ ఎపిపి మర్రిపోలమ్మ మండలపార్టీ ప్రెసిడెంటు మామిడి రంగునాయుడు తదితరులు దర్శించుకొన్నారు.



## జాతీయ స్థాయిలో శ్రీచైతన్యవిద్యార్థులు హవా

బొబ్బిలి:జనవరి23ప్రభాతవార్త

జాతీయ స్థాయిలో శ్రీచైతన్యవిద్యార్థులు క్యాట్ ఒలంపియాడ్‌లో హవా సాగించారని పాఠశాల ప్రిన్సిపాల్ కోట మురళీధర్ తెలియజేసారు.మంగళవారం స్థానిక శ్రీచైతన్యపాఠశాల విద్యార్డులుఇలింపియాడ్‌లో 26మంది నగదు బహుమతులు75మంది గోల్డుమెడల్,189మందివిద్యార్థులు మెరిట్ సర్టిపికేట్లును సాధించారని తెలియజేసారు.13మంది విద్యార్డులుమ్యాథ్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్ విబాగనందు20వేలరూపాయులు,నగదు పొందారు .ఫిజిక్స్ఆప్టిట్యూడ్ టెస్ట్‌నందు6మంది7వేలరూపాయులు నగదు బహుమతి,కెమిస్ట్రీనందు7మంది 8వేలరూపాయులు నగదు,వ్యక్తిగతంగా 2000, 3వేలు, 1వెయ్య పొందిన విద్యార్డులు 18మంది అన్నారు.ఇంత అకండ విజయాన్నిపొందినది మాయొక్క ఉపాద్యాయుల అవిరల కృషియే అన్నారు.విద్యార్డులు తల్లిదండ్రు, ఉపాధ్యాయులు అభినందించారు.

## సమ్మెకు సహకరించిన వారికి ధన్యావాదంలు

బొబ్బిలి:జనవరి23ప్రభాతవార్త

అంగన్వవాడీ సహకరించినవారకు ధన్యావాదంలు అని సిఐటియూ జిల్లానాయకులు శంకరరావు తెలియజేసారు.మంగళ వారం బొబ్బిలిలో 42రోజులు చేసిన సమ్మె విజయవంతంగా ముగిసిందని అన్నారు.ఈసమ్మెలో కార్మికులు ప్రతిపక్షనాయకులు, ఉపాధ్యాయులు, మీడియా మిత్రులు సహకరించారని అన్నారు. ఈకార్యక్రమంలో అంగన్వడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జయహో బీసీ

విజయనగరం అర్బన్, జనవరి 23 ప్రభాతవార్త




తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు స్థానిక మెసానిక్ టెంపుల్లో జయహో బీసీ కార్యక్రమాన్ని విజయనగరం నియోజకవర్గం ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందుగా జయహో బీసీ అనే ఫ్లెక్సీపై సంతకాలు సేకరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పూసపాటి అదితి గజపతిరాజు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన తరువాత బీసీలకు ఒక్క మేలైనా జరిగిందా అని సభను ఉద్దేశించి సభకు వచ్చిన వారిని ప్రశ్నించారు. బీసీల అభివృద్ధి జరిగిందంటే అది నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి ఉన్నప్పుడు మాత్రమే జరిగిందని ఆమె అన్నారు. జగన్మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం అదోగతి పాలైందన్నారు. బీసీలు బాగుపడాలంటే మళ్ళీ ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని ప్రతీ ఒక్కరూ ఆ దిశగా కృషి చేయాలని ఆమె కోరారు. చంద్రబాబునాయుడు హయంలో బీసీలకు మంత్రి పదవులతో పాటు కార్పొరేషన్ పదవులను కూడా కేటాయిస్తూ బీసీల జీవనోపాధికి పరికరాలు అందజేసిన ఘనత చంద్రబాబునాయుడుదేనన్నారు. 2024 జరగబోయే ఎన్నికల్లో ప్రతీ బీసీ నాయకులు, కార్యకర్తలు కూడ చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేసేంతవరకు నిద్రపోరాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ ప్రదాన కార్యదర్శి కంది మురళీనాయుడు, జిల్లా బీసీ సంఘం నాయకుడు కోంద్రు శ్రీను, పార్టీ ప్రదాన కార్యదర్శి ఐ.వి.పి.రాజు, బొద్దల నర్సింగరావు, ప్రసాదుల లక్ష్మీప్రసాద్, బేగం పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం విజయనగరం
వార్త
25 Glorious years

## గ్రామ దేవత పండుగలో పాల్గొన్న సంధ్యారాణి

మక్కువ, జనవరి 23 ప్రభాతవార్త



కవిరిపల్లిలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి ఇంటి ఇలవేల్పు ముత్యాలమ్మ తల్లి అమ్మవారికి జాతరలో పండ్లు, పసుపు, కుంకుమలు ఇచ్చి ఫలాలను మోసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతియేటా సొంత ఇలవేల్పు ముత్యాలమ్మ ఘటాలను ఎత్తుకుఇ ఊర్లో తిరగటం ఆమెకు పరిపాటుగా వస్తుంది.

## అంగన్వాడీ విజయోత్సవ సభ

బాడంగి, జనవరి 23 ప్రభాతవార్త



బాడంగి ప్రాజెక్టు అంగన్వాడీ విజయోత్సవ సభలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. నిజాయితీగా పోరాడే వారిదే అంతిమ విజయమని సిఐటియు జిల్లా నాయకులు ఎ.సురేష్, బి.శ్రీనివాస్ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు ఎస్.గోపాలం అన్నారు. ప్రభుత్వం పివోలు సూపర్‌వైజర్లు ద్వారా ఎన్ని బెదిరింపులు దిగిన 42 రోజులు అంగన్వాడీలు పోరాడి విజయం సాధించినందుకు సిఐటియు జిల్లా కమిటీ అభినందులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాడంగి ప్రాజెక్టు అంగన్వాడీ అండ్ టీచర్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మి, రమణమ్మ, సెక్టార్ నాయకులు సీత, చంటి, సత్యవతి అంగనార్వడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా నాల్గోవిడత నిధులు విడుదల

పార్వతీపురం, జనవరి 23 ప్రభాతవార్త




వైఎస్సా ఆర్ ఆసరా కార్యక్రమం ద్వారా జిల్లాలో నాలుగో విడతలలో 378.39 కోట్లు నిధులు విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. మంగళవారం అనంతరపురం జిల్లా ఊరవకొండ నుంచి ముఖ్యమం త్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి స్వయం సహాయక పొదుపు సంఆలు వైఎసా ్సర్ ఆసరా పథకం నాలుగో విడత నిధులను విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశమందిరంలో నిర్వహించిన వైఎస్సార్ ఆసరా నాల్గవ విడత నిధులు విడుదల కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అలజంగి జోగారావుతో కలిసి జిల్లా కలెక్టర నిశాంత్‌కుమార్ స్వయం సహాయక సంఘాలకు 94.33 కోట్లు రూపాయల ఆసరా నిధులు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర మాట్లాడతూ వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా నాలుగో విడతలో జిల్లాలో 16669 స్వయం సహాయక పొదుపు సంఘాలకు చెందిన 1,83,077 మంది సభ్యులు బ్యాంకు ఖాతాలలో 94.33 కోట్లు రూపాయలను ముఖ్యమంరతి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి నేరుగా జమ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిప్ చైర్మన్ బోను గౌరీశ్వర, డిఆర్‌డిఎ పథక సంచాలకులు పి.కిరణ్‌కుమార్, లబ్దిదారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు పోరాడి విజయం సాధించారు

సాలూరు, జనవరి 23 ప్రభాతవార్త



అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్‌లు సమస్యలు పరిష్కరించాలని 42 రోజులుగా సమ్మె చేస్తున్న కాలంలో ప్రభుత్వం ఎన్నో ఆటంకాలను కల్పించిన వెనుకకు తగ్గకుండా పోరాడి విజయం సాధించారని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్.వై.నాయుడు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి ఇచ్చిన హామీలను వేతనాలు ఇతర డిమాండ్లు నెరవేర్చేందుకు ఒప్పుకోవడంతో సాలూరు అంగన్వాడీ కార్యకర్తలు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బోసుబొమ్మ సెంటర్లు ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శుళు నారాయణమ్మ, శశికళ కేకు కట్ చేసి అందరికీ పెంచి పెట్టారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులు తొలగిస్తామని బెదిరించిన అధికారులు ఎన్నోఇబ్బందులు పెట్టిన ఎదురు నలిచి విజయం సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో కుమారి, జానకి, శాంతి, తిరుపతమ్మ, ఉత్తరమ్మ, మరియమ్మ, పద్మ పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

## ఘనంగా లోకేష్ పుట్టిన రోజులు వేడుకలు

లక్కవరపుకోట, జనవరి 23 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల టీడీపీ పార్టీ కార్యాలయంలో మంగళవారం తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రదాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు వేడుకలను ఎల్.కోట మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి రాంప్రసాద్ దంపతులు పాల్గొని లోకేష్‌కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలుపుతూ, కేక్‌కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లలితకుమారి మాట్లాడుతూ తాతకు తగ్గ మనవుడుగా తండ్రికి తగ్గ తనాయుడుగా యువ నాయకులైన నారా లోకేష్ ఇలాంటి పుట్టిన రోజు వేడకలను మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లక్కవపుకోట మండల పార్టీ అధ్యక్షుడు చొక్కాఉల మల్లునాయుడు, ప్రదాన కార్యదర్శి కొట్యాడ ఈశ్వరరావు మాజీ జడ్పీటీసీ కరెడ్ల ఈశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యాయులు తూర్పాటి రామారావు, మాజీ ఎంపిటిసి మళ్ళా రామకృష్ణ, నియోజవర్గ డిఎస్ఎస్ఎఫ్ అధ్యఓఉడు డెక్కా ఈశ్వరరావు, కాకుపాలెం గ్రామం తూరుబిల్లి హరినాద్ తిమిడి గ్రామ చోవరపు శ్రీనివాసరావు, నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షు ఖాసాపేట సర్పంచ్ కోళ్ళ భూపాల్ నాయుడు, కమిటీ అధ్యక్షుడు కొట్టాన కృష్ణ దాసుపాలెం మాజీ సర్పంచ్ అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## రవాణశాఖ స్పెషల్ డ్రైవ్

మక్కువ, జనవరి 23 ప్రభాతవార్త



శంబర పోలమాంబ జాతర సందర్భంగా ఆర్డీవో సి.మల్లికార్జున రెడ్డి ఆదేశాల మేరకు శంబర గ్రామానికి భక్తులు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పరిమితికి మంచి వాహనాలలో భక్తులను ఎక్కించకుండా నడపాలని సూచించారు. వ్యక్తిగత ప్రైవేటు వాహనాలలో ప్రయాణించే వాహన చోదకులు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ ట్రిబుల్ రైడింగ్‌లు చేయకుండా పర్యవేక్షించారు. జాతర సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు అవగాహన కల్పిస్తూ పరిమితులు లేని వాహనాలకు కేసులు కట్టడం ప్రంట్ సిటు సిట్టింగ్ కూడా లేకుండా చేస భక్తులకు ఇబ్బంది కలగకుండా ప్రమాదాలు జరగకుండా ముందుగా డ్రైవ్ నిర్వహించ డంరిగింది. ఈ డ్రైవ్‌లో ముగ్గురు మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సాలూరు జీవిఎస్ ప్రసాద్, జి.సత్య నారాయణ, పార్వతీపురం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రమేష్ కుమార్, స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించారు.

ఇండియన్ బ్యాంక్
రింగ్‌రోడ్డు శాఖ, విజయనగరం
డి.నెం.20-18/1-36, శ్రీరామనగర్ కాలనీ, లీ ప్యారడైస్ ఫంక్షన్ హాల్ దగ్గర, 100 అడుల రింగ్ రోడ్డు, విజయనగరం

బంగారు నగల వేలము నోటీసు

ఈ దిగువ ఉదహరించిన వ్యక్తులు బంగారు నగల హామీపై మా బ్యాంకు తాలూక దిగువ దాఖలా నందు అప్పు తీసుకుని బ్యాంకు నిబంధనల ప్రకారం అప్పు తీర్చనందున, వారి బకాయి చెల్లించి వారి యొక్క నగలు విడిపించుకోవలసిందిగా కోరుచూ నోటీసు ద్వారా తెలియజేసినప్పటికినీ వారు ప్రతిస్పందించనందున, సదరు బంగారు నగలు **ది.09-02-2024, శుక్రవారం సాయంత్రం గం॥ 4-00 లకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు **ది.09-02-2024 మధ్యాహ్నం 3 గం॥లలోపు రూ.10,000/-లు** ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| క్రమ సంఖ్య | ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు మరియు చిరునామా | నిలువ తూకం మొత్తం గ్రాములలో |
|---|---|---|---|
| 1. | 6968691992 | దాసరి అప్పారావు, తండ్రి : డి. గురువులు, గంగిరెడ్ల పేట, గరివిడి, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ – 535501. | 14.00 |

ప్రదేశం : విజయనగరం
తేది : 23-01-2024
సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్, రింగ్‌రోడ్డు శాఖ, విజయనగరం

# తెలగలను బిసిలో చేర్చి న్యాయం చేయాలి

**డిమాండ్ చేస్తున్న తెలగకులస్తులు**



కవిటి, జనవరి23ప్రభాతవార్త

ఆర్థిక, సామాజిక, విద్యా, రాజకీయ పరంగా వెనుకబడి దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న తెలగ కులస్థులను బిసిలో చేర్చి న్యాయం చేయాలంటూ పలువురు తెలగ కుల ప్రతినిధులు మంగళవారంనాడు మండలరెవెన్యూ కార్యాలయానికి చేరి తహాశీల్దార్ రామచంద్రరరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భముగా ప్రతినిధులు మాట్లాడుతూ తెలగ కులస్థులు 1962సంవత్సరం వరకు బిసిల్లోనే ఉండేవారని తదనంతరం మమ్మల్లి బిసి జాబితాల్లో తెలగించడం వల్ల మా పిల్లల భవిష్యత్తు వారి విద్య అందని ద్రాక్షగా మిగిలిందని వాపోయారు. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంజనాథ కమీషన్, పుట్టుస్వామి కమీషన్లు ఆర్థిక, సామాజిక విద్యా, రాజకీయ పరంగా వెనుకబడి ఉన్న తెలగ కులస్థులను బిసిలో చేర్చి న్యాయం చేయాలని ప్రభుత్వానికి నివేదికలు అందించినా న్యాయం చేయలేదంటూ వారంతా వాపోయారు. తక్షణమే మా తెలగకులస్థులను బిసిలో చేర్చి మా బిడ్డల భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమములో పలువురు తెలగ కుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# సామంతులకు అండగా నిలుస్తా

**రిటైర్డ్ డిఎస్‌పి ఎస్ వెంకట వరప్రసాద్**

కవిటి, జనవరి23ప్రభాతవార్త



వెనుకబడిన సామంతులకు అన్ని విధాలుగా అండగా నిలస్తానంటూ రిటైర్డ్ డిఎస్‌పి శమళ్ళ వెంకట వరప్రసాద్ ముక్తకంఠంతో అన్నారు. ఈమేరకు మంగళవారంనాడు మండలం రాజపురం పంచాయితీ 16గ్రామాలకు చెందిన సామంతు కుల యువకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ సామంతులకు విధ్య, వైద్యం, ఉపాధి కల్పనపై తమ సహకారం ఉంటుందని అన్నారు. సామంతులకు ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తెస్తే తాను గాని తమ ప్రతినిధులు ద్వారా సహాయ సహకారాలు అందించే దిశగా ముమ్మర ప్రయత్నాలు చేసి న్యాయం చేస్తానని అన్నారు. ప్రతినిధులు సంక సునీల్‌కుమార్, గనేష్. నవీన్, లక్ష్మణరావు, లోకనాధం, డిల్లేశ్వరరావు, వెంకటేష్ అలానే ఒరియా కుల ప్రతినిధి మెగులిపురి సీతారాంలు పాల్గొన్నారు.

# కర సేవకులకు ఘన సన్మానం



కవిటి, జనవరి23ప్రభాతవార్త

కరసేవకులకు అభయాంజనేయస్వామి సంఘం, ఉషోదయ యువజన సంఘం అలానే కవిటి గ్రామ ప్రజలు సంయుక్తంగా ఘన సన్మానం నిర్వహించిన ఘటన సోమవారంనాడు రాత్రి చోటుచేసుకుంది. ఆయోధ్యలో రామమందిరం అలానే శ్రీరాముని విగ్రహం ప్రతిష్ట సందర్భముగా జరిగిన ఉత్సావాల్లో బాగంగా కవిటి కొత్తబస్టాండ్‌లో వెలసియున్న శ్రీఅభయాంజనేయ స్వామి వారి సన్నిదిలో సోమవారం నాడు కరసేవకులు స్వర్గీయ పొల్లాయి లోకనాధం బార్య డిల్లమ్మకు, ఉషోదయ కోశాధికారి కరసేవకులు మెర్రి ఆదినారాయణలకు ఘన సన్మానం చేపట్టారు. ఈ సందర్భముగా ఆరంగి మధు, బెందాళం రమేష్, పాండవ చంద్రశేఖర్, ఆరంగి త్రివిక్రమరావు, పాండవ రామారావు, జన్ని లోకనాధం, బావన రవిలతోపాటు పలువురు ప్రతినిధులు మాట్లాడుతూ 1991సంవత్సరంలో రామజన్మభూమి అంటూ ఆమోధ్య మా హిందుల ఆరాధ్య దైవం అంటూ నిరసలు, ధర్మాలు చేసి జైలుల్లో నెలరోజుల పాటు తిండి ఆహారాలు లేక ఆయోధ్య రామునికోసం శ్రమించిన కరసేవకులకు ఇదే మా చిరుకానుక అంటూ కొనియాడారు.

# ప్రభుత్వ పథకాలే జగనన్నకు శ్రీరామరక్ష

**జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు-అందరివాడు జగననన్న నర్తు రామారావు**

కవిటి, జనవరి23ప్రభాతవార్త



ప్రభుత్వ పథకాలే ముఖ్యమంత్రి జగనన్నకు శ్రీరామరక్ష అంటూ జెడ్‌పి చైర్మన్ విజయ సాయిరాజుతోపాటు ఎంఎల్‌సి నర్తు రామారావులు ముక్తకంఠంతో పిలుపినిచ్చారు. ఈమేరకు మంగళవారంనాడు కవిటిమండలం శిలగాం పంచాయితీలో శిలగాం-గొర్లెపాడు పంచాయితీ గ్రామాల్లో గడగడపకు కార్యక్రమాలను నిర్వహించి ప్రజలకు ప్రభుత్వ పథకాలు గూర్చి వివరించారు. ఈ సందర్భముగా జెడ్‌పి చైర్మన్ విజయసాయిరాజు మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా అర్హతే కొలమానంగా పథకాలు అందించే ఘనత, ఘనుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అంటూ కొనియాడారు. రానున్న ఎన్నికల్లో జగనన్నకు మనమంతా ఆదరించి విజమే లక్ష్యంగా పనిచేసి ఇచ్ఛాపురం నియోజకవర్గంలో వైసిపి జెండా ఎగురవేయాలని అన్నారు. అలానే ఎంఎల్‌సి నర్తు రామారావు మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా అందరివాడు ముఖ్యమంత్రి జగనన్న అంటూ కొనియాడారు. సామాజిక వర్గాలకు ముఖ్యంగా వెనుకబడిన బిసి వర్గాలకు జగనన్న సమయంలోనే న్యాయం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమములో ఎంపిపి కడియాల పద్మప్రకాష్, కంచిలి ఎంపిపి పైల దేవదాస్‌రెడ్డి, ఎఎంసి ఉపాధ్యక్షులు ఎలమంచి నీలయ్య, సర్పంచ్‌లు హేమలత, కరగాన వసంత, మురపాల లచ్చయ్య, బి గొనపపుట్టుగ సర్పంచ్ బద్రి ప్రకాష్‌లతోపాటు పలువురు నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 40వేల కల్తీ మద్యం మరణాలు

**ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు**





ఇచ్ఛాపురం, జనవరి 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చాక 40వేలకు పైగా కల్తీ మద్యం మరణాలు సంభవించాయని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఆయన జయహో బీసి రెడ్డిక బీసి సాధికార సమితి సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ఆవరణలో పూజలు నిర్వహించారు. అనంతరం భారీ బైక్‌ర్యాలీ చేపట్టి ఎర్రన్నాయుడు విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం 5లక్షల రూపాయల ఎంపీ నిధులతో నిర్మించిన బెల్లుపడ కొత్తేరుబంద రోడ్డు జామి ఎల్లమ్మ గుడి కమ్యూనిటీ హాలు భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఈదుపురం రోడ్డులో గల పార్టీ కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని అన్నారు. 3వ సారి బెందాళం అశోక్ ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ సాధిస్తారని అన్నారు. 151 సీట్లు గెలిచిన ఇచ్ఛాపురంలో తెలుగుదేశం పార్టీ పట్టు సడలేదని అన్నారు. ఏ వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరని అన్నారు. కరెంటు బిల్లులు, నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్ ధరలు పెరిగాయని అన్నారు. పరదాల మాటు ముఖ్యమంత్రి పర్యటనలు సాగిస్తున్నారని అన్నారు. మద్యపానిషేధం చేస్తామని చెప్పి కల్తీ మద్యం తయారు చేసి ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. డిజిటల్ లావాదేవీలు కూడా మద్యం షాపుల్లో లేకుండా చేశారని, ఆ సొమ్మంతా జగన్ సొంత తయారీ మద్యం బ్రాండ్‌లకే వెళ్తున్నాయని అన్నారు. వాలంటీర్ వ్యవస్థ పెట్టి తెలుగుదేశం కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. అశోక్‌పై పోటీకి ముగ్గురిని కాదు మరో 30మందిని పెట్టిన అత్యధిక మెజార్టీతో గెలిచి తీరుతారని అన్నారు. అనంతరం బెల్లుపడకు చెందిన ఎంపిటి మాజీ చైర్మన్ ఆశి లీలారాణిబ్యులులు, ఆశి సీతారాంరెడ్డి, ఆశి ప్రభాకర్‌రెడ్డి, ఆశి వీరస్వామిరెడ్డి, తదితరులు తెలుగుదేశం పార్టీలో చేరారు. లొద్దపుట్టి వలంటీర్ కొజ్జిరియా నుంచి 25 మంది పార్టీలో చేరారు. ఏదురు మోహనరావు, ముదియా భాస్కరరావు తదితరులు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బెందాళం అశోక్, రాష్ట్ర బిసి సాధికార సమితి కన్వీనర్ కొండ శంకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నందికి జాని, సవానంద రౌత్, మణిచంద్ర ప్రకాష్, ఆశి లీలారాణి, బంగారు కురయ్య, సాలిన ఢిల్లీ, పత్రి తవితయ్య, కళ్ల దిలీప్, బెందాళం రమేష్, సీపాన వెంకటరమణ, సూరాడ చంద్రమోహన్, పొందర కృష్ణారావు, మేరుగు సూర్యనారాయణ, కళ్ల జయదేవ్, చిత్రాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేశారు.

# షర్మిళకు వినతుల వెల్లువ



ఇచ్ఛాపురం, జనవరి 23 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిళకు పలువురు వినతులు అందజేశారు. ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని కోరారు. మాజీ డిఎస్‌పి శమళ్ళ ప్రసాదరావు వంశధార, బహుదా నదుల అనుసంధానం చేపట్టాలని కోరారు. సహారా బాధితులను ఆదుకోవాలని జగదీష్‌పండా, మూర్తి, రమణ, రామకృష్ణ, భాస్కరరావులు కోరారు.

# ఘనంగా సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు



ఇచ్ఛాపురం, జనవరి 23 ప్రభాతవార్త

స్థానిక శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కెసిపూరి, లక్ష్మీనర్సింహారెడ్డి, తేజష్, మాధవి, సురేఖ, పద్మజ, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆసరా 4వ విడత పంపిణీ

ఇచ్ఛాపురం, జనవరి 23 ప్రభాతవార్త



మున్సిపాలిటీ పరిధి 7వ వార్డులో 4వ విడత వైఎస్సార్ ఆసరా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంగళవారంపేట సచివాలయంలో మున్సిపల్ వైస్‌చైర్‌పర్సన్ లాబాల స్వర్ణమణి పాల్గొన్నారు. 4వ విడత 25లక్షల రూపాయలు విడుదల చేశారు. ఇప్పటి వరకు 4 విడతలుగా కోటి రూపాయలు 7వ వార్డుకు విడుదలైనట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నందికి సోమేష్, పటాన కృష్ణ, పటాన హరికృష్ణ, ఆర్‌పిలు, వలంటీర్లు పాల్గొన్నారు. 14, 15వ వార్డుల వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, మాజీ కౌన్సిలర్ నీలాపు ఢిల్లీ, పిలక విజయభాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

# 25 మంది ఎంపీలు బిజెపికి ఊడిగం చేస్తున్నారు

**ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిళ**





ఇచ్ఛాపురం, జనవరి 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న వైఎస్సార్ సీపి, తెలుగుదేశం పార్టీకి చెందిన 25 మంది ఎంపీలు మతతత్వ పార్టీ అయిన బిజెపికి ఊడిగం చేస్తున్నారని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిళ అన్నారు. వీరితో పాటు మరో ఆరుగురు రాజ్యసభ సభ్యులు కూడా బిజెపికి దాసోహం అయ్యారని అన్నారు. ఆమె పీసీసీ చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించాక తొలిసారిగా ఇచ్ఛాపురం వచ్చారు. వైఎస్.రాజశేఖర్‌రెడ్డి నాటి ప్రతిపక్ష హోదాలో చేపట్టిన పాదయాత్ర ముగింపునకు గుర్తుగా నిర్మించిన విజయస్థూపాన్ని సందర్శించారు. తాను చేపట్టిన పాదయాత్ర ముగింపు సందర్భంగా ఆవిష్కరించిన వైఎస్ విగ్రహాన్ని మరోసారి సందర్శించారు. ఈ సందర్భంగా టూరిజం పార్కు ఆవరణలో విలేకర్లతో మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల ఇబ్బందులు తెలుసుకుని ఆరోగ్యశ్రీ, ఉపాధిహామీ, రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి పథకాలకు శ్రీకారం చుట్టి సంక్షేమం అమలు చేశారని అన్నారు. 46లక్షల ఇళ్లను నిర్మించారని అన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు కొనసాగించారని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ సహకారంతో రెండుసార్లు ముఖ్యమంత్రి అవ్వడమే కాక రుణమాఫీ అమలు చేసి ఉపాధిహామీ పథకానికి శ్రీకారం చుట్టారని అన్నారు. ఎఫ్‌ఐఆర్‌లో వైఎస్సార్ పేరు చేర్చడం వెనుక వాస్తవం లేదని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరును సిబిఐ పొరపాటున ఎఫ్‌ఐఆర్‌లో చేర్చిందని తాను కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీతో మాట్లాడిన తర్వాత తెలిసిందని చెప్పారు. తాను సోనియాగాంధీ, రాహుల్ గాంధీలను కలిసినట్లు చెప్పారు. రాజీవ్‌గాంధీ మరణానంతరం సిబిఐ ఎఫ్‌ఐఆర్‌లో ఆయన పేరు చేర్చినప్పుడు ఎంత బాధ పడ్డారో సోనియాగాంధీ చెప్పారని ఆ బాధ ఎలా ఉంటుందో తెలిసి కూడా వైఎస్సార్ కుటుంబానికి ఎందుకు అన్యాయం చేస్తారని మదన పడ్డారని చెప్పారు. తెలియక పొరపాటున సమాచార లోపం వల్ల జరిగిన పొరపాటు అని అన్నారు. వైఎస్సార్ బిజెపి పార్టీకి వ్యతిరేకమని బిజెపి మతతత్వ పార్టీ అని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 25 మంది ఎంపీలు ఉండి బిజెపికి బానిసలుగా ఉండి ఊడిగం చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి సైతం బిజెపికి ఊడిగం చేస్తున్నారని అన్నారు. ఒక్క ఎమ్మెల్యే కూడా లేకుండా రాష్ట్రంలో బిజెపి రాజ్యమేలుతుందని అన్నారు. 15ఏళ్లు ప్రత్యేక హోదా ఇస్తామన్న బిజెపిని ఎందుకు ప్రశ్నించడం లేదని అన్నారు. ముఖ్యమంత్రి జగనన్న మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తారని అన్నారని ఇప్పుడెందుకు లొంగిపోయారో చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి ప్రత్యేక హోదాపైనే మొదటి సంతకం చేస్తామని రాహుల్‌గాంధీ అన్నారని అన్నారు. వైఎస్సార్ సిద్ధాంతాలను, ఆశయాలను తాను కొనసాగించడానికే ఆయన పాదయాత్ర ముగించిన చోటే తాను కొనసాగిస్తానని అన్నారు. అంపురం నుంచి ఇచ్ఛాపురం వరకు పల్లెవెలుగు ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన షర్మిళ ప్రజల కష్టాలు అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ పార్టీ కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు చెప్పారు. తాను ముఖ్యమంత్రిని జగన్‌రెడ్డి అని ఏకవచనంతో సంబోధించకుండా జగనన్న అని సంభోదించడంలో తనకు అభ్యంతరం లేదని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయమై టైం, డేట్ చెప్పాలని సవాల్ విసిరారు. రాజధాని ఎక్కడ? పోలవరం ప్రాజెక్టు ఎక్కడ? మెట్రో



ప్రాజెక్టు ఎక్కడ? మీడియా సమక్షంగా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. అనంతరం ఆర్‌జె ఫంక్షన్ హాలు కార్యకర్తల సమావేశంలో మాట్లాడి ఎవరు వచ్చినా సరే పార్టీలోకి చేర్చుకుని కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రావాలని వైఎస్సార్ కోరుకున్న రాహుల్‌గాంధీ ప్రధాని కావడం లక్ష్యాన్ని నెరవేర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐసిసి రాష్ట్ర ఇన్‌చార్జ్ మాణిక్యం ఠాకూర్, సిడబ్ల్యుసి సభ్యులు జె.డి.సీలం, మాజీ రాజ్యసభ ఎంపీ కె.వి.పి.రామచంద్రరావు, మాజీ పీసీసీ అధ్యక్షులు రఘువీరారెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు ఈశ్వరి, నర్సింహమూర్తి, సీడబ్ల్యుసి సభ్యులు కొప్పుల రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకేష్‌రెడ్డి, మాజీ పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు పేడాడ పరమేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, నియోజకవర్గ కోఆర్డినేటర్ మాసుపత్రి చక్రవర్తిరెడ్డి, టౌన్ కోఆర్డినేటర్ ఆలీంఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో సుభాష్‌చంద్రబోస్ జయంతి వేడుకలు



సంతబొమ్మాళి, జనవరి 23 ప్రభాతవార్త

సంతబొమ్మాళి శాఖా గ్రంథాలయంలో మంగళవారం సుభాష్ చంద్రబోస్ (నేతాజీ) 127వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత ఆయన చిత్రపటానికి గ్రంథాలయాధికారి కె.రామకృష్ణ, భవిత స్కూల్ ఉపాధ్యాయులు భాస్కర్, అచ్యుతరావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుభాష్‌చంద్రబోస్ 1897 జనవరి 23వ తేదీన కటక్‌లో జన్మించారు. స్వాతంత్ర్య పోరాటంలో బ్రిటిష్ వారికి ఎదురు నిలిచి పోరాడారు. స్వాతంత్ర పోరాటంలో నేతాజీ అజాద్ హిందూఫౌజ్ అతి ముఖ్యమైన ఘట్టం. ఆంగ్లేయులపైకి దూసుకొచ్చిన ఒక బుల్లెట్ సుభాష్‌చంద్రబోస్. పోరాడి స్వాతంత్ర్యం సంపాదించాలనే ఉద్దేశ్యంతో భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వాతంత్ర్య సమరయోధుడు ఈయన. మీరునాకు రక్తాన్ని ఇవ్వండి. నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను అన్న ధీరుడు సుభాష్‌చంద్రబోస్. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సహాయకులు బాబూరావు, రీడర్స్ పాపారావు, నారాయణ, ఉమామహేష్, గుణశేఖర్, సింహాచలం పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా చేపల చెరువుల నిర్వాహణ.. చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న మత్స్యశాఖ

రేగిడి, జనవరి 23 ప్రభాతవార్త



మండలంలోని వెంకంపేట గ్రామంలో చేపల చెరువులు అనుమతులు లేకుండా యధేచ్ఛగా విస్తరిస్తున్నాయి. అధికారులను ఎదిరించి బెదిరించి మాజీ సర్పంచ్ బుగత రాజు లీజు, జిరాయితీ పట్టాలుగా చేసి చేపల చెరువులుగా మార్చారు. అది ఒక వంతు అయితే అక్రమంగా నిర్వహిస్తున్న ఈ చేపల చెరువు సుమారు ఐదు నుంచి ఏడు ఎకరాలు ఎటువంటి అనుమతులు లేకుండా దర్జాగా వ్యాపారం చేయడంతో ఆయన వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా లక్షల్లో వెనకేసుంటున్నాడని గ్రామస్తులు పెదవి విరుస్తున్నారు. మాజీ సర్పంచ్ అక్రమంగా చేపల చెరువు నిర్వహిస్తే మత్స్య, రెవెన్యూశాఖ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడం పట్ల గ్రామస్తులు అధికారులకు చేతులు తడుపుతున్నారని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అనుమతులు లేకుండా అక్రమంగా చేపల చెరువు నిర్వహణ చేపట్టడం పట్ల అడిగేవారు లేరనే కదా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ తంతు గత ఏడేళ్లుగా జరిగినప్పటికీ గత ఏడాది బదిలీపై వచ్చిన తహాశీల్దార్ కళ్యాణ్‌చక్రవర్తి ఈ విషయం ఆరా తీసిన కొన్ని నెలలు ఆపి అతను బదిలీ అనంతరం యధాస్థితిలో అనుమతులు లేకుండా చేపల చెరువు నిర్వహణ కొనసాగుతుంది. పంట భూములను చేపల చెరువులుగా మార్చడం ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే చేపల చెరువుల నుంచి ఆకుల లోవ కట్టడడ్డ సాగునీరులో కలుషితమైన నీటిని నిర్వాహకులు వదలడంతో దుర్గంధం వెదజల్లుతుంది. ఆ నీటిని పశుపక్షాదులు త్రాగడంతో రోగాలు బారిన పడుతున్నాయి. దీంతో రైతులు పశుపక్షాదులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. కొన్ని సందర్భాల్లో పంట నష్టం ఏర్పడుతుందని రైతులు వాపోతున్నారు. ఈ విషయం పట్ల ప్రభాతవార్త మత్స్యశాఖ సహాయ తనిఖీ అధికారి సిహెచ్‌వివి ప్రసాద్‌కు వివరణ కోరగా చేపల చెరువు నిర్వహణకు అనుమతి తప్పనిసరి అని అక్రమంగా చేపల చెరువు నిర్వహణ తమ దృష్టికి వచ్చిందని పూర్తి పరిశీలన చేసి స్థానిక తహాశీల్దార్‌కు ఫిర్యాదు చేసి శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అలాగే స్థానిక తహాశీల్దార్ సుదర్శనరావుకు వివరణ కోరగా మత్స్యశాఖ ఫిర్యాదు మేరకు విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనుమతులు లేని చెరువులను అరికట్టాలని కోరుతున్నారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years

# ఎంజీఆర్ ఆధ్వర్యంలో ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు



పాతపట్నం, జనవరి 23 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు జన్మదిన వేడుకలను పాతపట్నం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా ఎంజీఆర్ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానుల సమక్షంలో కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నీలమణి దుర్గ అమ్మవారి గుడి వరకు భారీ బైక్ ర్యాలీగా చేరుకుని లోకేష్‌బాబు పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించడంతో 108 కొబ్బరికాయలు కొట్టడం జరిగింది. అలాగే స్థానిక హెచ్‌సిలో రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ జన్మదిన వేడుకలకు ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాల్లో నెట్‌వర్క్ లేక కుల గణన సర్వే పూర్తికి సిబ్బంది పాట్లు

కొత్తూరు, జనవరి 23 ప్రభాతవార్త



కొత్తూరు మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతమైన అల్తి ఏరియాలో జరుగుతున్న కుల గణన సర్వేలో సచివాలయ సిబ్బంది పడుతున్న పాట్లు వర్ణణాతీతం. గడచిన కొద్ది రోజులుగా అల్తి పంచాయతీలో సచివాలయ సిబ్బందిక కుల గణన సర్వే పనులు చేపట్టారని స్థానిక సర్పంచ్ సవర ఏలేశ్వని 'ప్రభాతవార్త'కు తెలిపారు. ఈ మేరకు పలువురు సచివాలయ సిబ్బంది గ్రామాల్లో సర్వే పేరిట తిరుగుతున్నా సిగ్నల్స్ లేక చాలా అవస్థలు పడుతూ చివరకు తామరగూడ గ్రామ శివారున గల ఒక కొండపైన ఉన్న గుట్ట వద్ద సిగ్నల్స్ వస్తుండడంతో ఇప్పగూడ, రేంగూడ, తామరగూడ గ్రామస్తులు ఆ ప్రదేశానికి చేరడంతో సర్వే పనులు కొంచెం కొంచెం జరుగుతున్నాయని తెలిపారు. సర్వే ప్రదేశానికి వచ్చిన సచివాలయ కార్యదర్శి కె.సంతోష్‌ను 'ప్రభాతవార్త' సర్వే వివరాలు అడుగగా ఇప్పటి వరకు సచివాలయ పరిధిలో60 శాతానికి పైగా సర్వే పూర్తి అయ్యిందని తెలిపారు. మరో వారం రోజుల్లో కుల గణన సర్వే పూర్తవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. సర్వేకు తమ సిబ్బంది ఉదయం త్వరగానే వస్తున్నారని తెలియజేస్తూ ఉదయం, సాయంత్రం సమయాల్లో కొంతమేర సర్వే అవుతుందని మధ్యాహ్న సమయంలో చాలా ఆలస్యం అవుతుందని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని తెలియజేశారు. సర్వే సమయంలో గిరిజన గ్రామాల్లో ఎదురవుతున్న నెట్‌వర్క్ సమస్యను ఇదివరకు అధికారుల దృష్టికి తీసుకెళ్లామని కార్యదర్శి సంతోష్ తెలిపారు. నెట్‌వర్క్ సమస్య ఉన్న గిరిజన గ్రామాల్లో ఆఫ్‌లైన్‌లో సర్వేచేసే వెసులుబాటు వస్తుందని అంటున్నా ఇంత వరకు ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి ఆదేశాలు లేవని సచివాలయ కార్యదర్శి కె.సంతోష్ తెలిపాచు. సర్వేలో సచివాలయ కార్యదర్శి సంతోష్ వెంట వెటర్నరీ అసిస్టెంట్ సాహుకారి చంటి, అల్తి ఏరియా సర్పంచ్ ఎస్.ఏలేశ్వని ఇతర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శివరాంపురంలో తొలగనున్న దాహం కేకలు



సంతబొమ్మాళి, జనవరి 23 ప్రభాతవార్త

గత నెల రోజులుగా తాగునీరందక ఇబ్బందులు పడుతున్న సంతబొమ్మాళి పంచాయతీ పరిధిలోని శివరాంపురం గ్రామ ప్రజలకు దాహం కేకలు తొలగనున్నాయి. పంచాయతీ సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం నూతన బోరుబావి ఏర్పాటు చేశారు. సంతబొమ్మాళి పంచాయతీలోని 8 గ్రామాలకు గత ప్రభుత్వ హయాంలో సుమారు 3 కోట్లు రూపాయలతో ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేశారు. ప్రతి గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా ఇంటింటికి నీరు అందించారు. అయితే అప్పటిలో డిజైనింగ్ లోపం, అధికారులు సరైన పర్యవేక్షణ లేకపోవడంతో నీరు సక్రమంగా పంపిణీ జరగక అన్ని గ్రామాల్లో తాగునీటి వెతలు తప్పడం లేదు. ఇందులో భాగంగా శివరాంపురంలో గతంలో వేసిన రెండు బోరుబావులు పాడవ్వడంతో గ్రామంలో తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. ఈ విషయాన్ని పలుమార్లు సర్పంచ్ దృష్టికి గ్రామస్తులు తీసుకు వెళ్లి కొత్త బోరు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ మేరకు సుమారు మూడు లక్షలు వ్యయంతో నూతన బోరు కోసం భూమిపూజ చేశారు. అక్కడ నుంచి ఓవర్‌హెడ్ ట్యాంక్ వరకు పైపులైన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో దున్న గోవిదరావు, కల్లూరి లింగరాజు, కొన్న గోవిందరావు, ధర్మారావు, గణపతిలతో పాటు గ్రామస్తులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

# తాళ్లవలసలో శాశ్వత భూహక్కుపత్రం పుస్తకాలు పంపిణీ

సంతబొమ్మాళి, జనవరి 23 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం తాళ్లవలస గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకంలో భాగంగా ప్రతి ఇంటికి హక్కుపత్రం పుస్తకాలు సర్పంచ్ గున్న జానకమ్మ ప్రభాకర్ అధ్యక్షతన మంగళవారం పంపిణీ చేశారు. సదరు కార్యక్రమంనకు ఎంపీపీ ప్రతినిధి మేరుగు అప్పారావు, ఎంపీడీఓ జి.ఉమాసుందరి ఏ.గోపాలరావు, ఎంపీటీసీ వాడరేవు జగది, వార్డు సభ్యులు, చిన్నతుంగాం పంచాయతీ కార్యదర్శి డి.శ్రీనివాసరావు, జి.విజయ్‌కుమార్‌వర్మ, కె.శ్రీను దామదాసు, సచివాలయం ఉద్యోగులు, వాలంటీర్లు, పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితుల్లో ఉచితంగా అందజేసిన బ్లడ్ ప్యాకెట్



ఆమదాలవలస, జనవరి 23 ప్రభాతవార్త

సిక్కోలు సేవ సంస్థ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ నాయకులు కోరుకొండ మల్లేశ్వరరావు, సంస్థ సభ్యులు ఆధ్వర్యంలో అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పొందూరు మండలంకి చెందిన వ్యక్తికి అత్యవసరమైన పరిస్థితుల్లో ఒక బ్లడ్ ప్యాకెట్‌ను కొమ్మన శివ సమక్షంలో ఉచితంగా అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఎల్లప్పుడూ సిక్కోలు సైనిక్స్ సేవ సంస్థ, జనసేన పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రాభివృద్ధి

రేగిడి, జనవరి 23 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రావాడ సీతారాం ఆధ్వర్యంలో రేగిడి మండలం దేవుదల కేజీబీవీ పాఠశాలలో సుమారు 150 మంది విద్యార్థినులకు పళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువనాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు నూతనోత్సవంతో ఉన్నారని రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జనసేన ప్రభుత్వం రావడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మి, ఉపాధ్యాయులు, టీడీపీ యువత డేవిడ్, దినేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# 428 మందికి కళ్లజోళ్లు ఉచితంగా పంపిణీ



రేగిడి, జనవరి 23 ప్రభాతవార్త

మండలం దేవుదళ గ్రామంలో సంకిలి ఈఐడి ప్యారి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏవీపీ పట్టాభిరామిరెడ్డి హెచ్‌ఆర్ మురళీకృష్ణలు మంగళవారం మెగా ఉచిత కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో విజయవాడకు చెందిన ప్రీ ఐకేర్ ఆప్తాల్మిక్ వైద్యులు కృష్ణమూర్తి బృందం 550 మందికి కంటి రోగులకు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 428 మందికి ఉచితంగా కళ్లజోళ్లు, మందులు హెచ్‌ఆర్ హెడ్ మురళీకృష్ణ, సర్పంచ్ దుర్గమ్మ గవరయ్యలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంకిలి ప్యారి షుగర్ పరిధి చుట్టుప్రక్కల గ్రామ ప్రజలకు వైద్య సేవలు, కళ్లజోళ్ల పంపిణీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విధానంగా ఇచ్చామన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం పట్ల ప్యారి యాజమాన్యాన్ని చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, పెద్దలు అభినందించారు. వీరితో పాటు షుగర్ సిబ్బంది స్వామి, ఈశ్వరరావు సేవలందించారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.